A. 0-157

Vol. II
No. 1

28th February, 1966
(Monday)
9th Phalgun, 1887 S. E.

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

## CONTENTS

| | Pages |
|---|---|
| POINT OF INFORMATION : | |
| *re*: Health of the Hon. Speaker .. .. .. | 1 |
| ORAL ANSWERS TO QUESTIONS | |
| Short-notice Questions and Answers .. .. .. | 1—23 |
| WRITTEN ANSWERS TO QUESTIONS .. .. | 23—27 |
| BUSINESS OF THE HOUSE .. .. .. | 27 |
| ANNOUNCEMENT: | |
| *re*: Decisions of the Business Advisory Committee .. | 27—29 |
| CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE : | |
| *re*: Construction details of Bahuda Project .. .. | 30—32 |
| POINT OF INFORMATION: | |
| *re*: Deaths due to injection of triple-antigenvaccine .. | 32 |
| MOTIONS FOR CONSTITUTION OF THE COMMITTEES: | |
| Committee on Public Accounts .. .. .. | 32—33 |
| Committee on Estimates .. .. .. | 34 |
| Committee of Privileges .. .. .. | 35 |
| MOTIONS: | |
| *re*: Extension of time for the presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Bill, 1965 .. .. .. .. | 35—36 |
| BUSINESS OF THE HOUSE .. .. .. | 36 |
| THE ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1966-67 (General Discussion)—Not Concluded. .. .. .. .. .. | 36—85 |
| ANNOUNCEMENT: | |
| *re*: Time for the receipt of Budget Cut Motions .. .. | 85 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING AND STATIONERY
AT THE GOVERNMENT SECRETARIAT PRESS
HYDERABAD, ANDHRA PRADESH
1966

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## *OFFICIAL REPORT*

*Twenty-third day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

**Monday, the 28th February 1966**

The House met at Half-Past Eight of the Clock

[MR. DEPUTY SPEAKER IN THE CHAIR]

### POINT OF INFORMATION

RE HEALTH OF HON SPEAKER

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) — అధ్యక్షా, Questions Time లోగా స్పీకరుగారికి ఎలావుందో తెలియజేయాలని కోరుతున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —రాత్రి వారికి హార్టు ఎటాక్ అయినది సుమారుగా వున్నదని డాక్టర్ నాయక్‌గారు ఇప్పుడే ఫోన్ చేశారు.

## ORAL ANSWERS TO QUESTIONS

CULTIVATION OF LAND UNDER
THORRIGADDA PUMPING SCHEME

642—

*1109 Q—Sri A Ramachandra Reddy (*Bhongir*) — Will the hon Minister for Revenue be pleased to state

(a) the extent of land under wet cultivation during 1964 under the Thorrigadda Pumping Scheme, East Godavari, and the quantity of paddy produced,

(b) whether it is a fact that the Jamabandi officer has given remission of water rate and incremental increase, at the rate of Rs. 3 per acre, in 1964;

(c) whether it is also a fact that the Tahsildar of Rajahmundry has issued written notices to the ryots on 9th June, 1965, for payment of establishment charges at the rate of Rs 20 per acre for the lands cultivated in the previous years, and

(d) whether it is a fact that the ryots have been informed through the village karnam that unless the establishment charges are paid water will not be supplied?

[*The Minister for Law deputised by the Minister for Revenue and answered the questions*]

*The Minister for Law (Sri P V Narasimha Rao)* —(a) The extent of land under wet cutivation during 1964 under Thorrigadda Pumping Scheme, East Godavari district was Acs 1851 86 cents and the quantity of paddy produced was 18,520 bags

(b) No remission of water rate was granted but water cess was charged at concessional rate of Rs 3 per acre

(c) No, Sir Written notices were issued on 9th July, 1965 to the ryots under Thorrigadda Pumping Scheme to the effect that Pumping charges would be collected at Rs 21 50 per acre Subsequently revised instructions were issued that Pumping charges at Rs 21 50 paise per acre in respect of irrigated wet lands and Rs 10 75 paise in respect of irrigated dry lands should be collected

(d) No Sir

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లి) ·—ఈ స్కీము క్రింద వున్న భూములకు 21 రూపాయులు చార్జీ చేస్తున్నట్లు ప్రభుత్వం అన్నది అంతకు పూర్వం ఏ విధముగా వుంది ? ఎగ్రిమెంటు ఏ విధంగా తీసుకొన్నారా ? లేకపోతే అలాగే వుందా ?

శ్రీ పి వి నరసింహారావు ·—దానిని గురించిన భోగట్టా లేదండి. 20 రూపాయిలు చార్జి చేశారా అని వారు అడిగారు దానికి సమాధానం ఇవ్వడం జరిగింది రూ 21.50 న పైలు వెట్ భూములకు చార్జి చేయడం జరిగింది ఇది 1964 సంవత్సరమునకు సంబంధించిన భోగట్టా

శ్రీ డి. సీతారామయ్య :—ఈ తోటల ఎస్టాబ్లిష్మెంటు విషయములో చార్జెస్ ఎంత అయినవో తెలియ జేయగలరా ?

*Sri P V Narasimha Rao.*— That information is not with me now

ABOLITION OF MUTTAS IN PADERU TALUK

643—

*1152 Q—*Sri D Kondal Rao* (*put by Sri Vavilala Gopalakrishniah*)—Will the hon Minister for Revenue be pleased to state

(*a*) whether it is a fact the Muttas have been abolished nearly 6 years ago in Paderu taluk, Visakhapatnam district

(*b*) if so, whether after abolishing Muttas, the lands have been surveyed,

(*c*) if so, when, and

(*d*) if not, the reason therefor?

*Sri P V Narasimha Rao*—(*a*) Most of the Muttas in Paderu taluk, Visakhapatnam district have been taken over in the years 1949, 1953, 1956 and 1961 Paderu, Barisingi, Sindhiput and Neelamput Muttas are yet to be taken over

(*b*) No, Sir.

(*c*) Does not arise.

(*d*) The question of taking up of the survey and settlement operations is under examination by the Director of Settlements

MOKHASA LAND IN CHINTALAPALEM

644—

*984 Q—*Sri K Govinda Rao* [*Put by Sri M Laxman Swamy* (*Kankipadu*)]—Will the hon Minister for Revenue be pleased to state

(a) whether there is any dispute for the title of the mokhasa land in the village of Chintalapalem, Srungavarapukota taluk, Visakhapatnam district between the land holders and the cultivating tenants of the village, and

(*b*) the reasons for issuing Section 144 against the cultivating tenants on 23rd August, 1965?

*Sri P V Narasimha Rao*—(a) Yes, Sir

(*b*) The landlords apprehended breach of peace and hence they filed petitions before the Taluk Magistrate, Srungavarapukota The Taluk Magistrate, Srungavarapukota after satisfying himself

issued prohibitory order under section 144 Cr P C on 23rd July, 1965 restraining the tenants from entering the lands for a period of one month The Sub-Collector extended prohibitory order for a further period of one month with effect from 23rd August, 1965 in view of the tense situation in the village

*Sri G C Venkanna* — What are the reasons laid down for prohibiting?

శ్రీ పి.వి నరసింహారావు —టెనెంట్సు, మరియు ల్యాండు లార్డ్సుకు మధ్య వ్యాజ్యాలు జరిగాయి అప్పుడు టెనెన్సీ ఆక్టు, సెక్షన్ 13 క్రింద వారు అర్జీలు పెట్టడం జరిగింది తహసీల్దారు దానిని allow చేయడం జరిగింది తరువాత టెనెంట్సు అప్పీలు చేసుకొన్నారు దానిని కొట్టివేయడం జరిగింది ల్యాండు లార్డ్సు పొజషన్ ఇప్పించాలని అడగడం జరిగింది పొజషన్ ఇప్పించడంలో గ్రామంలో అశాంతి పరిస్థితులు ఏర్పడతాయేమోనని వారు అర్జీ పెట్టుకొనడం జరిగింది పరిస్థితులు టెన్షన్‌లో వున్నవనే ఉద్దేశ్యంతో ఈ ప్రొహిబిటరీ ఆర్డరు ఇవ్వడం జరిగింది స్టే ఆర్డరు తెచ్చేలోపల పొజషన్ ఇవ్వడం జరిగింది హైకోర్టువారే తమ స్టే ఆర్డరును వేకేట్ చేసుకోవడం జరిగింది తహసీల్దార్‌గారు ఒక నెలవరకు 144 వ సెక్షన్ ఆర్డరు యిస్తే దానిని సబు కలెక్టర్‌గారు ఇంకో నెలవరకు పొడిగించడం కూడా జరిగింది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఈ మొత్తం వారిచ్చిన సమాచారం చూస్తే చాలా అనుమానం create అవుతోంది రైతుల హక్కు రైతులందరు బలపరచుకొన్న టైములో వారికి వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లడం,—కోర్టుకు వెళ్లింది బహుశా ఆలస్యంగా వచ్చి వుంటుంది—ఈలోగా రైతులను వెళ్లగొట్టడానికి ప్రయత్నంచేసినట్లు కనబడుతుంది రైతుల హక్కు—జూరిస్‌డిక్షన్ కాకుండా న్యాయంకూడ కలిగించాలి పునరాలోచించాలి ఇప్పుడు వారి హక్కులకు భంగం కలిగినట్లు అనుమానంగా ఉన్నది హైకోర్టుకు వచ్చేటప్పటికి అనుమానంవచ్చి వేశారంటున్నారు వీరు అందుకోసం 144 వ సెక్షన్ అమలు చేయమన్నారు అసలు హక్కురానిదే పొజెషన్ కోసం ఎందుకు అడిగారు ? Wait చేయడం ఎందుకోసం వచ్చింది ? ఊరు మొత్తం ఆందోళనగా ఉండటానికి కారణం ఏమిటి ? ఇది సీరియస్ విషయంగా కనబడుతోంది పునరాలోచించాలి

శ్రీ పి వి నరసింహారావు — జరిగింది అంతా చెప్పాను I have given a chronological statement. టెనెంట్సు ఆలస్యంగా హైకోర్టుకు వెళ్ళారు వారు తెచ్చిన stay order కు ముందే ఇది execute అయిపోయింది గనుక హైకోర్టువారే తమ ఆర్డరు inoperative అని vacate చేయడం జరిగింది ఇది సాధారణంగా జరుగుతూ ఉంటుంది హైకోర్టు స్టే ఆర్డరు రాకముందే execution చేయించుకొనడం అనేది అందరికి తెలిసి ఉన్నటువంటిదే Naturally they will fight for the rights They do not wait for the stay order Naturally they will get the earlier order executed before the stay order reaches there. This is a normal procedure between the parties Only there was tension in the village between the parties and therefore this order was issued.

శ్రీ ఎస్ వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) —అధ్యక్షా, వారికి హైకోర్టుకు పోయే హక్కు ఉన్నప్పుడు అంత తొందరగా వీరికి పొజెషన్ ఎందుకు hand over చేశారు ? హైకోర్టు ఆర్డరు ఇచ్చిన తరువాత withdraw చేసుకోవలసిన పొజిషన్ ఎట్లా ఏర్పడింది ?

శ్రీ పి వి నరసింహారావు —అప్పీల్సు అన్నీ అయ్యేవరకు ఆర్డర్సు execute కాకూడదని వున్నట్లు నాకు తెలియదు It is never anticipated that the other party will go to the court of appeal and until then the first court also could not execute this order This is very strange which I have never heard

శ్రీ పి బాపయ్య (తిరువూరు) — మొఖాసాదార్లకు, జమీందార్లకు కూడ అవి ఎబాలిషన్ అయిన తరువాత స్వంత భూములని పట్టాలు ఇచ్చారు ఇప్పుడు ఇది పట్టా ఇచ్చిన భూమా, పట్టా ఇవ్వని భూమా ?

శ్రీ పి వి నరసింహారావు —వారు ఆంధ్ర టెనెన్సీ ఆక్టు సెక్షన్ 13 క్రింద పిటిషన్సు file చేశారు దాని క్రింద ఎంక్వైరీ జరిగి ఉంటుంది I am not in the know of the particulars of Section 13 Obviously Section 13 pertains to cases where the landlords ask for possession to be given to them in respect of lands in which they have a title

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —Estate Lands Act ప్రకారం వారికి పట్టా హక్కు ఉన్నదంటే పట్టా కావాలి పట్టా కావడంతో ఆపొలం రైతుల పొజెషన్‌లో ఉన్నది Tenancy Act క్రింద ప్రొటెక్షన్ తీసుకుంటున్నారు ఈ మొఖాసాదార్లు తమ టెనెన్సీ నష్టపడిందని ఎప్పుడు వాజ్యము వేశారు తాసీల్దారు ఎన్నాళ్లలోగా జడ్జిమెంట్ ఇచ్చాడు ? తరువాత 144 ఎప్పుడు ఇచ్చారు ? ఈమూడు ఆ తాశీల్‌దారువల్లనే జరిగినవా ? ఆ డిటైల్సు కావాలి

శ్రీ పి.వి నరసింహారావు —ఈ మూడూ ఒక తారీకున కాదు The petitions were allowed by the Tahsildar in Nos 3, 4 and 5 of 1962 and eviction of tenants was ordered The tenants thereupon filed appeals before the Sub-Collector, Vizianagaram Although the Tahsildar passed orders, the appeals were disposed of only after the 1st April Before the Sub-Collector disposed of, there was nothing done to the tenants and therefore the landlords who got both the orders in their favour from both the Tahsildar and the Sub-Collector, prayed for execution of the orders Only at that stage after the orders were executed, these people approached the High Court and these orders became infructuous.

శ్రీ టి కె ఆర్ శర్మ (కర్నూలు)—ఇప్పుడు వారు చెప్పిన దానిలో ఒకటి బాగా బోధ పడుతోంది ఆ రైతులను ఆ పొలాలనుంచి తొలగించడం ఉత్తర్వు అయిన తర్వాత తొలగించారు అదే సబు కలెక్టరా సెక్షన్ ఆర్డర్ ఇచ్చింది ? 144 ఆర్డరు ఇచ్చింది కూడ అదే సబ్ కలెక్టరా ? అట్లా అయితే ఈ 144 సెక్షన్ ఇచ్చిన తర్వాత ఈ ఆర్డరు పుచ్చుకొని పోలీసువారిని పిలుచుకు పోయి తొలగించడానికి ప్రయత్నించారా ?

శ్రీ పి వి నరసింహారావు—అదిలేదు 144 ఆర్డరు ఇచ్చింది—తాసిల్దారు అది సబ్ కలెక్టరు పొడిగించారు ఆర్డర్సు ఇచ్చిన తరువాత— after the possession was given over it was felt that there was tension and on the application of the landlords who had already got possession under law, apprehended some breach of peace Therefore they approached the Taluk Magsitrate for promulgation of orders under Section 144

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —డిప్యూటీ కలెక్టరు ఫస్టు అప్పీల్‌లో ఎప్పుడు డిసైడ్ చేశారు ? తాసిల్దారు 144 ఎప్పుడు ఇచ్చారు ఆ రెంటికీ తేడా ఉన్నదా ?

Sri *P V Narasimha Rao*—Sir, the appeal was dismissed by the Sub-Collector on 2nd June, 1965 Obviously after that within one month, probably within a few days, they might have applied for stay of execution The possession was given to them on 18th July, 1965

## WAKF PROPERTY

**645**—

*95 (5908) Q—*Sarvasri C D Naidu, P Rajagopala Naidu, and K Narasimha Reddy* [*Put by Sri Vandemataram Rama chander Rao (Medchal)*]— Will the hon Minister for Revenue be pleased to state

(a) whether the village of Khandriga in Vayalapad taluk, Chittor district was notified in the Gazette (28th June, 1962) as wakf property,

(b) if so, whether the Government are aware that this village was taken over by the Government under Inam Abolition Act and compensation was not paid to the Muttavalli of Mokbira of Gurramkonda, and

(c) the reasons for non-payment of compensation?

Sri *P V Narasimha Rao*—(a) Yes, Sir.

(b) The Khandriga village in Vayalapad taluk of Chittoor district was notified and taken over on 17th August, 1959 under

the Estates Abolition Act 1948 but not under Inams Abolition Act 1956 and compensation was paid for

(c) Does not arise

## GRAPE PROCESSING PLANT

**646—**

*838 Q —Sri S Vemayya — Will the hon Minister for Irrigation and Agriculture be pleased to state

(a) whether there are proposals with the Government to start a grape processing (preparation of grape juice) plant in the State now, and

(b) if so, the estimated cost of the plant?

*The Minister for Irrigation and Agriculture (Sri A C Subba Reddi)* —(a) No, Sir

(b) Does not arise

శ్రీ ఎస్ వేమయ్య —ఎందువల్ల లేదు, అవసరంలేదా, మనకు ఎక్కువ ద్రాక్ష పండుతోంది కదా, అది ఆలోచించలేదా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —వైన్ ఫ్యాక్టరీ పెట్టుటకు సెంట్రల్ గవర్నమెంటు లైసెన్సు ఇవ్వాలి ఎవరో లైసెన్సుకు పెట్టాలి అందువల్ల ప్రభుత్వ ఆలోచనలో లేదు

శ్రీ పి విశేశ్వరరావు —ఇదివరకు సెంట్రల్ గవర్నమెంటు హైదరాబాదులో ఒక ఫ్యాక్టరీ పెట్టుటకు లైసెన్సు ఇచ్చిందా ? ఇస్తే దాని production ఎంత, ఆ production ఎప్పుడు వస్తుందో చెప్పగలరా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి —నావద్ద ఆ సమాచారం లేదు.

శ్రీ పి విశ్వేశ్వరరావు (మైలవరం) —దానిని గురించి ఎవరు చెబుతారు ? There is a proposal. పేపరులో వస్తోంది, చదువుతున్నాం— start చేస్తున్నారని. మరి మంత్రి గారు సమాచారం లేదంటే ఎవరు చెబుతారు ? Who will give that information?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి —పేపర్సులో చాల వస్తూంటాయి, చాల పోతుంటాయి.

శ్రీ పి. విశ్వేశ్వరరావు —అయితే ఇది కరెక్ట్ కాదంటారా ?

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి).— మనస్టేటులో ద్రాక్షతోటలు పెరుగు తున్నవి; హైదరాబాదులోనే గాక కర్నూలు, కడప జిల్లాలలో కూడ ఆ తోటలు పెంచుతున్నారు. ఈ ప్రొడక్షనంతా

consume చేయడానికి వీలుగాను, ప్రభుత్వానికి ఆదాయం వచ్చేట్లుగాను దీనిని processing చేస్తారా అని ప్రశ్న వేశారు. అది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలో ఉన్నదా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —'No. Sir' అని చెప్పాను.

శ్రీ వి. శ్రీకృష్ణ —ఆలోచనలో లేదా ?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి —లేదు.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —గత సంవత్సరం అప్పారావుగారు, ఎక్సైజు మినిస్టరుగారు, ఈ విధముగా లైసెన్సు ఇవ్వడం జరిగిందని కేటగారికల్‌గా చెప్పారు వారు చెప్పింది అబద్ధమా; Information లేదంటున్నారేమిటి ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —నా డిపార్టుమెంటుకు సంబంధించినంతవరకూ ఏమీలేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —పత్రికలలో ఏమి పడినప్పటికినీ నమ్మవద్దని మంత్రిగారు అంటారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —నమ్మవద్దని అనలేదు, నమ్మవలసినవి వున్నవి; నమ్మకూడనివి వున్నవి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అవి ఏమిటో చెబుతారా, తెలుసుకుంటే మంచిది వీరి స్టేటుమెంట్సుకూడ చదావాలో, అక్కరలేదో, ఎంత వాల్యూ ఇవ్వాలో చెబితే జాగ్రత్తగా చూసు కుంటాము

*Sri A C Subba Reddy* — It is the common sense that can decide.

శ్రీ వి విశ్వేశ్వరరావు — వైన్ ఫ్యాక్టరీ పెట్టాలనేది గవర్నమెంటుకు ఉన్నప్పుడు అది ఒక మంత్రిగారికి తెలిసి, ఇంకొక మంత్రిగారికి తెలియక పోవడం ఏమిటి , కేబినెట్‌లో అందరికీ రెస్పాన్సిబిలిటీ ఉన్నదికదా; మరి ఏమంత్రిగారు చెప్పినది కరెక్ట్, లేక డిపార్టుమెంట్సులో co-ordination లేదా?

*Sri A. C Subba Reddy* — As far as I know such a subject has not come to the Cabinet

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి —గత సెషన్‌లో మంత్రి అప్పారావుగారు చెప్పారు—లైసెన్సు ఇవ్వడం జరిగిందని వీరు 'no' అంటున్నారు. ఇప్పటికైనా అది చూచి చెబుతారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి —ఇది బ్రూయరీయా; వైన్ ఫ్యాక్టరీయా—రెండింటికీ difference ఉన్నది. బహుశా వారు బ్రూయరీకి చెబితే వీరు వైన్ ఫ్యాక్టరీకి అనుకుంటున్నారు.

## FRUIT PROCESSING PROJECT AT VIJAYAWADA

**647—**

*837 (1298) Q.—*Sri S Vemayya*— Will the hon Minister for Irrigation and Agriculture be pleased to state

(a) whether there are proposals with the Government to start a Fruit Processing Project to utilise mangoes and tamatoes at Vijayawada now, and

(b) if so, the estimated cost of the project?

*Sri A C Subba Reddy*— (a) Yes, Sir

(b) The cost is estimated at Rs 25 00 lakhs

శ్రీ యస్ వేమయ్య —అది ఎప్పటిలోగా స్టార్ట్ అవుతుంది, ఈ ఒక్క సెంటరులోనేనా, ఇంకా ఎక్కడైనా కూడ పెడతారు?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —ఇప్పటివరకు ఈ ప్రదేశములోనే పెట్టవలెనని ఆలోచనలో ఉన్నది

శ్రీ వి విశ్వేశ్వరరావు —గవర్నమెంటే పెట్టుతుందా, లేక కో-ఆపరేటివ్ సొసైటీకి ఇచ్చారా; ఎప్పుడు పెట్టాలని ఆలోచిస్తున్నారు?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —ఇప్పటివరకు, ప్రభుత్వమే పెట్టవలెనని ఆలోచిస్తోంది

## EXPORT OF PINE-APPLES

**648—**

*1258 Q.—*Sri P O Satyanarayana Raju* [*Put by Sri Venkat Krishna Reddy (Nandikotkur)*]—Will the hon Minister for Irrigation and Agriculture be pleased to state:

(a) whether there are any proposals before the Government to promote the export of pine-apples to any foreign country,

(b) if so, whether any agreement has been reached with any foreign country for the export of pine-apples,

(c) if so, the name of the country, and

(d) the foreign exchange earned?

*Sri A C Subba Reddy*— (a) Yes, Sir.

(b) No, Sir

(c) Does not arise,

(d) Nil

## EXPORT OF GRAPES AND BANANAS BY THE FRUIT DEVELOPMENT CORPORATION

**649—**

*1225 Q—*Sarvasri C Bali Reddy and K Mara Reddy* [*Put by* Sri P *Narayana* Reddy (Mydukur)] —Will the hon Minister for Irrigation and Agriculture be pleased to state·

(a) whether it is a fact that Fruit Development Corporation is exporting Grapes and Bananas by air to other countries from our State, and

(b) what is the quantity of grapes and bananas exported during 1964 and upto date in 1965?

Sri A C *Subba Reddy*— (a) No, Sir

(b) Does not arise

శ్రీ పి నారాయణరెడ్డి —కడప జిల్లాలో అరటిపండ్లు, ద్రాక్ష, ఎక్కువ పండిస్తున్నారు కాని వాటికి మార్కెటు లేనందున రైతులకు నష్టం వస్తోంది ఆ పండ్లు ఇతర రాష్ట్రాలకు పంపడానికి freight తగ్గించడానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —అది కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడానికి చూద్దామండి

శ్రీ పి విశ్వేశ్వరరావు —బనానాస్‌కు, గ్రేప్సుకు రెంటినీ export చేసే ప్రపోజలు లేదు ? ఇది వరకు, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌కు యిచ్చి పంపిస్తామని, అదికూడ మద్రాసులో ఉండటంవల ఆంధ్రకు తగినంత export quota రావడంలేదని ఇక్కడ అసెంబ్లీలో కూడ ఆవిషయింరాగా, ఆంధ్రకు export సౌకర్యం కలుగ జేస్తామని ప్రభుత్వంవారు చెప్పారు ఇప్పుడు మంత్రిగారి, సమాధానంలో 'లేదు' అంటున్నారు. అప్పుడు ఆ విధంగా చెప్పడానికి, యిప్పుడు 'లేదు' అని చెప్పడానికి ఉన్న అవినాభావ సంబంధమేమిటో చెబుతారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —ప్రయత్నాలు చేస్తున్నాము ఇప్పటివరకు ఏమీ ఎగుమతి కాలేదు దీనికి కావలసిన statistics తీసుకున్నాము—మన రాష్ట్రంలో బనానా ఎంత ఉన్నది, గ్రేప్ ఉత్పత్తి ఎంత ఉన్నది, పైనాపిల్ ఎంత ఉన్నది, కొన్ని శాంపుల్స్ కూడ సింగపూరుకు పంపాము ఇంకా దీనికి ఒక final shape రాలేదు అందువల్ల 'పంపలేదు' అని చెప్పాను

శ్రీ వి. శ్రీకృష్ణ —ఈ బనానాస్ విషయంలో మద్రాసులో సదరన్ స్టేట్సుకు ఒక కమిటీ వేశారు, రెండు సంవత్సరాలైనది బనానాస్ ప్రొడక్షన్ ఉన్నది విదేశాలకు పంపేందుకు ఇంకా ఎంతకాలం ఈ విధంగా పరిశీలన చేస్తుంటారు ? ఇంకా ఎంతమంది మంత్రులు మారేదాకా జరుగు తూంటుంది ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —పరిశీలన అంటే— బనానా ప్రొడ్యూస్ అవుతోంది అది ఎగుమతి చేయాలంటే చాల దూరం పోవాలి. గనుక దాని keeping quality చూడాలి, కావలసిన

boats ఉన్నవా ? అవన్నీ తెలిసిన తరువాత finalise చేయాలిగాని బనానాస్ as it is గా స్టీమరు మీద పంపిస్తే కుళ్ళిపోతాయి రైతులకే నష్టం వస్తుంది ?

శ్రీ టి కె ఆర్ శర్మ —ఈ పండ్లు స్టాక్ చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో cold storage పెట్టుటకు అప్లికేషన్స్ వచ్చాయా; వస్తే ఎక్కడెక్కడ పెట్టడానికి ప్రభుత్వం ఆలోచించింది?

*Sri A C Subba Reddy* — It is a separate question

శ్రీ డి సీతారామయ్య —అధ్యక్షా, ద్రాక్షను విదేశాలకు పంపాలంటున్నారు ఇది సామాన్య ప్రజలు కొనుక్కుని తినే దశలో లేరు కనీసం సామాన్య ప్రజలకు అందుబాటయి తినేవరకు, దీనిని విదేశాలకు పంపకుండ ఉండేదానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —సామాన్య ప్రజలు తినేవి కూడ పంపాల్సి వస్తే పంపిస్తారు ఇక్కడ ఖర్చుకు లేకుండా అంతా పంపరు మిగిలినదే పంపుతారు

శ్రీ వి విశ్వేశ్వరరావు —ఇక్కడ ఖర్చు ఎంత ; విదేశాలకు పంపే అవకాశం ఎంత వరకు ఉన్నది ; రెండు సంవత్సరాల నుంచి పంపిస్తామని చెబుతున్నారు ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుంది ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —ఖర్చు ఎంత surplus ఎంత అనేది తేల్చు కున్నాము అయితే దీని ధర ఎంత ? ట్రాన్స్‌పోర్టు చార్జెస్ ఏమి ? అవి పోతే గిట్టుతుందా ? లేక ప్రభుత్వం సబ్సిడైజు చేయవలసి వస్తుందా ? అక్కడికి పంపడానికి చాల questions ఉన్నవి వెంటనే చెప్పడం అంత సులభం కాదు

శ్రీ పి నారాయణరెడ్డి —6 సంవత్సరములనుంచి ఆలోచిస్తున్నామని చెబుతున్నారు—కేంద్ర ప్రభుత్వమునకు వ్రాశారా ? లేక పోతే ఈ సంవత్సరం లోపల వ్రాసి పూర్తి చేస్తారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —ఇది మద్రాసు లోని డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వారు చేస్తున్నారు కొంత గ్రేప్స్ ప్లేనులో సింగపూర్‌కు పంపి ఎంత ధరవస్తుంది, అక్కడ ఎంత యిస్తారు, అనే విషయాలు సేకరిస్తున్నారు

శ్రీ టి కె ఆర్ శర్మ —హైదరాబాద్ నగరంలో ద్రాక్షపండించేవారు ఒక air conditioned aeroplane ఏర్పాటు చేసుకొని ఇక్కడనుంచి అమెరికా, ఇంగ్లండ్ పంపడానికి ప్రయత్నం చేస్తున్నారని విన్నాము. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? ఏమి సహాయం చేయడానికి పూను కుంటుంది ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — నా దృష్టికి ఏమీ రాలేదు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య —అది ఆ మద్రాసులో కార్పోరేషన్‌కు వప్ప జెప్పటంలో ప్రభుత్వ బాధ్యత అంతటితో అయిపోయిందా? బెజవాడలో Food Seminar జరిగింది అక్కడ శివరామన్, వారూ, వచ్చినప్పుడు clear గా చెప్పారు. బనానాస్ అవసరం ఉన్నది, ఎంతదొరుకుతుందో చెప్పమంటే అక్కడ రైతులు ఇంతసరుకు ఇస్తామని చెప్పారు. దానికి కావలసిన facilities త్వరలో చెబుతామని వారు చెప్పారు అది కూడ దీనికి సంబంధం ఉన్నదా, లేదా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —సీరియసుగానే ఆలోచిస్తున్నాము 30 వేల మెట్రిక్ టన్నుల బనానా మనం ఎగుమతి చేయవచ్చునని అంచనా వేసుకున్నాము ఈ ఎగుమతికి air-conditioned steamers కావాలి లేకపోతే aeroplane లో పంపితే గిట్టదు Pine-apple కు ఈ విధంగా లెక్కవేశారు ఒక కె జి దర 48 న పై Transport from Simhachalam to Vizag air-port is 2 nP Packing charges 2 nP air lifting from Vizag to Rome Rs 8 85 nP per kilo, Cost price Rs 9 37 nP Bulk Transport అయితే 5 92 nP. అవుతుంది ధర జాస్తి అవుతోంది దగ్గర దగ్గర ఉన్న దేశాలతో పోటీ చేయాలి ఇవన్నీ details సేకరిస్తున్నారు

శ్రీ వి శ్రీకృష్ణ —cold-storage ఎక్కడైనా పెట్టడానికి ప్రపోజలు ఉన్నదా అని శర్మగారు ప్రశ్నవేస్తే సమాధానం చెప్పడానికి తప్పించుకుంటున్నారు డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ విజయవాడలో పెట్టడానికి ప్రపోజలు ఉందన్నారు Co-operative basis మీద export కోసం Societies పెట్టితే Co-operation యిస్తామని, డెవలప్‌మెంటు కార్పొరేషన్ సహాయ పడుతుందని చెప్పి రెండు సంవత్సరాలైనది Port కు పండ్లను చేరిస్తే ships దొరకకపోదు Aeroplanes అక్కర లేదు Port కు వెళ్ళేవరకు cold-storage vans ఉంటే export చేయడానికి damages జరగకుండ చేయవచ్చును Foreign Countriesకు వారి ships వచ్చి తీసుకువెళ్ళడానికి అవకాశం ఉంది. ఇది serious issue అన్నారు. 2½ సంవత్సరముల నుంచి నిద్రపోయారు కాబట్టి ఎంత సీరియస్‌నెస్ ఉన్నదో సమాధానంచెప్పాలి.

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —నిద్రపోలేదు ప్రభుత్వం మేల్కొనే ఉన్నది దీనిని గురించి తప్పకుండా విచారిస్తున్నారు ఎప్పుడైనా export చేసి కొంత foreign exchange సంపాదించాలని ఒకదఫా trial గా కొన్ని bananas రష్యాకు transportచేస్తే same port లో the whole ship of bananas was spoiled and there was a great loss to our people here

## IMPORTS OF BETALNUTS AND CLOVES

650—

*851 (1341) Q—Sri Vavilala Gopalakrishnayya— Will the hon Minister for Irrigation and Agriculture be pleased to state.

(a) how many betelnuts and cloves wholesale and retail dealers are there in Andhra Pradesh and who are they, and

(b) from where they get the stocks (i e, whether from Kerala, Mysore, Madras and Ceylon)?

*Sri A C Subba Reddy*— (a) It is difficult to furnish exact number of wholesale and retail dealers in betelnuts and cloves in 20 districts of Andhra Pradesh However, it is estimated that

there are about 1,200—1,500 wholesale dealers and 4 to 5 lakhs of retailers in Betalnuts and Cloves in Andhra Pradesh

(b) (1) *Betalnuts*—The wholesale dealers get the stocks of betelnuts from Shimoga and Mangalore in Mysore State, from Vellore in Madras State from Malabar, Trichur, Trivarur, Trivakur and Palghat in Kerala State, from Belgaum in Maharashtra State Enquiries revealed that Hyderabad City received large stocks from Singapore and Colombo through their authorised Agents at Bombay and Madras The retailers draw their requirements from the local wholesale dealers

(2) Cloves—Cloves are imported from Zanzibar (Africa) by their authorised Agents at Bombay and Madras harbours and they are supplied through wholesale merchants at Bombay and Madras to the different wholesale dealers in important Cities of the State Some of these are also imported from Ceylon but they are not of popular variety

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అసలు యిది import తీసుకువచ్చి కొన్ని కంపెనీలకు యిచ్చి, మళీ stores దగ్గర, వీటి దగర కొనేటప్పటికల్లా—హైదరాబాదులో జరుగుతున్నటు వంటి పరిస్థితి చెప్తున్నాను Hyderabad State Corporation తెప్పించినట్లయితే బాగా ఉండేది అది కాకుండా individuals చేత తెప్పించేది అది stores వగైరా గవర్నమెంటు, purchases, వీటిలో ఏ ధరకు కొంటున్నారు అంటే— 10 times, 30 times కూడా వాళ్ళు అమ్మడం జరుగుతున్నది Government export కు permission యిచ్చి తెప్పించేటప్పుడు ఆ ధరను control చేసి Co-operative Stores ద్వారా యిచ్చేటందుకు ఎందుకు ప్రయత్నించకూడదు అని అడుగుతున్నాను

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —Co-operatives కూడ అమ్మవచ్చు wholesale dealers కు ఏమి profit ఉండదు తెప్పించేవారు, వాళ్ల rate కు కొద్దిగా profit వేసుకొని యిస్తారు తరువాత retailer కు వచ్చే లోపల దీని cost జాస్తి అయిపోతుంది There are some co-operatives who are dealing with these things and the difference between that rate and the market rate is nearly 50 per cent

శ్రీ పి. వెంకటకృష్ణారెడ్డి —Betelnuts export quotas Central Co-operative Stores కు యిస్తూ ఉన్నారు ఆ stores వాళ్ళు ఎంత quota export చేస్తున్నారు దానివల్ల foreign exchange వస్తుంది కాబట్టి export చేస్తున్నారా లేదా?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి —మన రాష్ట్రంలో betelnuts production లేదు export ఎలా చేస్తారు ?

*Sri P Venkata Krishna Reddy*—Allotment of quota has been given to Central Co-operative Stores and some of the co-operative stores have to export the allotment

*Sri A C Subba Reddy*—Yes I do not know whether the quota is allotted to the Central Marketing Society But there is a quota allotted and we must see that the produce that is grown here can be transported by these provincial co-operative societies, and not imported from there and then export it

శ్రీ వి శ్రీకృష్ణ —ఈ stores లో చాల విపరీతమైన లాభాలు 50% కూడ కాదు, In certain cases it has gone upto 300 per cent also ఈ Co-operative Stores కు పెద్ద trade అవి తెచ్చి ఎవరి పేరుతోనో వ్రాసేసి తోపాయి కారిగా అమ్ముకుంటూ పెద్దలాభం సంపాదించే మార్కెట్ అయింది అందు కనretail dealers కు గాని Co-operative Stores కు గాని, wholesalers కు గాని ఏదైన పద్ధతిలో allotment జరిగేటట్లు పెడితే చాల మంచిది అలా చేస్తే అన్ని విధాల సౌకర్యంగా ఉంటుంది కాబట్టి దీనిని ఆపడానికి ఏదైనా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —Co-operatives అంత విరివిగా develop కాలేదు. Develop కావాలి అదే గవర్నమెంటు వారి aim Develop అయిన తరువాత తప్పకుండా ఆ మాదిరి చేస్తారు

శ్రీ వి శ్రీకృష్ణ :— ఉదహరణలతో పేర్లతో సహా చెప్పమంటారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —ఒకవేళ ఉండవచ్చు నేమో ? ఈ మంత్రి గారికి చెప్పితే బాగా ఉంటుంది Irrigation and Food Minister ను అడిగేతే లాభం లేదు

శ్రీ వి విశ్వేశ్వరరావు Irrigation and Food Minister ను అడిగితే లాభంలేదు అంటున్నారు వారే సమాధానం చెప్పేటప్పుడు వారిని అడగకపోతే యింకెవరిని అడుగుతాము వారితో సంప్రదించుకొని ఏదైనా చెప్పాలి Quotas ఉన్నాయిని చెబుతున్నారు Greater Hyderabad Consumers Co-operative Stores కు పెద్ద quota వచ్చినదని అది అందరికి సక్రమంగా distribute కాలేదని, దానిమీద petitions వచ్చినాయా, allegations వచ్చినాయా, విచారణ జరిగిందా, అది proper గా distribute కాలేదనే విషయం ప్రభుత్వానికి తెలుసునా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — Quotas ఉన్నాయని చెప్పలేదు కొన్ని co-operatives చేస్తున్నాయి Market rate కు వాటికి దాదాపు 50 per cent difference ఉన్నట్లు ఉన్నదని చెప్పినాను, కాని quotas ఉన్నాయో, లేదో నాకు తెలియదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఇప్పుడు కొన్ని Co-operative Stores వారు గవర్నమెంటు యిచ్చిన కోటా తెప్పించుకొని మళ్లీ బైట యింకొకరికి అమ్మివేసి లెక్క వ్రాస్తున్నారు.

ఆ Stores లోనే వేరే ఉంచుకొని అక్కడ ఉన్నటువంటి Officers వేరే ధరకు అమ్ముకుంటున్నారు 400 per cent తేడాతో అమ్ముతున్నారు

*Sri A C Subba Reddy* — How is it relevant to this question?

*Sri Vavilala Gopalakrishnayya* —Who can do it?

*Sri A C Subba Reddy* — If a co-operative society is doing something wrong, it is for the Co-operation Minister—

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —మార్కెటింగ్ ఎవరిది ? మార్కెటింగ్ అగ్రికల్చర్‌లో భాగమా ? లేకపోతే ఇంకో శాఖకు ఉన్నదా ? చెప్పండి మార్కెటింగ్ వ్యవహారంలోనే యితర చోట్లకు permit యిచ్చి యిక్కడ cloves తెప్పిస్తున్నారు కావాలంటే clear గా పేర్లతో సహా చెపుతాను. Co-operative Societies అంటున్నారు Societies దానిని management వేరు ప్రభుత్వం యిచ్చినటువంటి permits ప్రకారంగా, మార్కెటింగ్ సహాయం చేసినటువంటిది ఎట్లా distribute అవుతున్నది ? సరిగా appropriate అవుతున్నదా ? misappropriate అవుతున్నదా అనేది చూడాల్సిన బాధ్యత మార్కెటింగ్‌కు ఉన్నది. అక్కడ తీసుకు వచ్చి misappropriate చేసి తప్పుడు లెక్కలు వ్రాసి తీసుకు వచ్చిన reports కూడ గవర్నమెంటుకు వస్తే చూడకుండా యిది మార్కెటింగ్ కాదు. కో ఆపరేటివ్ అంటే, కోఆపరేటివ్ వాళ్ళు మార్కెటింగ్ అంటే ఎవరు జవాబు చెపుతారు ; చీఫ్ మినిస్టర్ గారిని అడగవలెనా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —వారు యిక్కడలేరు బ్లాకుమార్కెటు చేస్తున్నారని లేనివారిపై ఆ విధంగా జాస్తీగా మాట్లాడడం మంచిదికాదేమో ఏది ఏమయినా, ఆ సంఘటనలను గనుక నా దృష్టికి తీసుకువస్తే ఆలోచించడానికి తప్పకుండా అవకాశముంటుంది

శ్రీ వి శ్రీకృష్ణ —ఇన్‌స్టెన్సెస్ యిస్తాము. కో ఆపరేటివ్ డిపార్టుమెంటు తీసుకోవలసిన యాక్షన్‌వుంది. అయితే యిప్పుడు వీరు చేయవలసినదేమిటో చెబుతాను రిడెయిలర్స్‌యొక్క రిక్వయిరిమెంటు ఏమిటో, వారి లిస్టుయిస్తూ, ప్రాపర్‌గా వారికి డిస్ట్రిబూట్ అవుతున్నది లేనిదీ చూస్తూ, అగ్రికల్చర్ డిపార్టుమెంటు, మార్కెటింగ్ డిపార్టుమెంటు సక్రమంగా చేస్తున్నదీ లేనిదీ చూడడం వీరు చేయవలసినది ఆ పని చేస్తారా ?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి —దానికి సంబంధించి నావద్ద ప్రస్తుతం సమాచారమేమీ లేదు ఏమయినా, పాత యింపోర్ట్సును బట్టి వారు యిస్తూ వుంటారేమో, నాకు దానిని గురించి ఏమీ తెలియదు. ఏది ఏమయినా నా మిత్రులు ఆ విషయాన్ని నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా నేను కేర్‌ఫుల్‌గా పరిశీలిస్తాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —వారు పాతయింపోర్ట్సును బట్టి యిస్తున్నారేమో అంటున్నారు. దానినిబట్టి పాత కాగితాలుగాని, కొత్తకాగితాలుగాని వారు చదివినట్లు పరిశీలించినట్లు, కూడా అవుపడడం లేదు ఇప్పుడు, ఏమర్జెన్సీలో, కన్స్యూమర్స్ కోఆపరేటివ్స్‌కు పర్మిట్లు యిచ్చారు అయితే మలబారు నుండి వచ్చే వక్కలు, లవంగాలు బ్లాక్‌మార్కెట్లోకి పోతున్నాయి నేనడిగేదేమంటే—మేనేజమెంటు ఏ విధంగా వుంది, సక్రమంగావుందా, లేదా—అనే విషయం అటుంచండి, అది తరువాత చూద్దాం, ముందు

వీటిని రిటెయిలర్స్‌కు ఏ ధరకు అందజేస్తున్నారు ? ఈ డిస్ట్రిబ్యూషన్ ఏ విధంగా వుంది ? ఆ విషయాలు చెప్పండి లేక ఆ విషయాలు కూడా తెలియనా ?

*Sri A C Subba Reddy* —The price differences vary from Rs 440 to Rs 900 per quintal The difference between the present selling rate usually accounts for Rs 60 to 65 per quintal

*Sri Vavilala Gopalakrishnayya* —All is well that ends in hell

SUGARCANE RESEARCH SUB-STATION AT CHITTOOR

**651—**

* 1274 Q —*Sarvasri A Sarveswara Rao and V Satyanarayana (Put by Sri V Sri Krishna)* —Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state

(a) whether it is a fact that a sugarcane Research Sub-Station was proposed at Chittoor and necessary staff were employed from November, 1959,

(b) whether the above research sub-station was eventually established at Perumallapalli (near Tirupathi) in 1962 where no irrigation facilities were available to raise sugarcane and did not function until the 1964-65 season, and

(c) what is the expenditure incurred on this Research Sub-Station up to 1964-65 and the value of the crop raised?

*Sri A C Subba Reddy* — (a) and (b) After inspecting several sites, Perumallapalli near Tirupathi was finally selected in 1962 for the establishment of the Sugarcane Research Sub-Station, as there was a reasonable possibility of getting water by sinking wells Other sites inspected between 1959 and 1962 were either very costly or unsuitable for sugarcane cultivation There was also stiff opposition from the owners of lands to the acquisition of their lands by Government in some cases

(c) Expenditure incurred up to 1964-65 was Rs 2,13,043 the receipts amounted to Rs 3,719

శ్రీ వి శ్రీకృష్ణ — 1959–62 మధ్య ప్రయత్నించి, అక్కడ వాటర్ పడదని యిప్పుడు రిపోర్టు అన్నట్లుగా చెబుతున్నారు ఈ స్టేషన్ పెరుమాళ్లపల్లిలో 1962 నుండి పెట్టి వడిపారు. 1964–65 వరకు రెండులక్షల రూపాయిలవరకు ఖర్చు పెట్టామన్నారు మూడేళ్లు పరిశోధనచేసి, చివరకు పనికిరానిచోటపెట్టే అసమర్థత ఎందుకు వచ్చింది డిపార్టుమెంటుకు, ఎప్పుడైనా ఎంక్వయిరీ చేశారా , చేసి, రెస్పాన్సిబులిటి ఫిక్స్ చేశారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —'పనికిరానిచోట' అని గౌరవ సభ్యులు అనుకోవచ్చు. డిపార్టుమెంటు వారు అది పనికివస్తుందని, అక్కడ నీళ్ళు పడ్డాయని అన్నింటికి యూజ్‌ఫుల్‌గా వుంటుందని అక్కడ పెట్టారు

శ్రీ వి శ్రీకృష్ణ —రెండు లక్షల రూపాయిలు ఖర్చుపెట్టిన తరువాత ఎందుకు మానివేశారు?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి —మానివేయలేదే ఇప్పటివరకు పెట్టిన ఖర్చు ఎంతో చెప్పాను

శ్రీ వి శ్రీకృష్ణ —ఇంకా అక్కడ రిసెర్చి జరుగుతుందా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —తప్పకుండా జరుగుతుందండి అంతా తీసుకున్నారు 1964లో. బావులు త్రవ్వుతున్నారు కంప్లీట్ అయినవి మంచి నీళ్ళు పడినవి. చాలా నీళ్ళు పడినవి. అంతకుముందు రిసెర్చి స్టేషన్ స్టార్ట్ చేయడానికి బిల్డింగ్సు వున్నవి ఇది, గోదావరి క్రింద, కృష్ణ క్రింద రిసెర్చి స్టేషన్ వంటిది కాదు చిత్తూరు జిల్లాలోనిది. చాలా కాస్ట్ అయ్యేట్లుగా వుంది దాదాపుగా ఒక లక్ష చిల్లర బావులకు, ఇళ్ళకు దానికి, దీనికి అయినది

శ్రీ వి శ్రీకృష్ణ —1959 నుండి 1965 దాకా ఇన్ని సంవత్సరాలు జరిగిన తరువాత షుగర్‌కేన్ రిసెర్చికి ఇంకా బావులు త్రవ్వుతున్నారా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —అంటే, ఇది 1964లో కంప్లీట్ చేశారు తరువాత, దానికి కావలసిన సీడ్ అంతా రైజు చేశారు రిసెర్చి అంటే అనేక ప్లైవ్స్ ఆఫ్ కేన్ వేసి చూడవలసి వుంటుంది

శ్రీ వి. విశ్వేశ్వరరావు —రెండు లక్షల రూపాయిలు ఖర్చుపెట్టారు. మూడువేల రూపాయిల ఆదాయం వచ్చింది అంటున్నారు. అయిదు సంవత్సరాలు పరిశోధించారు

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి —ఆదాయంకాదు, వరుంబడి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు.—వరుంబడి అంటే ఏమిటి?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి.—ఆదాయం అంటే—దానిపైన వచ్చినది కాదిది. లక్ష చిల్లరపోను, మూడువేలు వచ్చింది దానిపైన అనిగాదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు —రెండులక్షల రూపాయలు ప్రభుత్వంవారు ఖర్చుపెడితే మూడువేల రూపాయిలు వరుంబడి వచ్చింది—మంత్రిగారి మాటలనే ఉపయోగిస్తాను షుగర్‌కేన్ ఫ్యాక్టరీకి అసలు ఇది ఎంత దూరంలోవుంది? ఇక్కడ పరిశోధన షుగర్‌కేన్ ఫ్యాక్టరీకి వెడుతుందా? అందుబాటులోవుందా? అసలు ఇక్కడ ఎందుకు పెట్టవలసివచ్చింది; దీని వెనక వున్న రాజకీయాలేమిటి? ఒకరువద్దని, ఒకరు కావాలని అనుకున్న తరువాత ఇంత దూరం వచ్చిందా? ఆ విషయం ప్రభుత్వం పరిశీలించిందా? ఫ్యాక్టరీకి దగ్గరగా లేకపోతే ఇంక ఇది రైతాంగానికి ఏవిధంగా ఉపయోగంగా వుంటుంది?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి —రేణిగుంటలో కోఆపరేటివ్ స్థాయిలో ఒక ఫ్యాక్టరీ పెట్టాలని; అందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఇటు వైపునుండే ఆ ఫ్యాక్టరీకి వెళ్లాలి. రెండింటికి మధ్యలో వుంటే రెంటికీ ఇది ఉపయోగపడుతుందని ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ వి విశ్వేశ్వరరావు —ఇప్పుడు వున్న ఫ్యాక్టరీకి లేదు పరిశోధన రాపోయే ఫ్యాక్టరీకి సంబంధించి పరిశోధన చేస్తారన్నమాట చిత్తూరులోవున్న దానికేమీలేదు రాబోయే, చెయ్యిబోయే కట్టబోయే దానికి సంబంధించి పరిశోధన చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదన్నమాట

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —ఆ మాదిరిగా అంటే ఎట్లాగండి రెంటికీ ఉపయోగపడే విధంగా రిసెర్చి స్టేషన్ వచ్చేట్లుగా ప్రభుత్వం చేస్తుందని చెప్పాను చేయబోయే దానికి అంటే ఎట్లా ఉన్నదానికీ ఉపయోగం వుంది రాబోయేదానికి కూడా ఉపయోగంగా వుంటుంది అటువంటి స్థలంలో ఏర్పాటుచేస్తే బాగుంటుందనేదే ప్రభుత్వం యొక్క ఉద్దేశంతప్ప మరేమీకాదు

శ్రీ వి విశ్వేశ్వరరావు —రాబోయేది, ఎప్పుడు వస్తుందో చెప్పగలరా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —వచ్చే సంవత్సరం రావచ్చు

శ్రీ డి సీతారామయ్య — 65–66 లో అంటే గత సంవత్సరంలో ఏద్తైనా రిసెర్చి ఇక్కడ జరిగినదా, అయినచో ఫలితాలు ఏమిటి ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —చెప్పానుగదండి. రిసెర్చి ప్రారంభమైనదా? అంటే దానికి డిఫరెంట్ టైప్స్ ఆఫ్ కేన్ వుండాలి నీళ్లు కావాలి అందుకు బావులు త్రవ్వాలి బావులు త్రవ్వారు. ఇంకా కొన్ని త్రవ్వుతున్నారు నీళ్లు పడినవి దానికి అవసరమైన టైప్ ఆఫ్‌కేన్ కొరకు నాటుతున్నారు. ఫలితాలు రావాలంటే ఇంకా రెండు మూడేళ్లయినా పడుతుందేమో

శ్రీ వి కె ఆదినారాయణరెడ్డి (గూటీ).—షుగర్‌కేన్ రిసెర్చి కొరకు దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఇంతకాలం పరిశోధన జరిగింది. అది అట్లా వుండనివ్వండి, కనీసం ఇంత ఖర్చుపెట్టి నందుకు ఆక్కడ మంచినీళ్లు పడతాయని అయినా తెలిసినదా ?

శ్రీ ఎ పి. సుబ్బారెడ్డి —నేను చెప్పాను. వారు ప్రశ్న వెయ్యాలి కాబట్టి వేద్దామనే విధముగా అయితే నేనేమీ అనలేనుగాని, నేను దానికి ఇందాకనే జవాబు చెప్పాను బావులు త్రవ్వారు. మంచినీళ్ళు వడ్డాయని చెప్పాను.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —59లో ఈ రిసెర్చి స్టేషన్ స్థాపించబడింది 64–65 వరకు రెండులక్షల రూపాయిలు ఖర్చుపెట్టారు మూడువేల రూపాయిల విలువగల పంట వచ్చింది అంటున్నారు. ఆరు సంవత్సరాల రిసెర్చి తరువాత, ఇంకా బావులు త్రవ్వుతున్నారు ఇంకా కొన్ని త్రవ్వబోతున్నారు. ఇంత ఖర్చు పెట్టినందువలన ప్రయోజనం ఎంత వుంటుందో చెప్పగలరా ? అంతేగాక, ఇంత ఖర్చు పెట్టిన తరువాత మూడువేల రూపాయిల పంట మాత్రమే ఎందువలన వచ్చినదో, అందుకుగల కారణాలేమిటో తెలుసుకున్నారా ?

శ్రీ ఎ పి సుబ్బారెడ్డి — రిసెర్చి స్టేషన్ ఏర్పాటుచేయాలనే ఉద్దేశంతో 1959 లో స్టార్ట్ కావడం జరిగింది. అంటే ఆ సంవత్సరమే రిసెర్చి స్టార్ట్ అయిందని అర్థంకాదు. ఇందుకుగాను, లాండ్ ఎక్విజిషన్ మొదలైన వ్యవహారమంతా జరిగిన తరువాత, ప్రభుత్వం చేతికి వచ్చింది 64 లో. ఆ తరువాత రిసెర్చికి అవసరమైన సీడ్ కొరకు కేన్‌గ్రో చేస్తున్నారు పోయిన సంవత్సరం నుండి యిదంతా మొదలుపెట్టారు

శ్రీ వి శ్రీకృష్ణ — 1959 నుంచి 1964 వరకూ ఈ ప్రభుత్వానికి బావి త్రవ్వడం చేతనైందన్నమాట

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —అక్విజిషను పూర్తి అయి ప్రభుత్వం చేతికి కావలసిన భూమి వచ్చినది 64 లో అని చెబుతున్నాను 64 లో బావిలో నీరు పడిందని చెబుతున్నాను

### PARALLEL GRAM PANCHAYAT OFFICE AT TENKTI ANDOLE TALUK

**652—**

*175 (1702) Q —Sri *Ramachandra Rao Deshpande (Put by Sri Vavilala Gopalakrishnayya)*—Will the hon Minister for Panchayati Raj be pleased to state

(a) whether the Government are aware that the Upa-Sarpanch of Tenkti Gram Panchayat, Andole Taluk, Medak district is running a parallel Gram Panchayat Office with his separate forged seal and other printed forms as against the Official Gram Panchayat Office established under the law, and

(b) if so, the action taken by the Government in this regard?

The Minister for Panchayati Raj (Dr *M N Lakshminarasiah*)—(a) No, Sir The Upa-Sarpanch was only issuing 'Dakhala chits' unauthorisedly with a separate seal and these receipt books have now been taken away from him

(b) Action is being taken by Government against the Upa-Sarpanch under the rules

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య —ఏమి యాక్షను తీసుకున్నారు ?

డాక్టర్ ఎం ఎన్ లక్ష్మీనరసయ్య —కలెక్టరునుంచి ఆయనను రిమూవ్ చేయడానికని రిపోర్టు వచ్చింది

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య.—ఆయనకు అధికారం లేకుండా ముద్రలు వేసేసి చెలాయించారని మంత్రిగారే చెబుతున్నారు అటువంటప్పుడు వారిమీద ఏమి చర్య తీసుకున్నారు ?

డాక్టర్ ఎం ఎన్ లక్ష్మీనరసయ్య —వారిదగ్గరనుంచి రిసీట్ బుక్స్ సీజు చేశాము

Receipt books were seized He has collected about Rs 60 towards cattle pounds అది పంచాయతి అక్కౌంటులో జమకట్టడానికి ఆర్డర్సు ఇచ్చారు. ఇప్పుడు సెపరేట్ యాక్షన్ ప్రాసిక్యూట్ చేయాలా రిమూవ్ చేయాలా అనేదివుంది కలెక్టరుగారు చర్య తీసుకుంటున్నారు.

శ్రీ వి శ్రీకృష్ణ —ప్రభుత్వ నోటీసుకు ఏ తేదీన వచ్చిందో చెబుతారా ?

Dr M N *Lakshminarasiah* —I am sorry, I do not have that date here

శ్రీ వి విశ్వేశ్వరరావు:—ప్రభుత్వ దృష్టి కి ఆగస్టు 1965 న వచ్చింది ఇప్పటికి 7 మాసాలు అయింది ఇంకా ప్రాసిక్యూషన్ చేయాలా లేక రిమూవ్ చేయాలా అని ఆలోచిస్తున్నారంటున్నారు. ఆయన తనకు లేని అధికారం ఉపయోగించి క్రైమ్ చేశారు అటువంటప్పుడు క్రిమినల్ కేసు పెట్టాలి న్యాయంగా మరి, ఏమి చేయాలి అనే ఆలోచన–సందేహం ప్రభుత్వానికి ఎందుకు వస్తుంది ? ఇది కేవలం అతనికి అవకాశం ఇవ్వడానికేనా ?

Dr M N Lakshminarasiah —It is in the month of August, 1965

The Collector is asked to take appropriate action and he is taking it

వి శ్రీకృష —అప్రోప్రియేట్ యాక్షను అంటే—ఇటువంటివారిని ప్రాసెక్యూషను లేని వదలితే ఇంక ఒక్కొక్కరే ఇట్లా ముద్రలు కొట్టుతూ వుంటారు ఇటువంటివి సీరియస్ కేసుగా తీసుకొని ప్రాసిక్యూషను చేయకపోతే ఇటువంటి కేసులు ఎన్ని అయినా జరుగుతూనే వుంటాయి

Dr M N *Lakshminarasiah* —We have given instructions to the Collector to take action That is what I have said

Mr *Deputy Speaker* —Is it serious action?

Dr M N Lakshminarasiah —Yes

REMOVAL OF SARPANCHS IN WARANGAL TALUK

**653—**

*1190 Q —*Sri N Mohan Rao* (*Ghanpur*) —Will the hon Minister for Panchayati Raj be pleased to state

(a) whether any Sarpanchs have been removed in Warangal taluk for not convening meetings,

(b) if so, the names of those village Sarpanchs, and

(c) the action taken against them?

Dr M N *Lakshminarasiah* —(a) Three Sarpanchs have been removed for not convening the meetings in Warangal Taluk

(*b*) Their names are —

(1) Sri A Janardhanam, Sarpanch, Kakkiralapalli Gram Panchayat, Warangal taluk,

(2) Sri V Somaiah, Sarpanch, Sagaram Gram Panchayat, Warangal Taluk

(3) Sri P Veeraiah, Sarpanch, Dharmapur Gram Panchayat, Warangal Taluk

(c) They have been removed from the Office of Sarpanch and the resultant vacancies have also been filled up

శ్రీ ఎన్ మోహనరావు —అసలు ఈ రిమూవ్ చేసే పద్ధతి చూస్తే ఆశ్చర్యం, కొంత నవ్వు కలుగుతోంది ఒకేసమితిలో నలుగురు సర్పంచులమీద యాక్షను తీసుకోవాలని నోటీసుయిచ్చిన తరువాత ముగ్గురిని రిమూవ్‌చేశారు, ఒక్కరిని మాత్రం సేవ్ చేయడం జరిగింది అట్లా సేవ్ చేయబడినవారు ఘనపూర్ సమితి వైస్ ప్రసిడెంటు—నలికొండగ్రామ సర్పంచి ఇట్లా ఎందుకు చేయవలసి వచ్చింది ? ఇది పార్టీ ప్రమేయమా లేక గ్రూపు ప్రమేయమా ? ఇప్పడైనా పునరాలోచించడానికి హామీ ఇస్తారా ?

డాక్టర్ ఎం ఎన్. లక్ష్మీనరసయ్య —రూల్సు లోనే వుంది మూడు మాసాలలోపున మీటింగు పెట్టకపోతే ఆటొమాటిక్‌గా సీజు అయిపోతుంది అని మరి వారు ఏమి చేశారో ? It is left to the Collector's discretion.

శ్రీ వి రామచంద్రరావు (మేడిచెల్) — 64 వ సంవత్సరంలోనే డిస్క్వాలిఫికేషను క్రిందకు వస్తాడు, కాని 65లో అది ప్రభుత్వ నోటీసుకు వస్తుంది మధ్య సంవత్సరం గడచిపోతుంది ఈలోపున కొన్ని మీటింగులు పెట్టివుంటారు డిస్క్వాలిఫై అయిన సంవత్సరంలో కంటెస్ట్ చేయడానికి అవకాశం వుంటుందా ?

*Dr M N Lakshminarasiah* —To contest again for Sarpanch election, the disqualification arose somewhere in 1964 and it came to the notice in 1965

*Sri Pillalamarri Venkateswarlu* —The person was working in 1965 The question is, is he entitled to contest for the Sarpanch's post after the lapse of one year?

*Dr M N Lakshminarasiah* —I cannot say offhand I have to examine it.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులు (నందిగామ) —ఒకే కారణంవల్ల నాలుగు సర్పంచిలను ఎందుకు తీసేయకూడదని నోటీసు ఇచ్చిన తరువాత ముగ్గురిని తీసేసి ఒక్కరిని ఎందువల్ల అట్టే బెట్టారు ?

డాక్టర్ ఎం ఎన్ లక్ష్మీనరసయ్య —ఆటోమాటిక్‌గా సీజు అవుతుందనిరూల్సులోనేవుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులు —ఆటోమాటిక్‌గా పోవాలంటే నాలుగుమంది పోవాలి, వుంటే నలుగూరూ వుండాలి. అటువంటిది ముగ్గురు రిమూవ్ అయి ఒక్కరు మాత్రం ఎందువల్ల మిగిలారు ?

డాక్టర్ ఎం ఎన్. లక్ష్మీనరసయ్య —ఆ నాలుగవవారి పేరు ఇచ్చినట్లయితే ఆ సర్కమస్టేన్సెస్ ఏమిటో ఎగ్జామిన్‌చేసి చెబుతాను

శ్రీ ఎన్. మోహనరావు :—ఆయన నలగొండ సర్పంచి ముగ్గురిమీద యాక్షను తీసుకున్నారు ఆయనను మాత్రం సేవ్ చేశారు

డాక్టర్ ఎం ఎన్ లక్ష్మీనరసయ్య —ఇందులో మేము చేసినది ఏమీలేదు యాక్షను నేను చేసినదికాదు విచారించి చెబుతాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులు —వారు చేయకపోతే ఎవరు చేస్తారు ? కలెక్టర తీసేస్తే 4 మందిని తీసేయాలి లేకపోతే నలుగురినీ వుంచాలి మరి ఈ ఒక్కరిని ఎవరు, ఎందువల్ల సేవ్ చేశారో చెప్పాలి

డాక్టర్ ఎం. ఎన్ లక్ష్మీనరసయ్య —ఇప్పుడు నా నోటీసుకు వచ్చింది కనుక కలెక్టరుకు వ్రాసి ఎందువల్ల ఇట్లా సేవ్ చేశారో కనుక్కుంటాను

శ్రీ పి గున్నయ్య: (కొత్తూరు) —గ్రామ పంచాయతీలకు, సంవత్సరానికి ఒకసారి జనరల్‌బాడీ మీటింగు పెట్టాలి కాని, అట్లా జరిగినట్లు లేదు ప్రభుత్వం ఎంతో ఆదర్శవంతమైన కార్యక్రమాలు చేస్తున్నది ఈ కార్యక్రమాలు పంచాయతీబోర్డు ప్రెసిడెంట్లుగాని, మెంబర్లుగాని తెలుసుకోడానికి ఆంధ్ర జనత, ఆంధ్ర ప్రభ వంటి పత్రికలు పంచాయతీలు తీసుకోవడంలేదు లైబ్రరీలుకూడ పెట్టలేదు ఏ పంచాయతీ చూచినా ఒక లైబ్రరీలేదు ఒక పత్రికలేదు ప్రభుత్వం ఇంత అభివృద్ధి కార్యక్రమాలుచేస్తున్నా, శాసన సభలో ఆదర్శప్రాయమైన కార్యక్రమాలు జరుగుతున్నా ప్రజలకు తెలియకుండా వుంటున్నది కాబట్టి ఈ పత్రికలన్నీ తప్పనిసరిగా పంచాయతీబోర్డువారు తెప్పించుకొనేటట్లు గట్టి ఉత్తర్వుల జారీ చేస్తారా ?

డాక్టర్ ఎం ఎన్ లక్ష్మీనరసయ్య —గ్రామ సభలు పెట్టుతున్నారు కొన్ని చోట్ల అవికూడ చాల తక్కువ పెట్టుతున్నారు పంచాయతీరాజుకు ఒక మాగజీను వున్నది అది అన్ని పంచాయతీలకు వెడుతుంది దానివల్ల అన్ని విషయాలుకూడ తెలుస్తాయి

*Mr Deputy Speaker* —Answers for the other questions will be placed on the Table of the House

There is a short notice question The hon Member is not in the House I request the Minister to read out the answer, and there will be no supplementary questions on that.

## SHORT NOTICE QUESTION AND ANSWER

### Mining Diploma Students' Association

S No 661-A

2743 Q—*Sri Tenneti Viswanatham*—Will the hon Minister for Education be pleased to state

(a) whether the Government have received a petition dated the 11th January, 1966 from the Mining Diploma Students' Association, Andhra Pradesh, stating their grievances with regard to recruitment as Junior Mining Engineers, provision of employment after receiving diploma, leave salary, enhancement of stipend and facilities for higher education and recognition of Diplomas, and

(b) if so, what is the action taken thereon?

*The Minister for Education (Sri A Balarami Reddi)*—(a) No, Sir

(b) Does not arise

## WRITTEN ANSWERS TO QUESTIONS

### Provident Fund Benefits to the Staff Working in Co-operative Credit Societies

**654—**

* 554 Q—*Sri K Govinda Rao*—Will the hon Minister for Co-operation be pleased to state

(a) whether the staff working in Large Sized Co-operative Credit Societies in our State are entitled to the benefits like Provident Fund, gratuity etc., and

(b) if not, the reasons therefor?

A·—

(a) Yes, Sir, provided there is provision in the bye-laws of such Societies.

(b) Does not arise.

## S E RAILWAY EMPLOYEES CO-OPERATIVE STORES LTD, WALTAIR

655—

*1663 Q —*Sri B Sreerama Murthy* —Will the hon Minister for Co-operation be pleased to state

(a) whether it is a fact that the Government appointed a Special Officer for the South Eastern Railway Employees Co-operative Stores Ltd, Waltair,

(b) whether it is a fact that the accounts of the said stores are not up to date, and

(c) when was the Special Officer appointed and what is the financial position and the state of accounts of the said stores?

A —(a) and (b) Yes, Sir

(c) The person in-charge took charge of the stores on 13th July 1965, F N. The society sustained a loss till 1962-63 to the extent of Rs 13,430-80 and there was a further loss of Rs 7,151-68 sustained during 1963-64 After the person-in-charge had taken charge the monthly turnover of the stores increased from Rs 32,000 to Rs 38,000 per month on the average.

The accounts of the stores were not posted up-to-date and were badly in arrears Steps are being taken by the person-in-charge to get the accounts posted up-to-date and it is reported that they will be completed shortly

## NATIONAL HIGHWAY FROM KAKINADA PORT TO BOMBAY

656—

* 1519 Q —*Sarvasri A Sarveswara Rao and V Satyanarayana* — Will the hon Minister for Public Works be pleased to state·

(a) whether a National Highway from Kakinada port to Bombay via Maredumilli, Chintur, Nirmal and Nasik covering A P. & M P and Maharashtra States was suggested to the Centre by our State in view of the emergency and to reduce pressure on railways, and

(b) if so, whether Centre has accepted it?

A.—(a) No, Sir.

(b) Does not arise in view of answer to (a) above.

## Renovation of Kumkumeswara Swami Temple

**657—**

*1132 Q —Sri R *Narasimha Ramaiah (Parkal)* — Will the hon Minister for Law and Prisons be pleased to state

(a) whether there is any proposal with the Government to renovate the Kumkumeswara Tempe to Parakala town,

(b) the persons who are in possession of the temple property, and

(c) whether it is a fact that the daily puja etc, has been stopped in the said temple?

A (a) The answer is in the negative

(b) Smt Siddamma, wife of Aunkariah, Asaldar Pujari and Sri Tammella Sambaiah son of Kishtiah, brother of the Asaldar, who is performing Pujas of the temple are in possession of the landed property of the temple

(c) The answer is in the negative

## Renovation of Someswaraswamy Temple, Kolanupaka Village

**658—**

* 1117 Q —Sri A *Ramachandra Reddy*—Will the hon. Minister for Law and Prisons be pleased to state

(a) whether there is any proposal to renovate the Someswaraswamy temple, Kolanupaka village, Bhongir taluk, Nalgonda district, and

(b) if so, the details thereof and the name of the contractor to whom the work was entrusted?

A —(a) The answer is in the negative Government had sanctioned in 1963 an amount of Rs 8,000 to Rs 10,000 for improving the sculpture gallery within the compound of Sri Someswaraswamy temple, Kolanupaka and construction of 100 pedestals inside the gallery As the work could not be executed by the Archaeological Department, during the year 1963, the sanction was revalidated in G.O Ms. No. 1181, Education. dated 24th April, 1965. The "renovation of the temple" is

different from the action taken by the Archaeological Department as mentioned above

(b) Does not arise

RENOVATION OF ANCIENT TEMPLE AT LOTHUGEDDA GUDEM

**659—**

*1153 Q—*Sri D Kondala Rao (Chintapalli)*—Will the hon Minister for Law and Prisons be pleased to state

(a) whether the Government propose to allot some amount from the Tribal Welfare Fund for the renovation of ancient temples at Lothugedda Gudem of Chintapalli Agency, Visakhapatnam District, and

(b) if so, when?

A.—(a) The answer is in the negative

(b) Does not arise

FIVE-STOREYED BUS STATION IN THE CITY FOR MOFFUSAL BUSES

**660—**

*161 (1513) Q—*Sri P O Satyanarayana Raju.*— Will the hon Minister for Labour and Transport be pleased to state.

(a) whether the Government propose to construct a modern five storey bus station for the moffusil buses at Hyderabad as has been designed at Madras,

(b) if so, whether plans are prepared, and

(c) the estimated cost of the construction?

A—(a) No, Sir There is no such proposal under consideration of the Andhra Pradesh State Road Transport Corporation also

(b) and (c) Do not arise.

HOUSES TO THE R T C EMPLOYEES

661—✓

*585 (1540) Q—*Sri S Vemayya*— Will the hon Minister for Labour and Transport be pleased to state

(a) whether there are proposals with the Government to provide Houses to the Road Transport Corporation employees in the State now, and

(b) if so, when and the details of the scheme?

A—(a) There are proposals with the Andhra Pradesh State Road Transport Corporation to provide houses to the Road Transport Corporation employees in the state and not with the Government

(b) The policy of the Corporation is to provide residential accommodation to its employees near their place of work on a phased programme Separate funds are provided in the Road Transport Corporation budget every year for this purpose whenever funds are available

BUSINESS OF THE HOUSE

*Mr Deputy Speaker*—The rulings in respect of the two privileges motions tabled by Sri B Dharma Bhiksham and Sri Vavilala Gopalakrishnayya will be given on 5th March, 1966, as the House is aware that the hon. Speaker is not keeping good health

ANNOUNCEMENT

RE DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE

*Mr Deputy Speaker*—I am to announce to the House, the decisions of the Business Advisory Committee, held on 21st February, 1966 The order of Demands and other Business will be taken up as shown below·—

[*Statement*.

| | | |
|---|---|---|
| 28-2-66<br>1-3-66<br>2-3-66<br>3-3-66<br>4-3-66 | General Discussion on the Budget for 1966-67 (Five days). | |
| 5-3-66 and 7-3-66 | Demand No XX | .. Agriculture |
| | Demand No. XLV | .. Capital Outlay on Schemes of Agricultural Improvement and Research. |
| 6-3-66 (Sunday) | Holiday | .. |
| 8-3-66 | Demand No XXIX | .. Interest on Capital Outlay on Multipurpose River Schemes. |
| | Demand No. XXX | . Irrigation |
| | Demand No XLVII | Capital Outlay on Multipurpose River Schemes |
| | Demand No. XLVIII | Capital Outlay on Irrigation. |
| 9-3-66 and 10-3-66 | Demand No. I | .. Land Revenue. |
| | Demand No X | .. District Administration and Miscellaneous. |
| | Demand No XLIII | .. Compensation to Zamindars. |
| 11-3-66 | Demand No. XIII | .. Police. |
| 12-3-66 | Demand No. XVII | .. Education |
| 13-3-66 | Sunday—Holiday. | |
| 14-3-66 | Demand No XVIII | .. Medical. |
| | Demand No XIX | .. Public Health |
| | Demand No XLIV | Capital Outlay on Improvement of Public Health |
| 15-3-66 and 16-3-66 | Demand No XXVII | Other Miscellaneous Social and Developmental Organisations. |
| | Demand No. XXVIII | Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes. |
| 17-3-66 and 18-3-66 | Demand No. III | .. Taxes on Vehicles. |
| | Demand No XXVI | .. Labour and Employment. |
| | Demand No. XLVI | .. Capital Outlay on Industrial and Economic Development (R T.C. only). |

| | | |
|---|---|---|
| 19-3-66 and 20-3-66 Sunday | Demand No XXV | .. Community Development Projects, National Extension Service and Local Development Works. |
| 21-3-66 | Demand No. XL | .. Municipal Administration. |
| | Demand No XXXVIII | Forests Department. |
| | Demand No LII | .. Capital Outlay on Forests. |
| 22-3-66 | Demand No XXIII | . Co-operation. |
| | Demand No XXI | .. Fisheries. |
| 23-3-66 | Holiday—Ugadi | |
| 24-3-66 and 25-3-66 | Demand No. IX | .. Heads of States Ministers and Head-quarters Staff |
| 26-3-66 | (1) Presentation of the Supplementary Budget for 1965-66 | |
| | (2) Demand No XXIV | Industries |
| | Demand No XLVI.. | Capital Outlay on Industrial and Economic Development (Minus R T.C.) |
| 27-3-66 Sunday | Andhra Pradesh Official Language Bill, 1966, | |
| 28-3-66 | Demand No. XXXI | . Electricity |
| | Demand No XLIX | . Capital Outlay on Electricity Schemes. |
| 29-3-66 | Discussion and Voting on Supplementary Budget. | |
| 30-3-66 | Appropriation Bills. | |
| 31-3-66 | Holiday—Sriramanavami | |
| 1-4-66 | University (Amendment) Bills. | |

# CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

## RE CONSTRUCTION DETAILS OF BAHUDA PROJECT

శ్రీ డి సీతారామయ్య — అధ్యక్షా, చిత్తూరుజిల్లా మదనపల్లి తాలూకాలో బహుదా ప్రాజెక్టును ప్రారంభించాలని 1952 సంవత్సరంనుంచి శాసనసభలోను బైట చాలా ఆందోళన జరిగింది రెండవ ప్రణాళికలో clearance కూడ ఇవ్వబడింది మూడవ ప్రణాళిక సందర్భంలో దీనికై కేటాయింపు చేయబడిన పైకాన్ని ఇతరత్రా ఉపయోగించబడింది అది కరువు తాలూకా అయినప్పటికి దీనిపై ఈవిధంగా చేయడం చాలా శోచనీయంగా ఉన్నది ఇటీవల మంత్రిగారు ఇది మీడియం ప్రాజెక్టు, దానికి సెంట్రల్ గవర్నమెంటు clearance ఇవ్వకూడదు కాబట్టి తీసుకోడానికి లేదని సెలవిచ్చారు ఇది మీడియం ప్రాజెక్టు అయినప్పటికి రెండవ ప్రణాళికలో మంజూరు అయిపోయింది కాబట్టి క్రొత్తగా మంజూరు కావలిసిన అవసరంలేదు, దానినివెంటనే తీసుకోవలసిన అవసరంఉంది ఈనెల 22 వ తారీఖున ముఖ్యమంత్రిగారు ఈప్రాజెక్టును inaugurate చేస్తూ 1968 సంవత్సరం జూలై నాటికి పూర్తిచేసి నీరు కూడా ఇస్తామని వాగ్దానం చేశారు బడ్జెటులో ఎక్కడా దానికి కేటాయింపులు జరుగలేదు సప్లిమెంటరీ డిమాండులలో అయినా ఇస్తారా అనేది ప్రశ్నగా ఉంది ఏది ఏమైనప్పటికి వెంటనే బడ్జెటులో కేటాయింపుచేసి 1966–67 లో 15 లక్షలు ఖర్చుచేసేటట్లు తక్కిన 15 లక్షలు 1967–68 లో ఖర్చుచేసేటట్లు చేస్తే ఈపని పూర్తి అవుతుంది మదనపల్లి తాలూకాలోని కరువు కొంత నివారణ అవుతుంది కాబట్టి ఆవిధంగా శాంక్షన్ చేయవలసి ఉంది అంతే కాకుండా construction ఎట్లా, ఎప్పుడు ప్రారంభిస్తారు కాలువలను త్రవ్వడం ఎప్పుడు అవుతుంది, ఎంత ఖర్చు అవుతుంది ఈ construction details అన్నీ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను

*Sri A C Subba Reddy* — The Chief Minister will give a reply on the subject

ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఈనెల 22 వ తారీఖున పునాదిరాయి వేశారు. రెండవ ప్రణాళిక స్కీము, వేరే శాంక్షన్ చేయవలసిన అవసరంలేదు అనుకుంటున్నాము ఈ మార్చిలో రెండులక్షలు ఖర్చు చేయాలని చెప్పాము ఆసభలో వారు కూడా ఉన్నారుకదా ?

శ్రీ డి సీతారామయ్య — ఉన్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — రెండుసంవత్సరాలలో 1968 నాటికి పూర్తిచేయాలని చెప్పాము. ఆమాదిరి పూర్తి చేస్తాము Details of the estimate కావాలంటే మంత్రిగారు తప్పకుండా table పై పెడతారు

శ్రీ డి సీతారామయ్య — Details ఇప్పుడే ఇవ్వవచ్చునుకదా చాలా రోజులై మంత్రిగారికి నోటీసు ఇచ్చాము Details ఇస్తే బాగుంటుంది. డిపార్టుమెంటు ఇప్పుడే సప్లై చేసి ఉంటుంది. వివరాలన్నీ ఇస్తే బాగుంటుంది.

*Mr Deputy Speaker*—If the particulars are there he can read out

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — Details కావాలంటే పెద్ద పుస్తకం అవుతుంది అది ఈవేళ ఎట్లా ఇవ్వగలము

శ్రీ డి సీతారామయ్య — కాలువలు త్రవ్వడం ఎప్పుడు ప్రారంభిస్తారు, డామ్‌కు ఎంతపైకం అవుతుంది ఇలాంటి construction details ఇవ్వండి పుస్తకం అంతా చదవాలని అడగడంలేదు

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — Construction details అంటే చాలా ఉంటాయి

*Mr Deputy Speaker*—He wants only three కాలువలు త్రవ్వడం ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎన్ని పైసలు ఇచ్చారు ఇవే—

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —కొంత allot చేస్తాము, ప్రారంభిస్తామని ముఖ్య మంత్రిగారు చెప్పారు కదా

శ్రీ డి. సీతారామయ్య — Allot చేసి నట్లు చెప్పలేదు Construction details ఇవ్వడానికి suspension లో ఎందుకు పెట్టాలి ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి '— Suspension ఏమీ లేదు. Two years లోపు the project will be completed ఈ మార్చి లోపల రెండు లక్షలు ఖర్చు చేస్తున్నాము అని చెప్పాముకదా. 1966 ఏప్రిలు నుంచి, we will allot Rs 50 lakhs or whatever is needed and the rest will be done in the next year

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఇందులో మాకు conflict కనిపిస్తోంది మొన్న ప్రశ్న అడిగితే మంత్రిగారు ముఖ్య మంత్రిగారు చెబుతారు, నావద్ద లేదు అన్నారు. వారు information లేదు అన్నారు. స్పీకర్‌గారు మినిస్టర్‌కు సంబంధం లేదు, ఇప్పుడు మంత్రిగారు జవాబు చెప్పకుండా ముఖ్య మంత్రిగారు చెబుతారు అంటున్నారు అంత పుస్తకం చదవాలని ఎవ్వరూ అనడం లేదు information ఇవ్వవలసిన మినిస్టరు ఆరోజున avoid చేసారు ఈ రోజున ముఖ్య మంత్రిగారు జవాబు చెబుతారు అంటున్నారు

*Sri A C Subba Reddy*—This call attention motion was addressed to both the Chief Minister and myself, Sir, and on that day I said there is no information Now, the Chief Minister gave the information It is all right

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య '— Information ఏమి ఇచ్చారు ? ఎస్టిమేటు ఎంత, ఎన్ని ఎకరాలు, stages ఏమిటి ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —కావాలంటే చెబుతాను The estimate is about Rs 31 lakhs in the second plan This is now revised The old acreage is 1,920 The new acreage is 960 ఇంకా ఏమి కావాలి ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఎన్ని రోజులలో అవుతుంది ?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి — డబ్బు ఎంత త్వరగా ఇస్తే అంత త్వరగా వస్తుంది

## POINT OF INFORMATION

### RE DETAILS DUE TO INJECTION OF TRIPLE-ANTIGEN VACCINE

శ్రీ వి శ్రీకృష్ణ.—బెల్లంపల్లిలో ట్రిపిల్ ఆంటిజెన్ వేక్సిన్ ఇచ్చినందువల్ల నలుగురు చని పోయారనే వార్త వచ్చింది దాని గురించి మంత్రిగారు ఏమైనా స్టేటుమెంటు ఇస్తారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —మీరు ప్రశ్న రూపంగానో call attention రూపంగానో వ్రాసి పంపిస్తే సమాధానం ఇస్తారు.

శ్రీ వి శ్రీకృష్ణ.—మంత్రిగారు తమంతట తావే ఇస్తే బాగుంటుంది.

*Mr Deputy Speaker*—I do not think he is in a position to do so

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—పేపర్లో వచ్చిన సంగతి మంత్రిగారికి తెలియదా ?

ఆరోగ్యశాఖా మంత్రి (శ్రీ వై శివరామప్రసాద్) —నేను మదరాసులో ఉండగా తెలిసినది వెంటనే డి.ఎం. ఎచ్ కి పోను చేయగా ఆయనకి అందలేదు సెక్రటరీగారికి పోను చేశాను, నాకు ఫోటో వచ్చిన తరువాత అసెంబ్లీముందు పెడతాను.

## MOTIONS FOR CONSTITUTION OF 'COMMITTEES

*Mr Deputy Speaker*—I request the leader of the House to move the Government Motions regarding the constitution of the different committees.

### COMMITTEE ON PUBLIC ACCOUNTS

*Sri K Brahmananda Reddy*—Sir, I beg to move:

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (2) of rule 165 of the Rules of

Procedure and Conduct of Business of the Andhra Pradesh Legislative Assembly, eighteen members from among their number to be members of the Committee on Public Accounts for the financial year 1966-67, and

That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Council to be on the Committee on Public Accounts of this House for the financial year 1966-67 "

*Mr Deputy Speaker*—Motion moved

(Pause)

*Mr Deputy Speaker*—The question is

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (2) of rule 165 of the Rules of Procedure and Conduct of Business of the Andhra Pradesh Legislative Assembly, eighteen members from among their number to be members of the Committee on Public Accounts for the financial year 1966-67,

and

That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Council to be on the Committee on Public Accounts of this House for the financial year 1966-67."

*The motion was adopted.*

*Mr Deputy Speaker*— In accordance with regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix 12 noon on 20th March, 1966, as the date on or before which notice of nomination for election to the Committee on Public Accounts should reach the Secretary to State Legislature The last date for withdrawal is 22nd March, 1966 If the number of candidates nominated exceed the number of vacancies to be filled, namely, 18, there will be election on 29th March, 1966

### Committee on Estimates

*Sri K Brahmananda Reddy* — Sir, I beg to move

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (1) of rule 185 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 18 members from among their number to be members of the Committee on Estimates for the financial year 1966-67,

and

That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Council to be on the Committee of Estimates of this House for the financial year 1966-67 "

*Mr Deputy Speaker* —Motion moved

(Pause)

*Mr Deputy Speaker* —The question is.

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (1) of rule 185 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 18 members from among their number to be members of the Committee on Estimates for the financial year 1966-67,

and

That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Counicl to be on the Committee on Estimates of this House for the financial year 1966-67 "

*The motion was adopted*

*Mr. Deputy Speaker* —In accordance with the regulations made bv me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix 12 noon on 20th March, 1966, as the date on or before which notice of nomination for election to the Committee on Estimates should reach the Secretary to Government, Legislature Department The last date for withdrawal is 22nd March, 1966. If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, namely, 18, there will be an election on 29th March, 1966

COMMITTEE ON PRIVILEGES

*Sri K Brahmananda Reddy* — Sir, I beg to move

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (1) of rule 172 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 members from among their number to be members of the Committee of Privileges for the financial year 1966-67"

*Mr Deputy Speaker* —Motion moved

(Pause)

*Mr Deputy Speaker* —The question is

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (1) of rule 172 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 members from among their number to be members of the Committee of Privileges for the financial year 1966-67"

The motion was adopted

*Mr Deputy Speaker* — In accordance with the regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix 12 noon on 20th March, 1966, as the date on or before which notice of nomination for election to the Committee of Privileges should reach the Secretary to Government Legislature Department The last date for withdrawal is 22nd March 1966 If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, namely, 15, there will be an election on 29th March, 1966

MOTION

RE EXTENSION OF TIME FOR THE PRESENTATION OF THE REPORT OF THE JOINT SELECT COMMITTEE ON THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS BILL, 1965

*Sri P V Narasimha Rao* — Sir, I beg to move:

"That the time for the presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh Charitable and

Hindu Religious Institutions and Endowments Bill, 1965, be extended up to the 30th June, 1966"

Mr Deputy Speaker —Motion moved

(Pause)

Mr Deputy Speaker —The question is

"That the time for the presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Bill, 1965, be extended up to the 30th June, 1966"

The motion was adopted

## BUSINESS OF THE HOUSE

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా ? Official Lanuguage Bill అనే non-official Bill కి టైము మూడు మాసాలేఉంది దానిని extend చేయాలని నోటీసు ఇచ్చాను ఇవ్వాళ రాలేదు రేపు వస్తుందేమో చెప్పగలరా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —కనుక్కుంటాము, I will find out

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1966-67

(General Discussion)

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —అధ్యక్షా, ఈ అసెంబ్లీ చర్చించే చివరి బడ్జెటు ఇదే ననుకుంటాను బహుశా మన ఆర్థిక మంత్రిగారు దానిలో కొన్ని విషయాలు సూచించారు. కొన్ని ఆదర్శములు తెలియజేశారు. వారు మొట్టమొదట ఉపోద్ఘాతంలోనే ఇచ్చారు. వ్రాసిన కొన్ని విషయాలలో మనం అంతా కూడా అంగీకరించడానికి వీలున్నటువంటివే. అయితే అవన్నీ వారు ఆచరణలో పెడతారా లేదా, పెట్టడానికి ఈబడ్జెటు ఉపయోగపడుతుందా లేదా అనేటటువంటిది మనముందున్న సమస్య వారు ఉపన్యాసం ప్రారంభిస్తూ సోషలిజము గురించి చెప్పారు వారు వ్రాసినటువంటిది మీదృష్టి కి తెస్తున్నాను "మనదేశంలో సోషలిస్టు సమాజం ఏర్పాటు చేయడం మన లక్ష్యం" అన్నారు చాలా బాగాఉంది దాని తరువాత చెప్పారు ఇదంతా కూడా శ్రీమతి ఇందిరాగాంధి గారికి అంకితం ఇచ్చారు ఆచరణ బాధ్యత వారిపై పెట్టి వీరు తమ బడ్జెటును మామూలు పద్ధతిలో సాగిస్తూ ఉంటారు కాని సోషలిజానికి దారి చూపడానికి వారి ఉపన్యాసం గాని దానిని ఆచరణలో పెట్టేటటువంటి బడ్జెటుగాని ఏరకంగాను ఎక్కడా పొందుపరచడంలేదు, ఉపన్యాసంలో మొదట చెప్పిన ధోరణి ఒకవిధముగాను తరువాత పద్ధతి మరొక విధముగాను ఉండి, సోషలిజాన్ని అమలు జరపడం ఇవన్నీ కూడా శ్రీమతి ఇందిరాగాంధిగారికి అంకితంచేసి తమ మామూలు ధోరణిలో బడ్జెటు ప్రసంగం, బడ్జెటు ఎస్టిమేట్సు సాగిస్తూవచ్చారు అంతేకాదు, మరొక విషయంకూడా చెప్పారు. "గడచిన కొలది సంవత్సరాలుగా రాష్ట్రంలో పరిశ్రమలు ఎలా అభివృద్ధి చెందుతోందీ గౌరవ సభ్యులకు తెలుసు. ఇంకా ఎన్నో ప్రాజెక్టులు ఆలోచనలో ఉన్నాయి" అన్నారు. ఆలోచనలోంచి బయటికి వస్తాయో రావో ఆచరణలోకి వస్తాయని ఆశకూడాలేదు, ఎందువల్లనంటే మన బడ్జెటు వనరులకోసం వినియోగించారు. ప్లాను అనేది ఇంతవరకు నాలుగవ పంచవర్ష ప్రణాళిక ఏమూలఉందో

ఎక్కడ ఉందో అనే అయోమయ పరిస్థితిలోఉంది ఇవన్నీకూడా ఆలోచించుకుంటే వారు చెప్పిన ప్రాజెక్టులుగాని లేకపోతే పెద్దపెద్ద భారీపరిశ్రమలుగాని ఎక్కడా కనిపించడంలేదు మరొకలోపం ఉంది. కాంగ్రెసు అధ్యక్షులు కన్స్యూమర్ ఇండస్ట్రీస్ పబ్లికు సెక్టారులో తీసుకు రావాలని సూచన చేశారు. నేను చూశాను ఒకవేళ పోనీ కాంగ్రెసు అధ్యక్షులు చెప్పినది బడ్జెటులో ఎక్కడైనా ఒకటైనా ప్రారంభిస్తారేమోనని చూచినా అది కూడా ఎక్కడా కనిపించడంలేదు.

Industrial Development Corporation వుంది దాని విధానాలలో ఏమైనా మార్పులు సూచించారా అంటే ఏమీలేదు. పరిశ్రమలు ప్రారంభించి అవన్నీ ప్రైవేటు రంగానికి అప్పగించడమనేది అమలు జరుపుతున్నారు కాని కాంగ్రెసు అధ్యక్షులు జయపూరు కాంగ్రెసు మహాసభలో సూచించిన విధముగా consumer industries అయినా కనీసం public sector లో తీసుకొని రావాలి కనుక ఇప్పటివరకు Industrial Development Corporation అవలంబిస్తున్న విధానాలలో తీవ్రమైన మార్పులు తీసుకొని వస్తున్నారా అంటే అవి కన్పించడములేదు సోషలిజం అమలు జరపాలని వ్యత్యాసాలు తగ్గించాలని కాంగ్రెసు సమావేశాలలో బ్రహ్మాండమైన చర్చలకు దారితీసి నినాదాలుగానే వుండిపోతున్నవి కాని ఆచరణలో పెట్టడములేదు ఇది కేంద్రానికి వర్తిస్తుంది మన రాష్ట్రానికి వర్తిస్తుంది అందువల్ల ప్రభుత్వము అవలంబిస్తున్న విధానాలు మాత్రము వారు చెప్పే ఆశయాలకు ఎక్కడా పొందు కుదరడము లేదు ఎక్కడివి అక్కడనే వుంటున్నవి The budget at a glance అని చెప్పారు. అది చూస్తే total expenditure 1965-66 లో రు 165 కోట్లువుంది 1966-67 లో రు 173 కోట్లు capital expenditure చూస్తే round up చేస్తే 64 కోట్లు అవుతుంది 1966-67 వచ్చేటప్పటికి రు 40 కోట్లు అయినది plan schemes చూచుకొంటే రు 36 కోట్ల నుంచి 25 కోట్లకు వచ్చినవి Loans from the Centre 57 కోట్లు నుంచి రు 43 కోట్లకు దిగజారిపోతున్నది capital expenditure మనకు ఈ ఏడు బాగా పడిపోయినది. దానివల్ల electricity schemes విషయాలలోగాని, పరిశ్రమల విషయములోగాని అన్నింటికన్న ముఖ్యమైన విషయం employment potential దెబ్బతింటుంది ఈ విషయాలు ఆలోచించి మంత్రిగారు వారి బడ్జెటు స్పీచులో పొందుపరిచారా అంటే అది కన్పించడము లేదు ఒక optmistic note చదివి నట్లు కన్పిస్తున్నది పూర్తిగా వారు ఆ ఉపన్యాసాన్ని అంతా నమ్మి ఆ ప్రసంగాన్ని చేశారో లేదో అని నాకు మధ్యమధ్య అనుమానము వస్తున్నది విద్యుచ్ఛక్తి cut చేసిన తర్వాత పరిశ్రమలు బాగా సాగుతాయి అనుకొనే విధముగా మంత్రిగారు ఆలోచిస్తారని అనుకోను అట్లా ఆలోచిస్తే something seriously wrong with him దానిలో వారు సూచించినది optimistic note అని మాత్రమే అనుకోడానికి వీలులేదు యథార్థమైన పరిస్థితులను ఆ ఉపన్యాసములో చిత్రించి వుంటే బాగుండేది అది మాత్రము జరగలేదు ప్లాను స్కీముల్లో ఈ సంవత్సరము సెంటరునుంచి మనకు వచ్చే సహాయము ఎందుకు దిగజారిపోతున్నదో అర్థము కావడములేదు State Plan Schemes కి రు. 975 లక్షల నుంచి 6 కోట్ల 60 లక్షలకు తగ్గించడము జరిగింది, Miscellaneous

లో roads కి వాటికి ఇచ్చే funds లో నుంచి 33, 34 లక్షలు వుంటే 17 లక్షలకు తగ్గించడము జరిగింది 4వ ప్లానులో మనకు కేంద్రము నుంచి రావలసినంత సహాయము రావడము లేదనే విషయము ఖచ్చితముగా కన్పిస్తున్నది ఒక ప్రక్క కేంద్రము మనకు సహాయము చేసే పద్ధతిలోలేనపుడు మన పాలసీలు ఏ విధంగా వుండాలనేది ఆలోచించి మంత్రిగారు బడ్జెటు స్పీచ్ చేసి వుండవలసినది. అది జరగలేదు.

Floating debt అని వుంది రు 40 కోట్లనుంచి రు 15 కోట్లకు తగ్గించారు. Floating Debt అనే దానిని మధ్యమధ్య ఉపయోగించుకొని అవసరమైతే Commercial banks నుంచి అప్పులు తీసుకోడానికి ఉపయోగపడే debt ఈ సంవత్సరము కేంద్రమునుంచి మనకు వచ్చే సహాయము తగ్గిపోతున్నది కరువు కాటకాలవల్ల మనకు వున్న వనరులు పూర్తిగా అందుబాటులోకి వస్తాయనే ఆశ అంతగావుండడానికి అవకాశములేని పరిస్థితి ఈ floating debt రు 40 కోట్లనుంచి రు 15 కోట్లకు ఎందుకు తగ్గించ వలసి వచ్చినదో అర్థము కావడములేదు అప్పులు ఎక్కువయినవని ఎవ్వరూ బాధ పడనక్కరలేదు unproductive గా వుంటే బాధగాని, productive schemes మీద అప్పులు ఎక్కువ ఆయితే నష్టము ఏమీలేదు ఎవరైన ఇచ్చేవారు వుండాలి సంవత్సరానికి రు 100 కోట్లు అప్పుచేసి అన్ని ప్రాజక్టులు కట్టించుకొంటే ఎవ్వరమూ బాధపడవలసిన అవసరము లేదు ఈ పరిస్థితులలో 40 కోట్లువున్న floating debt revenue account లో రు 5 కోట్లకు తగ్గించారు Floating debt ఎక్కువ అవుతుందని బాధపడవలసిన అవసరములేదు ఇది మరల ఆలోచించవలసిన అవసరమువున్నదని మనవి చేస్తున్నాను Loans from the Government of India రు 85 కోట్లనుంచి రు 49 కోట్లకు తగ్గించారు అసలు కేంద్రము ఈ సంవత్సరము సహాయము చేసే పరిస్థితులలో లేమని చెబుతున్నది 4వ ప్రణాళిక వుంటుందోలేదో అనేది తేల్చుకోలేని హీన పరిస్థితులలో కేంద్రము వున్నది అలాంటపుడు వారు ఇచ్చే అప్పులు 85 కోట్లనుంచి రు 49 కోట్లకు తగ్గిస్తే ఇక్కడవున్న వ్యవహారము ఎట్లా నడుస్తాయో ? వట్టి గందరగోళ పరిస్థితులు తప్ప ఏమీ కన్పించడము లేదు ఇది ఒక్కటే తగ్గడమేకాదు మొత్తము ఎకానమీని affect చేసే పరిస్థితులున్నవి అనేది మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను అందువల్ల పునః పరిశీలన చేయవలసిన అవసరంవుంది మనందరకు తెలుసు ఆర్థికమంత్రిగారికి బాగా తెలుసు. ఇక్కడ మనము ఎన్ని pass చేసినా ఖర్చు పెట్టేవారు వారి ఇష్టమువచ్చినట్లు ఖర్చు పెడుతూ వుంటారు ఖర్చులకు బడ్జెటు ఎస్టిమేట్సుకు ఏమీ సంబంధము వుండదని అందరికీ తెలుసు దానిని ఆపుదల చేసే స్థితి ఫైనాన్సు డిపార్టుమెంటుకులేదు అంతా అయిపోయిన తరువాత ఏ 2 సంవత్సరాలకో, 3 సంవత్సరాలకో మనదగ్గరకు వస్తూ వుంటాయి అందువల్ల దానిలో ఏమీ ప్రాశావా అనేది కాకుండా ఈ నాడు మేము చేసిన విమర్శలను దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెటును తిరిగి recast చేయవలసిన అవసరము వుందని మనవి చేస్తున్నాను ఈ బడ్జెటు చదివినకొద్దీ ఇచ్చే-ఎస్టిమేట్సు ఒక రకముగా వుంటాయి జరిగేది కూడ అట్లాగే వుంటుంది Expenditure మొట్టమొదట ఎక్కువగా ఇస్తారు. తరువాత receipts తక్కువగా చూపిస్తారు. ఈ అలవాటు ఎందుకు ఫైనాన్సు డిపార్టుమెంటుకు వచ్చినదో అర్థము కావడములేదు చెన్నారెడ్డిగారు వారితెలివితేటలు ఉపయోగించి ఇట్లా చేశారని వారి మీద అపనింద వేయడము లేదు. ఈ receipts

తయారు చేయడములో ఫైనాన్సు డిపార్టుమెంటుకు క్రానిక్ డిసీజుగా తయారయినది అని మాత్రము మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను 1964-65లో బడ్జెటు ఆర్డినరీరెవెన్యూ రు 17.5 కోట్లు 1964–65 బడ్జెటు ఎస్టిమేట్సు 17 99 కోట్లు, 1965–66 revised estimates రు 12.71 కోట్లు 1966–67 బడ్జెటు ఎస్టిమేట్సు రు 17 38 కోట్లు 1965–66లో కరువు కాటకాలు వచ్చినవి రెమిషన్ ఇచ్చుకోవలసి వచ్చినది చాల ఇబ్బందులలో వున్నాము. అయిపోయినది. దానికి revised estimates రు 12 71 కోట్లకు తగ్గించారు 1966–67 వచ్చేటప్పటికి రు 17.38 కోట్లు 1964-65 accounts లో స్పష్టముగా రు 17.56 కోట్లు వుండి బడ్జెటు ఎస్టిమేట్సు రు 17 కోట్ల 95 లక్షలకు వచ్చినపుడు ఇప్పుడు మరల రు 17 కోట 38 లక్షలకు కుదించారో explanation కూడలేదు ఎంత జాగ్రత్తగా బడ్జెటు మెమోరాండం చదివి నప్పటికి దానిలోవున్న figures ని explain చేయడానికి ఏమీ వ్రాయలేదు. మార్పులు ఎందుకు చేశారో అంతకంటె వ్రాయలేదు అందువల్ల బడ్జెటు మెమోరాండములో యిచ్చిన దానికి అయినాసరే ప్రధానంగా ఎందువల్ల మార్పు జరిగినదనేది విశదీకరించ వలసిన అవసరము వుంది. అది మాత్రం జరగడములేదు అసలే మనకు బడ్జెటు లోటు పెట్టుబడులు ఎలావస్తాయనే ఆలోచన వుంటె తగ్గించడమనేది సరిగా అర్ధముకాని విషయము అని మనవి చేస్తున్నాను Sales Tax విషయములో అదే కన్పిస్తున్నది 1964-65 accountsప్రకారం రు 22 కోట్ల 91 లక్షలు 1965–66 బడ్జెటు ఎస్టిమేట్సు ప్రకారం రు 25 కోట్ల 26 లక్షలు 1965–66లో revised estimates 23 కోట్ల 80 లక్షలు రు 1966–67లో రు 26 కోట్ల 3 లక్షలు 1965–66లో రు 20 కోట్ల 26 లక్షలు వేసుకొన్నారు 1966–67 వచ్చేటప్పటికి రు 23 కోట్ల వరకు పెరిగింది మనము బడ్జెటు ఎస్టిమేట్సు తయారు చేసుకొనే టప్పుడు, turn over ధరలు ఎట్లా పెరుగుతున్నవో, దానివల్ల ఎట్లా అదనముగా వస్తుందో, అవన్నీ చూసుకోవలసిన అవసరాలు, ఇవన్నీ చేయడములో మన డిపార్టుమెంటు తగిన శ్రద్ధవహించడము లేదు ఈ బడ్జెటు తయారు చేయడములో compose చేసినది అట్లాగేవుంచి అక్కడ ఒక అంకె, ఇక్కడ ఒక అంకె మార్చి print చేసి ఇస్తున్నారేమో కాని serious thought ఇచ్చినట్లుగా కల్పించడము లేదు

అధ్యక్షా, మరో విషయంకూడా explain చేయవలసిన అవసరంవుంది బడ్జెటు మెమొ రాండంలో డిస్ట్రిక్ట్ ఎడ్మినిస్ట్రేషన్ అని వుంది. దానిలో ఖర్చు రు 425 లక్షల నుండి రు 240 లక్షలకు తగ్గించారు ఎందువల్ల తగ్గించారు ? Explanation లో వుండాలా ? వైండప్ చేశారా లేక యింకో డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేశారా అంటే ఎక్కడా కన్పించటం లేదు ఎగ్రికల్చరల్ ఎక్స్ పెన్డిచర్‌లో it has gone up from Rs 8 04 lakhs to Rs 24 47 lakhs రు. 8 07 ఎక్కడ రు 24.47 ఎక్కడ 3 times direction మీద—ఒక్క item మీద ఖర్చు ఎందుకు పెరిగింది ? పెరగకుండా లెక్కలు వేశారని నేను చెప్ప సాహసించటం లేదు. కాని బడ్జెటు మెమొరాండంలో సరైన ఎక్స్‌ప్లనేషన్ చెప్పవలసిన అవసరం వున్నదా, లేదా? ఎవరూ చదవరులే అన్న ధైర్యంతో print చేశారా ? దానికి సరైన సమాధానం ఇవ్వవలసివుంది.

మరో ముఖ్యమైన విషయం—మనకు వచ్చిన నష్టాన్ని గురించి Loans and Advances చూడమనండి. బడ్జెటు మెమోరాండంలో 1964–65 లో 33 కోట్ల 24 లక్షలు. 1965–66 లో బడ్జెటు ఎస్టిమేట్స్ 39 కోట్ల 50 లక్షలు 1965–66 లో రివైజ్డు ఎస్టిమేట్స్ రు 43 కోట్ల 84 లక్షలు. 1966–67 లో రు 24 కోట్ల 33 లక్షలు ఏ విధంగా ఇది తగ్గింది? దీనివల్ల వచ్చే నష్టం చూస్తే తరువాత అంకెలలో కూడ reflect అవుతుంది దానిలో advances to cultivators చూస్తే 1964-65 లో రు 8 కోట్ల 6 లక్షలు 1965–66 బడ్జెటు ఎస్టిమేట్స్ 6 కోట్ల 66 లక్షలు, రివైజ్డు ఎస్టిమేట్స్ 5 కోట్లు 83 లక్షలు. 1966–67 లో రు 1 కోటి 12 లక్షలు 8 కోట్ల నుండి 1 కోటికి తగ్గింది అంటె 1966–67 సంవత్సరంలో ఆంధ్ర దేశంలో వున్న 3 కోట్ల 50 లక్షల జనాభాకు దానితోనే సహాయం చేయదలచు కొన్నారా? ఇదే మొత్తం అయితే ఒక్కొక్కరికి 30 న. పై కంటే ఎక్కువ సహాయం చేయలేరని అనిపిస్తున్నది దాని గురించి తీవ్రంగా ఆలోచించాలి advances to cultivators అని రు 112 లక్షలు ఇవ్వటం వల్ల ఎవరికి ప్రయోజనం కల్గుతుంది? ఎట్లా ఉపయోగపడుతుందో మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను అది చాలనప్పుడు షెడ్యూల్డ్ బ్యాంక్సునుంచి తీసికోటానికి ఎందువల్ల అస్కారం లేదు? దాని గురించి ఎందుకు ఆలోచించరు? బ్యాంక్స్ నేషనలైజేషన్ ఎంతో అవసరం అని ఆ నాడే చెప్పాము. దానికి ఆర్థిక మంత్రిగారు సిద్ధాంతం బాగావుంది కాని సమయం ఆసన్నం కాలేదు అన్నారు 47–48 లోనే సమయం ఆసన్నమైందని ఆనాడు కాంగ్రెసులోవున్న రంగాగారు, నెహ్రూగారు, ఆజాద్‌గారు మొదలైన నాయకులు తీర్మానం చేస్తే తరువాత కాంగ్రెసులోకి వచ్చిన చెన్నారెడ్డిగారు సమయం రాలేదు, తొందరలేదు అని చెబుతున్నారు. అందువల్లనే ఈ రోజు ఆర్థిక బడ్జెటు తయారుచేసేటప్పుడు ఎంతో ఇరుకులో వుంటున్నాము ప్రక్కన కోట్ల కొలదీ రూపాయలు కన్పిస్తాయి. రామకృష్ణ, చల్లపల్లి షుగర్స్‌లాంటి వారు విపరీతంగా ఉపయోగించు కొంటున్నారు. అన్నిటి మీద పెత్తనంవున్న మంత్రిగారికి మాత్రం వేలుపెట్టటానికి కూడా చోటుదొరకటం లేదు మాకు సమాధానం చెప్పటానికి వారి వాగ్ధాటిని ఉపయోగిస్తే లాభంలేదు ఉన్న యధార్థ విషయాలను గుర్తించి వాటి కనుకూలంగా తీసుకొనే చర్యల గురించి సూచించాలని ఆర్థిక మంత్రి గారిని కోరుతున్నాను. ఈ క్లిష్ట పరిస్థితుల నుండి బైట పడాలంటే ప్రభుత్వం ఇప్పుడు అవలంబిస్తున్న విధానాల్లో తీవ్రమైన మార్పులు తీసుకు రాక పోతే మనం చేయగల్గింది ఏమీ లేదు వచ్చే సంవత్సరం వనరులు ఎక్కువ వస్తాయను కోవటం పొరపాటు. విదేశ సహాయం మీద ఆధారపడకూడదు. స్వయం శక్తులు ఎక్కువ చేసుకోవాలని చెప్పారు. కాని అది ఆచరణలో వుండదు. తరువాత వాక్యంలోనే వ్యతిరేకమైన అర్థం వచ్చేమాట వుంటుంది. అది ఈ నాడు చెన్నారెడ్డిగారి పరిస్థితి. తరువాత మిసలేనియస్ లోన్స్ అండ్ ఎడ్వాన్సెస్ అనివుంది పోషల్‌వెల్‌పేరు డిపార్టుమెంటుకు బిల్డింగ్ సొసైటీల క్రింద కోట్లు 22 వున్నవి. 1965–66 లో రు 29 కోట్లు అయింది. 1965–66 రివైజ్డు ఎస్టిమేట్స్‌లో రు. 34 కోట్లు అయింది. 1966–67 లో 20 కోట్లు మాత్రమే ఇచ్చారు ఈ రోజు ఏ అవసరం వున్నదో, ఏ సహాయం చేస్తే దేశంలో కొద్దోగొప్పో అభివృద్ధి సాధించటానికి అవకాశం వున్నదో, వాటిలో తగ్గించటం జరుగుతున్నది. ఇలాంటి ప్రజల జీవితాలకు సంబంధించిన ముఖ్య items మీద విపరీతంగా కోతపడింది అంటే ప్రజలకు ఈ సంవత్సరం చేయబోయేది ఏమీలేదు అని—ఎన్నికలు రాబోతున్నాయి కనుక చెప్పటానికి వీలులేకుండా, మేముకూడా point out చేయటానికి వీలులేకుండా వుండటానికి

—సోషల్ వెల్ ఫేర్ క్రింద 30 లక్షలను నాలుగు కోట్ల 58 లక్షలుగా చూపారు అది ఎంతవరకు ఆచరణలో పెడతారో నాకూ తెలుసు, మీకూ తెలుసు గతంలో సోషల్ వెల్ ఫేర్‌కు ఖర్చు పెట్టిన అంకెలు చూస్తే కేటాయింపుకు, ఖర్చుకు సంబంధం వుండదు కేటాయింపు ఎంత ఎక్కువగా వుంటుందో ఖర్చు అంత తక్కువగా వుంటుంది Advance to cultivators లో వున్న కోతను చూస్తుంటే ఈ నాడు దేశంలో చేయబోతున్న అభివృద్ధి కార్యక్రమం ఏదీ లేదని తెలుస్తున్నది మంత్రిగారు తమ సమాధానంలో ఇవన్నీ అంగీకరించి నేనుకూడా ఇంతకంటే ఎక్కువగానే బాధ పడుతున్నాను కాని డబ్బు ఎక్కడ్నుంచి వస్తుంది అని అడుగుతారు బ్యాంకులను నేషనలైజు చేయకపోతే చిల్లిగవ్వంత పనికూడా చేయలేరని వారి దృష్టికి తీసుకు వస్తున్నాను ఈ రోజు capital outlay తగ్గించారని చెప్పారు రు 64 కోట్ల నుండి రు 40 కోట్లకు తగ్గించారు అన్నిటిలోనూ తగ్గింది ఎగ్రికల్చర్ క్రింద, ఇర్రిగేషన్ క్రింద, పవర్ క్రింద వీటన్నిటి క్రింద తగ్గాయి పవర్ క్రింద 36 కోట్ల నుండి రు 32 కోట్లకు తగ్గించారు 4వ ప్రణాళికలో electricity లో స్వయంపోషకం ఆవాలనుకొన్నాము ఇప్పుడే కోత వచ్చింది ఇంజనీర్లలో విపరీతమైన తెలివితేటలు గల వారున్నారు పంట వచ్చే సమయంలో electricity సప్లయి లేకపోతే పంటరాదు ఆలేరు నియోజక వర్గంలో 11 గ్రామాల్లో పంట రాబోతున్న సమయంలో cut చేశారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును అడిగితే నన్నేం చేయమంటారు అని అంటున్నారు జీతాలు తీసికోవటం తప్ప పంటపోతున్నదే అనే కామన్ సెన్స్ లేకుండా వున్నారు. పంట పోతుందనే బాధ వుంటే ఈ రకంగా మాట్లాడి ఉండేవారు కారు. మాడెప్యూటీ లీడర్ కమలాదేవిగారు ఇక్కడ ఆఫీసు చుట్టూ తిరిగితే orders పంపిస్తామని చెబుతున్నారు గ్రామాల్లో 30 పంతులు తగ్గించారు ఈ cut పంట రాబోయే సమయంలో ప్రవేశ పెడితే ఎంత నష్టం వస్తుందో ఆలోచించాలని కోరుతున్నాను. ఈ విధంగా చూస్తే అసలు నాల్గవ ప్రణాళిక అనేది వుంటుందా ? దానిలో ఒక్క వాక్యం అయినా—నాల్గవ ప్రణాళిక వుంటుంది అనే మాట మంత్రిగారి ఉపన్యాసంలో ఏ మూల వెతికినా కన్పించ లేదు

అలాంటప్పుడు నాల్గవ పంచవర్ష ప్రణాళికలో మొదటి సంవత్సరం అని ఎలా చెప్పగలరో నాకు అర్థం కావడంలేదు ప్రణాళికలో కార్యక్రమాలు ఒక సంవత్సరానికి, ఇంకో సంవత్సరం తగ్గించడం జరుగుతోంది ఈ ప్రణాళికలు అర్థంలేని ప్రణాళికలు అవుతున్నాయి ఈవిషయాన్ని మంత్రిగారు గుర్తించాలని కోరుతున్నాను 1965–66 లో plan outlay 103 కోట్ల రూపాయిలు. అదివరలో 125 కోట్ల రూపాయలకు అంచనా వేశారు ఇప్పుడు 79 కోట్ల రూపాయిలు తగ్గించారు. కేంద్ర ప్రభుత్వం 26 కోట్ల రూపాయలు ఇస్తారు, స్టేట్సు 29 కోట్లు సంపాదించుకోవాలని చెప్పారు ఈ సందర్భములో నేను మంత్రిగారి దృష్టికి ఒక విషయం తెస్తున్నాను ఇప్పుడు రు 11 కోట్ల 68 లక్షలు gap తీసుకు వచ్చారు ఇంకా N G O. లు ఉన్నారు వారి గురించి ఆలోచిస్తామని మంత్రిగారు అన్నారు బడ్జెట్టు సమావేశం అయ్యాక చెబుతారో, ఎప్పుడు చెబుతారో తెలియదు. కాని వారి ఉపన్యాసంలో "సానుభూతితో ఆలోచిస్తాము" అని అన్నారు ఈ సమస్య ఈరోజు వచ్చింది కాదు ప్రభుత్వం ముందు ఉన్న సమస్య ఇంటీరిమ్ కమిషన్ వేశారు వారు మైసూరు వెళ్లారు. విషయాలు పరిశీలించారు ఇంకా ఎన్ని రాష్ట్రాలు వెడతారో తెలియదు అక్కడ ఇక్కడ ఉన్న తేడాలు తెలుసుకొంటున్నారు. కాని రోజురోజుకు వారి పరిస్థితి అధ్వాన్నం అయిపోతున్నది. కనీసం వారికి

ఎన్ని కోట్లు కేటాయించ దలచుకొన్నారో చెప్పండి పోనీ కనీసం నాలుగున్నరకోట్లు కేటాయిస్తారా? అది ఎంతో చెబుతే దానిని బట్టి మొత్తం gap ఎంతో చెబుతాను

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —సమయం వచ్చినప్పుడు చెబుతాను వారి ఉపన్యాసంలో ఇంటర్‌ఫియరు అవడం అంత భావ్యం కాదు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —ఫరవాలేదు. నా time లో చెప్పడానికి allow చేస్తాను చెప్పండి—పోనీ అది నాలుగు కోట్ల ఏబది లక్షలు అని అనుకున్నా దాదాపు రు 16 కోట్ల రూపాయలు gap ఏర్పడుతున్నది దానిని ఏవిధముగా meet అవుతాము? రెవిన్యూ ఎస్టిమేట్లలో 1965–66లో 4 కోట్ల 33 లక్షలు మిగులు ఉంటే, ఇప్పుడు రు 10 కోట్ల వరకు పెరుగుతుందని అంచనా వేశారు ఇదివరకటి కంటే ఎక్కువ లెక్కలు వేశారు కారణం ఏమిటి? పన్నులు వేయ దలచినప్పుడు ఈ రకంగా చేస్తున్నారు ఎన్నికలు అయిన తర్వాత అప్పుడు వచ్చే ప్రభుత్వములో చెన్నారెడ్డిగారే ఆర్థికమంత్రిగా ఉంటే, ల్యాండు రెవిన్యూ పెంచుతూ బిల్లు ప్రవేశపెడతారని అంచనా వేసుకోవాలా? ఏదో విధముగా పన్నులు పెంచడానికి బిల్లు తీసుకొని వస్తారు లేకపోతే దీనిలో 11 కోట్ల రూపాయలను ఎందుకు అదనంగా తీసుకొన్నారు? 10 కోట్ల రూపాయిలు ఎక్కువగా, అదనంగా వస్తుందని డబాయించి చెప్పడంవల్ల లాభంలేదు ప్రజల దగ్గరనుంచి ఋణాలు అన్నారు కరువుతో బాధ పడుతున్న ప్రజలను ఋణాలు అడిగే దానికంటే శ్రీకృష్ణగారు చెప్పినట్లుగా కోయంబత్తూరు నుండి ఏదో ప్రవాహం వస్తోందట అటువంటిది ఏదైనా చూస్తే సరిపోతుందేమో ప్రజల దగ్గరనుంచి ఋణాలు వచ్చేటట్లు ఏమీ లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంటు కోరుతాము అంటున్నారు ఈ రు 11 కోట్ల 28 లక్షలు N.G.O. లకు యిచ్చే 4 కోట్ల 50 లక్షలు— అంత commit అవుతారు అనుకుంటే—మొత్తం ఈ రు 16 కోట్లను ఏ విధంగా పూడుస్తారు దీని గురించి వివరంగా చెప్పమని ఆర్థిక మంత్రిగారిని కోరుతున్నాను

ఇక estimates కు actuals కు చాల వ్యత్యాసం ఉంటోంది ఆర్థిక మంత్రిగారు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు, ఈ విషయంలో వారు చేసిన ప్రసంగాలను ఒకసారి దృష్టికి తెస్తున్నాను 1960–61లో total grant 225, 52, 84, 300 ఉంటే actual గా 210 కోట్ల చిల్లర ఖర్చు అయితే, సేవింగ్సు రు 14 కోట్ల చిల్లర ఉంది 1961-62లో సేవింగ్సు రు. 20 కోట్ల 91 లక్షలు, 1962–63 లో savings 9 కోట్ల 10 లక్షలు, 1963–64 లో రు 12 కోట్ల 52 లక్షలు, మొత్తం మీద ఎస్టిమేట్సు మనం ఎలాగ తయారు చేసుకొంటున్నామో తెలుస్తున్నది. ఖర్చులలో రు. 14 కోట్లు, రు 10 కోట్లు, రు. 12 కోట్లును ఖర్చు చేయలేక పోతున్నాము ఈ విషయం ఖచ్చితంగా తెలుస్తున్నది. ఇలా over estimates ఎందుకు చేస్తున్నారు? దాని వల్ల వచ్చే లాభం ఏమిటి? ఇది కేవలం పన్నులు పెంచడానికి లాండు రెవిన్యూ పెంచడానికి చూపిస్తున్న 20 కోట్ల gap తప్ప మరొకటికాదు అందుచేత ఈ రోజున మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నది ఒక విషయం ఎట్టి పరిస్థితులలోను ఎస్టిమేట్సు ఒక కోటి రెండు కోట్లకంటె ఎక్కువ ఉండకూడదు. 12, 14 కోట్ల వ్యత్యాసం ఉండడం బడ్జెటు వేయడం అనిపించుకోదు. It is not preparing a Budget. It is not taking the House into confidence and placing the Budget before the House.

ఇక Social Welfare Service ఉంది 1965–66 లో 8 కోట్ల 20 లక్షలు ఖర్చు పెడితే, ఈ నాడు రు 7 కోట్ల 31 లక్షలు ఖర్చు పెడుతున్నారు షెడ్యూలు కులాలు, వెనుక బడిన వర్గాలు వారి గురించి చూడండి లచ్చన్న గారిని కూడ ఈ విషయం వినమని కోరుతున్నాను ఎంత ఖర్చు పెట్టాలో ఈ బడ్జెట్టులో ప్రొవిజన్ లేదు ఎక్కువగా ఖర్చు పెడుతున్నట్లు ఎక్కడా లేదు ఏ ఒక్క సంవత్సరంలో కూడ గ్రాంటు కంటే ఎక్కువ ఖర్చు పెట్టినట్లు ఎక్కడాలేదు 1961–62 సంవత్సరంలో రు 89 లక్షల 75 వేలు provide చేస్తే రు 71 లక్షల 82 వేలు మాత్రం ఖర్చుపెట్టారు. 1962–63లో రు 68 లక్షలు 15 వేల provide చేస్తే 60 లక్షలు ఖర్చు పెట్టారు 1963–64లో రు 78 లక్షల 38 వేలకు 71 లక్షలు మాత్రం ఖర్చు పెట్టారు 1964-65లో రు 115 లక్షలు provide చేసి, రు 104 లక్షలు ఖర్చుపెట్టారు 1965-66 లో రు 143 లక్షలు provide చేస్తే 130 లక్షలు ఖర్చు పెట్టారు. దానిని బట్టి కేటాయింపులు, వెనుక బడిన వర్గాలకు సంబంధించినంత వరకు అమలు జరగడం లేదని ఋజువు అవుతున్నది దీనికి కారణం ఏమిటో ఆలోచించడం అవసరం ముఖ్యంగా కాంగ్రెస్ బెంచీలపై కూర్చున్న వెనుక బడిన, షెడ్యూలు జాతుల వర్గాలకి చెందిన ప్రతినిధులు, శ్రీ గున్నయ్య లాంటివారు ఈ విషయం బాగా ఆలోచించాలి Social welfare కొరకు కేటాయించిన మొత్తాలు, యింకొక డిపార్టుమెంటుకు ఖర్చు పెట్టడం జరుగుతోంది కాంగ్రెస్ బెంచీలపై హరిజన, షెడ్యూలు టిక్కట్లపై వచ్చి కూర్చున్న వారు ఎందుకు నోరు మెదపడంలేదో నాకు అర్థం కావడం లేదు ఇది ఒక సంవత్సరం జరిగింది కాదు వరుసగా, ప్రతి సంవత్సరం జరుగుతూ వస్తూనే ఉన్నది 1961–62 నుంచి జరుగుతున్నది ప్రతి సంవత్సరం బడ్జెట్టులో మేము చెబుతూనే ఉన్నాం ప్రతి ఆర్థిక మంత్రి ఏదో సమాధానం యిస్తునే ఉన్నారు కాని దానిని మాత్రం సవరించడం జరుగుటలేదు Scheduled Castes ను కొంత వరకు పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు అప్పగించారు వారికై జరుగుతున్న ఖర్చులు మాత్రం సున్నా దుర్వినియోగం తప్ప ఇంకేమీ జరగడం లేదు మాస్కీములు అని డిపార్టుమెంటుకు అప్పగించండి అని ఎంత చెప్పకొన్నా ఈ మంత్రివర్గం వినడం లేదు ఈ విషయం పున పరిశీలించాలని కోరుతున్నాను ఒక ఉదాహరణ చెబుతాను 1962 సంవత్సరానికి పూర్వం జగ్గయ్య పేటకు సంబంధించిన ఇండ్ల స్థలాల కేటాయింపు వచ్చింది ఒక గ్రామంలో ఇండ్ల స్థలాలు కేటాయింపుకు పంపిస్తే మూడు సంవత్సరాలు ఉంచుకొని జిల్లా పరిషత్తుకు పంపడం జరిగింది Social service వారు మాకు file రాలేదు అంటారు సమితి మా దగ్గర లేదు, జిల్లా పరిషత్తుకు పంపాము అంటుంది Director of Social Service ఆమోదించినా ఆ హరిజనులు ఇండ్ల స్థలాలు పొందలేక పోతున్నారు

ఈలాంటి ఘటనలు అనేకం వున్నాయి అందువల్ల యివి అన్నీ తొలగించవలసిన అవసరం యేర్పడుతున్నది అసలు ఈ Social Welfare Department లో డబ్బు ఖర్చు పెట్టె mechanism గురించి ఆలోచించవలసిన అవసరం యేర్పడింది. అందువల్ల, ఆలోచించి ఖర్చు పెట్టె తీరును చూచి, అలాంటి ఉద్యోగస్తుల మీద గాని, non-officials మీద గాని తగు చర్య తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను

అధ్యక్షా, తరువాత ఈ development and non-development expenditure వుంది ఈ development ఖర్చులో collection charges,

services, civil administration, famine వీటన్నింటికి సంబంధించినవి వున్నాయి మిగులు రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రం non-development మొత్తంలు చాలా తక్కువగా వున్నాయని అంగీకరిస్తున్నాము అంతేకాకుండా సంవత్సరం, సంవత్సరం non-development expenditure proportion మొత్తం మీద తగ్గుతున్నది దీంట్లో వుండే percentage capital తో పోల్చి చూసినప్పుడు సరియైన నిష్పత్తి వస్తుందని చెప్పారు అయితే దానిలో సంతోష పడడానికి వీలులేదని నేను ఆర్థిక మంత్రిగారికి చెబుతున్నాను ఎందుచేత నంటే ఈ non-development ఖర్చు విషయంలో కేరళ అనుభవం తీసుకోవాలని కోరుతున్నాను 1963–64 లో ఆంధ్రలో development expenditure 60 4 per cent, non-development expenditure 39 6 per cent whereas in Kerala development expenditure 68 9 per cent, non-development expenditure 31 3 per cent 1965–66 ఆంధ్రప్రదేశ్ లో development expenditure 64 8, non-development expenditure 35 2 Kerala లో development expenditure 70 6, non-development expenditure 29 4 వారు బాగా తగ్గించి వేస్తున్నట్లు కనిపిస్తున్నది మిగిలిన రాష్ట్రాల కంటె మన రాష్ట్రం చాలా మెరుగు అనే ఉద్దేశ్యంతో వుండక దానిని కూడా మార్చి ఆ నిష్పత్తిని ఎంత తగ్గించ డానికి వీలువుంటే అంత తగ్గించడానికి ప్రయత్నం చేయాలని నేను మంత్రిగార్కి మనవి చేస్తున్నాను అంతే కాకుండా ప్రతి అసెంబ్లీ సమావేశంలోను, ప్రతి ఉపన్యాసంలోను, ప్రశ్నోత్తరాల సందర్భంలోను ఈ విషయం తీసుకు వస్తున్నాను Arrears of revenue విషయంలో కోటానకోట్ల రూపాయలు arrears రూపంలోనే వుండి పోతున్నాయి ఈనాడు మొత్తం మీద 28–2–65కి చూచుకుంటే Land Revenue రు 7 కోట్ల, 24 లక్షలు వున్నాయి అదే 31–12–65 land revenue రు 4 కోట్ల 87 లక్షలు వున్నాయి. Forest విలో రు 41 లక్షలు, excise లో రు 3 కోట్ల 58 లక్షలువుంది అదే 31–12–64 కి రు. 3 కోట్ల 33 లక్షలు Sales Tax రు 4 కోట్ల, 30 లక్షలు Loans షయంలో రు. 6 కోట్ల చిల్లర 31–12–64 కి వుంది. తరువాత information మాకురాలేదు.

ఇక electricity గురించి చూడనక్కర లేదు Electricity Board కు పోయిన తరువాత ఈ arrears వసూలు చేయడం పూర్తిగా వదలివేయడం జరిగింది దానిమీద క్రిందటిసారి అసెంబ్లీ సమావేశంలో చర్చకు వచ్చింది Macherla Cement Factory మొద లైన వాటినుంచి 50 వేలపై చిలుకు arrears వసూలు కావలసి వుంది ఇటువంటి arrears bills యింకా వున్నాయి. ఇవి అన్నీ వారు వసూలు చేయడానికి యే చర్య తీసుకోలేదు. అంతే కాకుండా ఈ Board వాటిని వసూలు చేయడం కష్టం ఏ రూపంలో వాటిని వదిలించుకోవాలి అని చూస్తున్నది అంటే write off చేయాలనే ఆలోచన ఈ Board కు ఎక్కువగావుంది. అందువల్ల ఈ Electricity Board కు arrears కు సంబంధించినంత వరకు యే విధమైన హక్కులు లేకుండా చేయవలసిన అవసరంవుంది ఈ Electricity Board విషయం వచ్చినపుడు చాలా తీవ్రంగా ఆలోచించాలి, ఈ మధ్య నాదృష్టికి ఒక విషయం వచ్చింది

మద్రాసులో సీలేరు, కొత్తగూడెం, నాగార్జున సాగర్‌కు సంబంధించిన electrical equipment వస్తే కొన్ని నెలలు అక్కడ పడివుండడం వల్ల దాదాపు రూ 20 లక్షలు demurrage కట్టారని నాకు information వచ్చింది అది autonomous Board ఎందుకో నాకు తెలియదు దానికి election లో వోడిపోయిన మంత్రిగారు ఎందుకు అధ్యక్షులుగా వుండాలో నాకు అర్థంకాదు పోనీ దాని మీద శ్రద్ధ వహించి manage చేస్తున్నారా అంటే అదీలేదు ఈ Boards Corporations వాటిల్లో అనేక రకాలైన complaints వున్నాయి Efficiency యే మాత్రం ఎక్కడా కనుపించడం లేదు Boards, Corporation యేర్పాటు చేసిన తరువాత యేరకంగా అయినా మేలు జరుగుతోందని చెప్పగలరా ? ఏమీ లేదు దాని విషయం పునరాలోచించాలి పూర్వం దాని గురించి ఆలోచించారు ఒక నిర్ణయానికి వచ్చారు 4, 5 సంవత్సరాలు గడచి పోయాయి పనిలో అనేక రకాలైన అవకతవకలు వస్తున్నాయి తలకాయి పోటు వస్తున్నది కనుక దీనివిషయంలో మళ్లీ ఆలోచించాలనే మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను అధ్యక్షా, ఈ సందర్భంలోనే, యింతకన్నా అధ్వాన్నంగావున్న పరిస్థితులువున్న Mining Corporation అనేది ఒకటివుంది లక్కడ Managing Director వున్నారు అందరికి ఒక్క term extend చేస్తే ఈయనకు రెండు terms extend చేశారు ఇంకా ఎన్ని సార్లు extend చేస్తారో తెలియదు ఆయన గవర్నమెంటుకు ఒక లక్ష 18 వేల రూపాయల పైచిల్లుకు నష్టం చూపించి, దానిని అక్కడ వున్నటువంటి Contractor కు కట్టపెట్టడం జరిగింది అంతే కాకుండా ఆయన Development Corporation కు కూడా Managing Director. దానివల్ల కూడా నష్టం వస్తున్నది ఒక Cement Factory జగ్గయ్య పేటలో పెట్టబోతున్నారు * చాలా సంతోషం, దానికి స్థలం ఎక్కడ నిర్ణయించాలి లన్న సమస్య వచ్చి నపుడు ఎక్కడయితే రైతులు కష్టపడి Pump sets పెట్టుకుని వ్యవసాయం చేసు కుంటున్నారో, ఆ స్థలం పదునుగా బాగుందని, యే మాత్రం ఖర్చు లేకుండా వుంటుందని అంటున్నారు. అంతా experts కదా అని అనుకున్నారు. కొండలు పగలగొట్టాలంటే కొన్ని లక్షలు, కోట్లు రూపాయలు ఖర్చు అవుతుందట యేవేవో కల్లి బొల్లి కబుర్లను మంత్రిగారికి చెబుతారు మంత్రిగారు దూరంగా వుంటారు, ఎప్పుడూ నిద్రలేకుండా వుండడం మూలంగా ఒక మూల సంతకం వేస్తారు ఆ reply మాకు వస్తుంది. మంత్రిగారు నన్ను, విశ్వనాథంగారిని, గోపాలకృష్ణయ్య గారిని, వెంగళరావు గారిని పిలిచారు Meeting పెట్టారు దాంట్లో ఏమి తెలియ వచ్చిందంటే మిగిలిన Cement factories కు 4, 5 ఎకరాలకన్న factory యేర్పాటు చేయడానికి ఎక్కువ స్థలం అవసరం లేదన్నారు కాని ఈ factory కి 86 ఎకరాలు కావాలన్నారు మంత్రిగారు ఒప్పు కున్నారు చాలా బాగుంది అటువంటి శక్తి సామర్థ్యంగల Managing Director ప్రపంచంలో ఎక్కడా వుండరని ముఖ్య మంత్రి దగ్గరనుంచి వారికి ఒక certificate ఏమిటి ఈ విడ్డూరం ఈ విషయాలన్నీ బయటకు తెలియడంవల్ల నష్టం కలుగుతున్నదని, అందుచేత ఎవ్వరికి తెలియకుండా factory శంకుస్థాపనకు డేరాలు వేసి ప్రారంభం చేయడం తప్ప మరో మార్గం లేదని యిప్పడు ఆలోచిస్తున్నారు రైతులు electric pump sets పెట్టుకుని సాగుచేసుకుంటున్నా భూములు అన్నీ పోతున్నాయి వాటికి 200, లేక 300 కావాలంటే 1,000 తీసుకోమంటున్నారు మేము కష్టపడి పనిచేసుకుంటున్నాము అని వారు చెబుతూవుంటే, కూలీలుగా రండి 2 రూపాయలు

యిస్తా మంటున్నారు రైతులను అంతేగాదు యింకో ఉద్యోగి దేశభక్తిని గురించి ప్రభోదిస్తున్నాడు ఏమనంటే మనకు cement factory వస్తూవుంటే వద్దు అంటున్నారు. ఏమైనా దేశ భక్తి వున్నదా అన్నాడుట ఆ ఉద్యోగి నాలుగు ఎకరాలు కావాలంటే 86 ఎకరాలు వ్రాయడం దేశభక్తికి qualification అవుతుందా అని అడుగుతున్నాను ఈ రకంగా Officers లో దేశభక్తి ఎప్పటికప్పుడు ఎట్లా నిక్రృత రూపం దాలుస్తువుంటుందో యిది ఒక ఉదాహరణ మాత్రంగా నేను చెబుతున్నాను

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —అధ్యక్షా, area ఎక్కువగా వున్నందువల్ల నేను appreciate చేసినానని చెప్పిన మాట వారు మాటవరసకు అని వుంటారు. Meeting లో అది objectionable అని చెప్పిన మాట వారు మరచిపోయారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —వారు objectionable అని చెప్పినారు కాని అర్థం ఏమిటి అని నేను అడుగుతున్నాను వారు చెప్పింది అమలు జరుగుతున్నదా అని నేను అడుగు చున్నాను Is he able to implement what he said? He cannot do it as long as he is there He may take it from me రేపు వారు ఏమిచేస్తారు అని నేను అడుగుతున్నాను

అధ్యక్షా, ఈరకంగా ఈవ్యవహారాలు జరుగుతున్నాయి Sales tax ఇచ్చే రైతులు మామూలు రైతులుఅనుకుంటున్నారేమో ? 50 వేలు, 60 వేలు turn over వున్నవారు అనుకుంటున్నారేమో కాదు లక్షలకొలది Central Sales Tax, General Sales Tax, arrears ఇవ్వవలసి నటువంటివారిని చూస్తే చాలా ఆశ్చర్యం వేస్తుంది Burmah Shell వాళ్ల రు 6 లక్షల 52 వేలు మాత్రమే. వాళ్లను అడగడానికికూడా ఈ Sales tax ఉద్యోగస్తులకు దమ్ములులేవు Cement Marketing Company Ltd రు 4 లక్షల, 94 వేలు Heeramchand Puranchand అనే ఆయన రు 3 లక్షల 87 వేలు నిజామాబాదులో నార హనుములు రు 1 లక్ష 19 వేలు శివనారాయణ అనే ఆయన రు 2 లక్షల 13 వేలు బోడిసెట్టి పెద్దయ్య అండ్ సన్స్ రు 6 లక్షల 50 వేలు ఈరకంగా వారు పెద్ద పెద్ద మొత్తాలు ఎగవేస్తువుంటే మీరు వసూలు ఏమిచేస్తున్నారు ? నావద్ద list వుంది. మీవద్దకూడా list వుంటుంది. ఈమొత్తాలు ఫలానారోజు లోపున ఇవ్వకపోయినట్లయితే Defence of India Rules క్రింద arrest చేసి మిమ్ముల్ని చెంచెలగూడా జైలులో వేస్తామని ఒక ఉత్తరం పంపుతారా ? లేకపోతే ఎందువల్ల చేయరు ? వారిదగ్గర పన్నులు వసూలుచేయడానికి దమ్ములులేవు వారంతా వీరి దగ్గర మెహర్బానీలు పొందుతూ వుంటారు వారంతా advisory committees లో సభ్యులు. అటువంటివారు ఒక్క హైదరాబాదు నిజామాబాదులోనేకాదు, మొత్తం రాష్ట్రంఅంతా వున్నారు విశాఖపట్టణంనుంచి హైదరాబాదువరకు ఇటు నిజామాబాదువరకూ వాళ్ళు వున్నారు కృష్ణా జిల్లాలోకూడా వున్నారాప్రబుద్ధులు మరి వీరి మీద చర్యలు ఎందువల్ల తీసుకోరు ? మొదటి తడవగా ఇప్పుడే మీదృష్టి కి వచ్చిందా ? చెన్నారెడ్డిగారు ఆర్థికమంత్రిగావచ్చిన తరువాత రెండు తడవలు వారి దృష్టికి వచ్చింది ఇప్పటికే ఆ లిస్టు వారిదగ్గరేవుంది ధానిమీద మీరు తీసుకున్నచర్య ఏమిటి ?

నావిమర్శ ఉద్యోగులు ఏమీచేయలేదు అని కాదు, మీారు ఏమీా చేయకపోయారనే నావిమర్శ. ఒకప్రక్కన డబ్బులేదు, డబ్బులేదు అని ఏవో అంకెలు చూపిస్తారు మాకు పన్నులు మాత్రం అధికంగా వేస్తూవుంటారు కాని అటువంటివాళ్లమీాద చర్యలు మాత్రం తీసుకోరు ఫలానా తేదీలోపున వారిదగ్గర ఆ amount వసూలుచేయలేకపోతే నేను రాజీనామా ఇస్తాను అని మీారు చెప్పడమో, లేకపోతే వారిని తీసుకువచ్చి జైల్లో పడేస్తాము అని చెప్పటమో ఏవో ఒకటి concrete గా చెప్పకపోతే మాత్రం అది House ను గాని, ప్రజలనుగాని సంతృప్తి పరచదు లక్షలు లక్షలు ఇవ్వవలసిన వారి నందరినీ వదలివేసి పాతికవేలో, పదివేలో లేకపోతే వందలలో ఇవ్వవలసినవారినో హైదరాబాదు చుట్టూనూ, బెజవాడ చుట్టూను విపరీతంగా త్రిప్పుతూ వుంటారు దానికి నేను ఇంకొకటి చెప్తాను 50 వేలు టర్నోవరువున్నవారి నందరినీ తీసిపారేయండి అప్పుడు మీాకీ వసూళ్లు అన్నీ సక్రమంగానూ, తేలికగానూ జరుగుతాయి 50 వేలలోపు టర్నోవరు వున్నవాళ్లను చూసినట్లయితే కోటి రెండుకోట్ల కంటే ఎక్కువకాదు అంతకంటేకూడాతక్కువ వుంటుంది ఆ amount ను కూడా మనం realise చేయవచ్చు ఆర్థికమంత్రి అయిన తరువాత ఈ సేల్సుటాక్సు చట్టాన్ని ఏరకంగా మార్చాలి అని ఆలోచించేందుకు మీాకు టైముకాని, అవకాశంగాని దొరికిందా ? అసలు ఆలోచించారా ? ఆలోచిస్తే ఏమి సూచన చేశారు ? ఈ ఉపన్యాసంలోగాని, గతంలో వారిచ్చిన ఉపన్యాసాలలోగాని సేల్సుట్యాక్సు చట్టం అమలు జరగడంలో లోపాలువున్నాయి కనుక వీటిని మార్చటానికి ఏమైనా సూచనలు మీారు చేశారా అంటే లటువంటిది ఎక్కడా కనిపించడంలేదు కొన్ని కొన్ని రాష్ట్రాలలో వున్న డిఫెకుట్సును మార్పుచేసుకుంటున్నారు లోపాలను సరిదిద్ది వసూళ్లను కట్టుదిట్టం చేయడానికి మార్గాలు చూడాలి చిన్న ఉద్యోగులవల్ల లాభంలేకపోయినట్లయితే పెద్దపెద్దవాళ్లను, లంచాలు తీసికోనటువంటివాళ్లకు డైరెక్టు రిక్రూటుమెంటుద్వారా ఉద్యోగాలు ఇచ్చి అవి వసూలు చేయడానికి మనం కంకణం కట్టుకోవాలి అనే పట్టుదలగాని, దీక్షగాని ఈమంత్రివర్గానికి లేకపోవడం అతి శోచనీయ విషయమని నేను మీాదృష్టికి తెస్తున్నాను ఇందాక నేను చెప్పాను ఇప్పుడున్న మన ఆర్థిక విధానంలో తీవ్రమైన మార్పులు తీసుకురావాలి. మీారు చెప్పిన ఆశయాలను మీారు మన్నించేట్లయితే, సోషలిజం దిశగా పురోగమించాలని వారికి శరీరంలో అన్ని మూలలా వుండేట్లయితే, foreign aid కొరకు నష్టకరమైన షరతులకు లొంగి అప్పులు తెచ్చుకోకూడదనే దాన్ని మీారు అంగీకరిస్తున్నట్లయితే మీారు ఈనాడు అవలంబిస్తున్నటువంటి విధానాలలో radical changes తీసుకు రావలసిన అవసరంవుంది ఇందాక నేను చెప్పాను—బ్యాంకులు జాతీయం చేయాలని, అలా చేయడం చాలా అవసరమనీ మీాదృషికి తీసుకవచ్చాను మీారు సిద్ధాంతాలు అంగీకరిస్తారు ఆచరణలో మాత్రం పెట్టలేరు మీాకు తెలుసు అనేకమంది గుప్పెట్లో అక్కడ కేంద్రప్రభుత్వంవుంది ఆగుప్పెట వగలడం లేదు. అందువల్లనే ఈనాడు పరిస్థితి ఇలావుంది

ఇక లాండు రెవిన్యూ విషయంవుంది. అసలు ఆవిధానం ఏమిటి ? ఎక్కడవున్న భూమిమీాద నైనాసరే పన్నువేసేస్తే సరిపోతుందా? మొత్తం వున్నభూమి మీాద పన్నువేసినప్పటికే ఏ పదికోట్లో, 15 కోట్లో వస్తుంది ఇప్పుడు వున్నటువంటి అంకెల ప్రకారం 11 కోట్లకు వచ్చిందనుకోండి అయితే ఈభూమి మీాద వేసేపన్ను విధానం పూర్తిగా మార్చాల్సిన అవసరంవుంది పూర్వం హైదరాబాదు గవర్నమెంటులో చెన్నారెడ్డిగారు ఆర్థికమంత్రిగా వున్నారో లేదో కాని మొత్తంమీాద మంత్రిగా వున్నారు. అప్పుడు Agricultural Income Tax అని ఒకటి వుంటూ వుండేది.

ఇప్పుడు దాన్నితీసి వేరేశారు ఆంధ్రలో భూస్వాముల పెత్తనం చాలా ఎక్కువగా వుండడంవల్ల, జమీందార్లు మంత్రివర్గంలో వుండడం వల్ల మంత్రులను వాళ్లు తోలుబొమ్మలు లాగా ఆడిస్తూ వుండడంవల్ల ఆ Agricultural Income Tax పోయింది, దాన్ని వారు అంగీకరించలేదు Agricultural Income Tax వేయడానికి వీలు ఉన్నప్పటికీ మీరు ఎన్నో ఆటంకాలు చెబుతూ వుంటారు కాని Honest attempt, earnest attempt చేసినట్లయితే అది దుస్సాధ్యమైన విషయంకాదు బాగా ఆదాయం వచ్చేటటువంటివారు నూటికి ఎదిమందో, ఇరవైమందో వుంటారు వారికి లెక్కలు వ్రాయడం ఏమీ కష్టంకాదు చిన్నవాళ్లను వదలిపెట్టండి, నాకేమీ అభ్యంతరంలేదు ఆ విధముగా చిన్నవాళ్లను వదలిపెట్టి Agricultural Income Tax introduce చేసినట్లయితే కావలసినంత డబ్బు రావడానికి అవకాశంవుంది ఈనాడు వచ్చే Land Revenue కంటే Agricultural Income Tax ద్వారా ఎక్కువ మొత్తాన్ని రాబట్టడానికి అవకాశం వున్నదని మంత్రిగారిదృష్టికి తీసుకు వస్తున్నాను దీనిలో కూడా Graded Agricultural Income Tax పెట్టడానికి చాలా అవకాశంవుంది. కనుక ఆరకంగాకూడా పెట్టాలని సూచిస్తున్నాను అంతేకాకుండా ఇప్పుడు ద్రాక్షతోటలు చాలా వేస్తున్నారు వీటిమీదకూడా వచ్చే ఆదాయాన్నిబట్టి Agricultural Income Tax వేయడానికి వీలున్నది కనుక ఈ graded system of agricultural taxation అనే principle ను అమలు పెట్టాల్సిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను

ఇక పోతే ప్రొహిబిషను వుంది అసలీ ప్రొహిబిషను ఎందుకు ? హైదరాబాదులో అందరూ త్రాగవచ్చు, ఏమీ అభ్యంతరం వుండదు కాంగ్రెసు సిద్ధాంతం దానికి భంగం కాదు ఇక్కడ త్రాగడానికి అభ్యంతరం లేనప్పుడు బెజవాడలో మాత్రం ఎందుకు త్రాగకూడదు పోనీ ఈ ప్రొహిబిషను సక్రమంగా అమలు జరుగుతున్నదా ? ఇంటింటికి అమ్మవారిలా వెలసింది కాపుసారా అనేది. అది త్రాగి చాల మంది చనిపోతున్నారు ఈ ప్రొహిబిషను డిపార్టుమెంటు వున్నందువల్ల ఫలితం మాట ఎలావున్నా ఖర్చు మాత్రం ఎక్కువగా వుంటోంది, లంచాలు ఎక్కువగా వుంటున్నాయి ఈప్రొహిబిషను డిపార్టుమెంటును ఉపయోగించుకొని అనేకమంది ఘరానా పెద్దమనుష్యులు కూడా తయారవుతున్నారు మరో విచిత్రం ఏమిటంటే కల్లేమో కృష్ణా జిల్లాలో వుండే తాడి, ఈత చెట్లనుంచి గీయొచ్చు కాని అక్కడ మాత్రం త్రాగకూడదు అక్కడ త్రాగకుండా దాన్ని తీసుకవచ్చి మునగాల పరగణాలోనో, లేక పోతే హుజురునగర్ బోర్డరులోనో కూర్చోని త్రాగవచ్చు ఇది కాంగ్రెసు సిద్ధాంతం ఈప్రొహిబిషనువల్ల మనకు అన్ని నష్టాలే, ఖర్చు ఎక్కువ అవుతోంది; అవినీతి మితిమీరి పోతున్నది. దాన్ని పెట్టదలచుకుంటే ఖచ్చితంగా, ఒక regulated system ప్రకారం పెట్టాలి. అలా కానినాడు Prohibition scrap చేయాలి. Prohibition ను scrap చేయాలనేది కేవలం ఆదాయం రావడానికి మాత్రమే కాదు, ఈప్రొహిబిషనువల్ల అవినీతి, లంచగొండితనం గ్రామ గ్రామాలకు వ్యాపించి పోతున్నది, కనుక ఈ Department ను వెంటనే scrap చేయాలి. ఈ ప్రొహిబిషనుపోయి, త్రాగేవాళ్లకు ఎన్నో వసతులు వుండాల్సిన అవసరం కూడావుంది. అదిపోయినందువల్ల డబ్బుకొరత అసలు వుండదని చెప్పడానికికూడా వీలులేదు కొన్నాళ్లవరకూ ఈ కాపుసారాప్రభావం పోకుండా వుండవచ్చు దాన్ని పోగొట్టిననాడు కొంత ఆదాయంకూడా తప్పనిసరిగా వస్తుంది. అంతే

కాకుండా ఏ ఆదాయం అయితే ఈనాడు లంచగొండి ఉద్యోగులు పొందుతున్నారో ఆ ఆదాయం మాత్రం తప్పకుండా మిగులుతుంది మరి ఎందువల్ల ఆపని చెయిరు ? సిద్ధాంతం గురించి కావలసినంత మాట్లాడుకోవచ్చు అసలు ఏ సిద్ధాంతం వారు అమలు జరుపుతున్నారు ? గాంధిగారు చెప్పారు. వెయ్యిరూపాయిల కంటేనో లేక అయిదువందలకంటెనో ఎక్కువ జీతాలు తీసుకోకూడదని ఆ ప్రకారం జీతాలు తగ్గించారా ? చిన్నవారికి తగ్గిస్తారు , కలెక్టర్లకు పెంచుతారు ఇదీ ఈనాడు మీ విధానం. ఇది మీ సోషలిజానికి దారి , రహదారి మీరు కనుక ఈప్రొహిబిషనును ఎత్తి వేయకపోయినట్లయితే మనం ముందుకుపోవడానికి మనకు వనర్లు వుండవు నేను ముందే చెప్పినట్లు better collection జరగాలి Sales Tax, arrears, land revenue, excise ఇవన్నీ సక్రమంగా వసూలు చేయాలి collections అన్నపుడల్లా హరిజనులు బంజర్లు సాగుచేసుకునే దానిపై పెనాలిటీలు వసూలు చేయడానికి కరణాలు, తహసీల్దారులు వీరంతా బయలు దేరుతారుగాని, ఏ షుగరు ఫ్యాక్టరీ యజమానో Purchase Tax గనుక ఎగవేస్తే ఆయన దగ్గరకుపోయి అడగడానికి భయం వీళ్లను తీసుకుపోయి ఏ బోయిలరులోనైనా పడేస్తాడేమోననీ వీరందరికీ భయం, ఎంత పెద్దవాళ్లు అయినప్పటికీ ఖాతరు చేయకుండా వసూలు చేయాలి మీ పార్టీకి చెందిన వారైనా సరే, మీ ప్రక్కన మంత్రులుగా కూర్చున్న వాళ్ల దగ్గరైనాసరే వసూలుచేయాల్సిన అవసరంవుంది

మరోక విషయం చెప్పాల్సిన అవసరంకూడావుంది Emergency లో ఈ బడ్జెట్టు తయారు చేస్తున్నాం అంటున్నారు కాని Emergency ఈ నాడులేదు తాష్కెంటు ఒడంబడిక సక్రమంగా అమలు జరుగుతున్నట్లు కేంద్రప్రభుత్వం మంత్రులు statements యిస్తున్నారు చాలా సంతోషం పాకిస్తాన్‌కు మనకూ సన్నిహిత సంబంధాలూ, స్నేహపూరిత వాతావరణం ఏర్పడ్డం అనేది చాలా సంతోషంచ దగ్గ విషయం ఇప్పుడు ఈ Emergency పోయిందని మేము మాత్రమే కాదు, పెద్ద పెద్ద న్యాయివేత్తలు—Retired Chief Justice of the Supreme Court మొదలైన వారంతా కూడ చెబుతున్నారు. ఇందిరాగాంధిగారు కూడా ఈ విషయమమై పునరాలో చిస్తామని చెబుతున్నారు

*(Sri P Narayana Reddy in the Chair)*

గుజరాత్‌లో మార్క్సిస్టు కమ్యూనిస్టు అనే వారిని చాలామందిని విడుదల చేయడం జరిగింది మన రాష్ట్రంలోకూడా దాదాపు 300కు పైగా ఈ రోజు కూడా జైలులో డిటైన్ చేయబడివున్నారు ఈ నాడు ఎమర్జన్సీలేదు యుద్ధవాతావరణంలేదు వారు చెప్పిన పరిస్థితులుకూడా లేవు. వారిని జైలులో పెట్టడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంతప్ప మరొకటికాదు జైలులో పెట్టడం శుద్ధ పొరపాటు. అభివృద్ధిని ఆటంక పరుస్తుంది ఎవరికివున్న రాజకీయ అభిప్రాయాలు వారికి వుంటాయి మీ రాజకీయాలు మీరు చెప్పకొనవచ్చు మా రాజకీయాలను మేము చెప్పవచ్చు చివరకు ప్రజలకు నచ్చినవి ఆచరణలోకి వస్తాయి రాజకీయ అభిప్రాయాలకోసమని వారిని జైలులో పెట్టడంవలన ప్రజాస్వామ్యానికి ద్రోహం చేయడం తప్ప మరొకటికాదు కనుక వెంటనే అందరినీ విడుదల చేయవలసిన అవసరముంది. ఈ మధ్య డిటెన్యూల కుటుంబ అలవెన్సుల విషయంలో కొన్ని కేసులు నా దృష్టికి తీసుకొని రావడం జరిగింది వాటి సంగతి నాకు బాగా తెలుసు ఏ కారణంవల్లనో కొంతమందికి

కుటుంబ అలవెన్సులు యివ్వడంలేదు వారికి అస్తులులేవు వారి విషయంలో పునః పరిశీలన చేయవలసిన అవసరముందని మంత్రివర్గం దృష్టికి తీసుకొని వస్తున్నాను డిపెన్స్యాలను వెంటనే విడుదల చేయాలని మంత్రివర్గంను కోరుతున్నాను మంత్రిగారు భాషా సమస్య విషయంలో బిల్లు రాబోతున్నదని చెప్పారు శ్రీ గోపాలకృష్ణయ్య గారు శ్రద్ధతీసుకొని శ్రమతో బిల్లు ప్రవేశపెట్టారు పరిస్థితి సరిగా వున్నందువల్లనో మరెందువల్లనో దానిని ప్రభుత్వం అంగీకరించింది సెలెక్టు కమిటీకి పోయినది వెంటనే ప్రవేశ పెడతామన్నారు ఈ నెల27 వ తేదీన దానిని ప్రవేశపెడతామన్నారు మంత్రిగారు తమ ఉపన్యాసంలో భాషా సమస్యగురించి బ్రహ్మాండమయిన సూచనలు చేస్తారనీ ఆశించాము అలా జరుగలేదు ఒక ప్రయివేటు సంస్థవారు medium of instruction Telugu గా కాలేజీ పెడతామంటే, దానికి అభినందన తెలియజేసి, 50 వేల రూపాయలు గ్రాంటుగా యిస్తామని ఉదారంగా చెప్పారు తెలుగు రాష్ట్ర భాష వుండాలనీ, దానిని ఆచరణలోనికి రావాలనివుంటే ఆరకంగా చేసే వారు కాదు ప్రభుత్వోద్యోగాలలో తెలుగు చదువుకొన్న వారికి preference యిస్తామని ప్రకటిస్తే గాని ప్రతివారు చదవరు మంత్రుల, శాసనసభ్యుల, మరియు ధనవంతుల పిల్లలు అందరూ ఇంగ్లీషు మీడియం స్కూల్సులో చదువుతున్నారు లేనిచో I A S మొదలగు పరీక్షలలో ముందుకు రావడం సాధ్యపడనే అభిప్రాయం ప్రజలలో యేర్పడ్డది కవిత్వం వచ్చినవారికి భాష బాగా వచ్చిన వారికి ఉద్యోగాలలో preference యిస్తామనే హామీ యిస్తేగాని ఈ భాషా సమస్య పరిష్కారం లేదు ప్రభుత్వం ఆ విధంగా యెందుకుగాను చెప్పడంలేదో నాకు అర్థం కావడం లేదు యూనివర్సిటీలు పెట్టడానికి translation సిద్ధంగా వుండాలి Medical, Engineering మొదలగు Technical books ను translate చేయించాలి. అలా చేయించి నచ్చ చెప్పితే అది సాధ్యపడుతుంది అవసరమయితే ఒక శాసనం చేసి,policy matter క్రింద dictate చేయడానికి హక్కులున్నాయి ప్రభుత్వం తీసుకొన్నటువంటి steps గురించి బడ్జటులో స్పష్టంగా చెబితే దానిపై యెవరికీ నిస్పృహ కలగదు 1939 వ సంవత్సరంలో విశ్వనాథంగారు పార్లమెంటురీ సెక్రటరీగా వున్నటువంటి రోజులలో తూర్పుగోదావరి జిల్లాలో తెలుగులో వ్యవహారాలన్నీ జరపాలని అన్నారు ఈ రోజు వరకూ తూర్పు గోదావరి జిల్లాలోనే వుండిపోయిందిగాని పశ్చిమ గోదావరి జిల్లాకు రావడం జరుగలేదు జిల్లా పరిషత్తులలో వ్యవహారాలన్నీ తెలుగులో జరపాలని అన్నారు. ఈ రోజు పరిషత్తులలో పిటిషన్ తెలుగులో యిస్తే అంగీకరిస్తారా ? కేంద్రానికి సంబంధించిన వ్యవహారాలన్నీ యింగ్లీషులో వ్రాయవచ్చు. కాని రాష్ట్ర వ్యవహారాలన్న తెలుగులోనే జరగాలి. ప్రవేశ పెట్టబోయే బిల్లు తెలుగులోనే draft చేస్తారనే హామీ అయినా మనకు లేదు గజిట్ల విలువ అందరికీ తెలిసినదే అవి మాత్రం తెలుగులో రావు. అందులో ప్రజలకు సంబంధించిన ప్రకటనలు వస్తుంటాయి ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటనను మేమంతా హర్షించాము I.A.S ఉద్యోగస్తుల విషయంలో కోటా పద్ధతి వుండి తీరాలి అలా హామీ వుంటేనే గాని Regional Languages అభివృద్ధిలోకి రావు. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం చర్య తీసుకోవాలి. భాషాసమస్య విషయంలో ఒక కమిషన్‌ను వేయవలసివుంది. అందులో I.A.S. ఉద్యోగస్థులు మాత్రమే కాదు రెండు భాషలలో ప్రవేశం వున్న నారాయణరెడ్డి, దాశరథి, విశ్వనాథ సత్యనారాయణలాంటివారు చాలా మంది ఉన్నారు అలాంటి వారిని కమిషన్‌గావేసి రాష్ట్ర భాషను యే విధంగా అభివృద్ధి చేయాలనే పట్టుదలతో చూడవలనసి

అవుసరముంది దేనిని ఆధారంగా తీసుకొని Steel Plant వస్తుందని చెబుతున్నారు చెన్నారెడ్డి గారిని అడుగు తున్నాను Steel Minister గావున్న సంజీవరెడ్డి గారిని తీసివేశారు మరొక మంత్రి గారు దానిపై నిర్ణయం కాలేదని చెబుతున్నారు ఇలాంటి పరిస్థితులలో తప్పకుండా రాబోతున్నదని చెప్పే ధైర్యం, సాహసం ఎక్కడనుండి వచ్చినవో నాకు బోధపడడం లేదు సుబ్రమణ్యంగార్ Steel Minister గా వున్నప్పుడు Steel Plant విశాఖపట్నంలో పెట్టబోతున్నామనీ ప్రకటించిన తరువాత మరొక కమిటీవేసి అనుమానాస్పదానికి తీసుక రావలసిన అవుసరం యేమిటి ? హాస్పేటపేరు యెందుకుగాను తీసుకురావలసిన వచ్చింది తరువాత ఆంగ్లో—అమెరికన్—కన్‌సార్టియం కమిటీని వేయడం జరిగింది అది కూడా విశాఖపట్నం గురించి తీర్పు యివ్వడం జరిగింది ప్రపంచంలో అటువంటివి Coastal areas వుంటూ వుంటాయి కాని ఇండియాలో ఆ విధంగాలేదు ఆ విషయం కేంద్రప్రభుత్వం గుర్తించుకొని జాప్యం చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం యేమి చేస్తున్నదో తెలియదు బ్రహ్మానందరెడ్డిగారు ఢిల్లీవెళ్లి వస్తుంటారు అక్కడ యేమి జరుగుతున్నదో తెలియదు తెలుసుకొని House కు కూడా చెప్పరు అసలు వస్తుందో, రాదో తేల్చి చెప్ప వలసిన అవుసరముంది ఆర్థికమంత్రిగారు మనకు వస్తుంది అంతా నిద్ర పోండని అంటే — అదికూడా అక్కడే నిద్రపోతుంది ఆ కన్‌సార్టియమ్ ఇచ్చిన రిపోర్టులో మరొక ముఖ్యమైన విషయం చెప్పారు హాస్పేట మరి ఇతర ప్రాంతాలతో పోల్చి చూచినప్పుడు, లాండ్ విషయములో 10 కోట్ల రు తక్కువ వైజాగ్‌లో స్టీల్‌ప్లాంట్ పెడితే అవుతుందని, కాబట్టి స్టీల్‌ప్లాంట్‌కు వైజాగ్ అనువైన ప్రాంతమని చెప్పారు కాని, కేంద్ర ప్రభుత్వం ఈ రీజినల్ డిస్‌పారిటీస్ ఇదేరకంగా అభివృద్ధిచేయటానికి పూనుకొంటూందా, లేక పోగొట్టటానికి ఏదైనా చర్యలు తీసుకొంటుందా, అని అడుగుతున్నాను పోగొట్టటానికి ఏమి చేస్తారు ? ఆంధ్ర దేశానికి స్టీల్‌ప్లాంట్ రాకపోతే రాజీనామా చేస్తానని లోగడ సంజీవరెడ్డిగారు చెప్పారు కాని, అది ఇంతవరకు రాలేదు అది వస్తుందని అనుకోమంటారా ? రాదని అనుకోమంటారా ? వారు దాని విషయం ఏమీ తిరిగి మాట్లాడలేదు కాని ఆ విషయంలో ప్రజలలో అనుమానం చాలా ఎక్కువగా ఉంది లాల్‌బహదూర్‌శాస్త్రిగారు నిర్ణయం తీసుకోబోతున్నారని చెప్పారు వారితో మేము కూడా మాట్లాడాము అది కొంత ఆశాజనకంగా అగుపడింది దురదృష్టవశాత్తు ఆయన చనిపోయారు అది యావత్ భారతదేశానికి ఎంతో బాధాకరమైన విషయము, శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానమంత్రిగా వచ్చిన తర్వాత, స్టీల్ మంత్రి మారిపోయిన తర్వాత పరిస్థితి ఏమిటి ? అసలు అది వస్తుందా ? రాదా ? సంజీవరెడ్డిగారు రాజీనామా ఇవ్వక పూర్వమే ఆయనకు ఆ పోర్టిఫోలియోనుండి ఉద్వాసన చెప్పటం జరిగింది స్టీల్‌మంత్రిగా రాజీనామా ఇచ్చే అవకాశం సంజీవరెడ్డిగారికిలేదు స్టీల్‌ఫ్యాక్టరీ రావటమన్నది ఆంధ్రదేశానికి జీవన్మరణ సమస్యగా ఉంది దాని విషయంలో మనం ఉదాసీనభావంతో ఉంటే ప్రయోజనం లేదు మనం తీవ్రంగా ఆందోళన చేయవలసిన అవసరం ఉంది. దానికి సంబంధించిన మంత్రిగారితో మన చీఫ్ మినిస్టర్‌గారు సంప్రదించి యదార్థ విషయాలతో కూడుకొన్న, కేటగారికల్ స్టేట్‌మెంట్ చేయవలసి ఉన్నది సుబ్రహ్మణ్యంగారు ఎనవున్సు చేసిన తర్వాత మళ్లి కమిటీ ఎందువల్ల ఏర్పాటు చేయవలసి వచ్చింది ? ఎవరు పట్టుపట్టటంవల్ల ఈ కమిటీ వేశారు. మీరు కోరారా ? సంజీవరెడ్డిగారు కోరారా ? లేక, మైసూరు ప్రభుత్వం కోరిందా ? సెంట్రల్ గవర్నమెంట్ ఎందుకు వేసింది ? ఏ పరిస్థితిలో వేసింది ? అన్ని విషయం మీరు మాదృష్టికి తేవలసిన అవసరం ఉంది సుబ్బారెడ్డిగారికి,

గోదావరి బారేజు, రైల్ కమ్‌రోడ్ బ్రిడ్జి అవసరం, ప్రాముఖ్యత బాగా తెలుసు. వారు అక్కడకు వెడతామన్నప్పుడల్లా రైతులంతా డబ్బు ఇస్తామన్నారు, వారు కడతామన్నారు కాని బడ్జెటులో దానిని గురించి ఏమీ ప్రసక్తిలేదు దానిని గురించి కేటగారికల్‌గా చెప్పవలసి ఉంది.

ఈనాడు అందరం ఆందోళన పడిన విషయం ఫామిన్ పరిస్థితి ఈనాడు కరువు పరిస్థితి ఎంతో తీవ్రంగా ఉంది కరువు పరిస్థితి ఎదుర్కొనటానికి ఎంతో బలమైన శక్తి సామర్థ్యములు ఉన్నటువంటి సుబ్బారెడ్డిగారిని వ్యవసాయమంత్రిగా వేయటం జరిగింది కాని వారు కరువు పరిస్థితులను ఎదుర్కొనడం లేదు వారు ఆ ప్రాంతమంతా తిరిగి వస్తున్నారు అనంతపురం జిల్లాలో కరువు తాండవిస్తున్నదని అక్కడకు పోయిన ప్రతివారికి గోచరిస్తుంది పశువులు అమ్ముకోవటం ఇళ్లలో ఒక గింజకూడలేని పరిస్థితి, 25 ఎకరాలు ఉన్న రైతుకూడ అన్ని బాధలకు గురికావటం—ఆ పరిస్థితులు ఎంత అధ్వాన్నంగా ఉన్నవో అందరికీ తెలుసును ఈకరువు కాటకాలకు సంబంధించి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకుకాని మన రాష్ట్రప్రభుత్వానికిగాని ఏమైన పాలసీ ఉన్నదా ? ప్రతి మూడు సంవత్సరాలకు కాకపోయినా, కనీసం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఒక సంవత్సరం పాటు కరువువచ్చి, 5 కోట్ల రు లు నష్టపరుస్తున్నవి కరువు వచ్చినప్పుడు, దాహం అయినప్పుడు మంచినీటిబావి ఎట్లా త్రవ్వకోవాలి అని సుబ్బారెడ్డిగారు ఆలోచిస్తారుగాని, కరువు రాభోతున్నది, ఏమి చర్యలు తీసుకోవాలి అని వారు ముందుగానే ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఫామిన్ నివారణకోసం ఏమైనా పథకం సూచించారా ? అనంతపురం జిలాలో ఫామిన్ నివారణకు ప్లానింగ్‌లో ఇంతడబ్బు కేటాయించామని చెప్పగలరా ? రాయలసీమకు చెందిన సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చారు, పోయారు కాని అక్కడ కరువు మాత్రం కదలక అట్లాగే ఉంది కేంద్రప్రభుత్వానికి ఈ ఫామిన్ విషయంలో ఏదైనా పాలసీ ఉన్నట్లయితే ఎందువల్ల అమలు జరపటంలేదు ఈ ఫామిన్ నివారణకోసం కేంద్రం 75 లక్షల రు. గ్రాంట్ ఇస్తున్నది. రెండవ ఫైనాన్స్ కమీషన్ ఏర్పాటుచేసినప్పుడు—అంతకుముందు పది సంవత్సరాలనుండి లెక్కలు చూస్తే 75 లక్షల రు లు ఫామిన్ నివారణకు ఖర్చుచేశారట ఆ 75 లక్షల రు లే ఈనాటికి కూడ గ్రాంట్‌క్రింద ఇస్తున్నారంటే ఏమిటి ? కరువు కాటకాలవల్ల, కొన్ని కోట్ల రు లు రాష్ట్రం నష్టపడి నప్పటికి, కరువు కాటకాలనుండి ప్రజానీకాన్ని కక్షించటానికి ఇన్నికోట్ల రు లు ఖర్చుపెడుతున్నప్పటికీ దానికి మనకు ఇస్తున్నటువంటి డబ్బు 75 లక్షల రు లు మాత్రమే మీరు ఫైనాన్స్ కమీషన్‌కు ఇచ్చిన మెమోరాండంలో "కరువు కాటకాలవల్ల మేము ఇన్ని కోట్ల రు.లు నష్టపోయాము, కరువు కాటకాల నివారణకు ఇన్ని కోట్ల రు లు మేము ఖర్చు పెడుతున్నాము, మాకు దీనిలో రావలసిన వాటా పెంచారా అని మీరు అడిగారా ? ఏదో ఒకటి రెండు రాష్ట్రాలకు కోటి 50 లక్షల రు.లు రెండుకోట్ల రు లు ప్లానింగ్ కమీషన్ సూచించింది ఆంధ్రరాష్ట్రానికి ఈ ప్లానింగ్ కమీషన్ ఈవిధముగా ఎందుకు సూచించలేదు ? ఈ 75 లక్షల రు లు చాలదు, ప్లానులోనే ఇంకా కొంత కేటాయించాలని మన ప్రభుత్వం ఎందువల్ల కోరలేదు ? కేంద్రప్రభుత్వం 22 కోట్ల రు.లు ఖర్చుపెట్టభోతున్నదట ఎక్కడ ఖర్చు పెడుతుందో ఎవరికి తెలియదు అనంతపురం జిల్లాలాంటి అత్యధికంగా కరువుకాటకాలకు గురవుతున్న ప్రాంతాలలో ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొంటేగాని, ఆ ప్రాంతాలు కరువు కాటకాలనుండి బయటపడలేవు అందుకు మన ప్రభుత్వం ఏమిచర్య తీసుకొంది ? బడ్జెట్ ఉపన్యాసములో క్షామ పరిస్థితులు అని ఒక వాక్యం చెప్పారుగాని అందుకు ఫలానా చర్యలు తీసుకోభోతున్నామని దానిలో ఎక్కడా చెప్పకపోవటం చాలా శోచనీయమైన విషయం. ఎందువల్ల

జరిగిందో అర్థం కావటంలేదు క్రిందటి తడవ మనం ప్లానింగ్ గురించి చర్చించినప్పుడు ఒక నోట్ పెట్టారు దానిని మొత్తం పరిశీలనచేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు 8 కోట్ల రు లు కావలసి వస్తుందని చెప్పారుట. కనుక దానిలో ఉన్న స్కీములన్నీ మామూలు ప్లాను ప్రకారం చేయమని ఇండియా గవర్నమెంట్ చెప్పారట. ఎక్కడో నవాబులులాగా కూర్చుని పరిపాలన చేస్తున్నటువంటి గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారికి తోచక పోవచ్చును కాని ఇక్కడ కొంత కాలంకాకపోతే కొంతకాలమైన ప్రజలమధ్యన తిరుగుతున్నటువంటి మీకు అయినా తోచలేదా ఈ అసందర్భమైన ప్రసలాపాలు. దీనివల్ల ఎంత నష్టం వస్తున్నదో మీరు ఆలోచించలేదా ? "కుడ్ నాట్ సెక్యూర్ ఎడిషనల్ ఫైనాన్స్" అని వారు చెప్పారు కరువు కాటకాల నివారణకు కేంద్రం ఎడిషనల్ ఫైనాన్సెస్ ఏమీ ఇవ్వరట కాని ఆంధ్రరాష్ట్రంనుండి బియ్యం తరలించుకుపోవటానికి అన్ని హక్కులు వారికి ఉన్నవి కనీసం మూడు సంవత్సరాలకు ఒక తడవ కరువు కాటకాలకు గురిఅవుతున్న ప్రాంతాలను రక్షించుకోటానికి మాకు 10 కోట్ల రు లు అప్పు ఇవ్వండి అని చెప్పిందుకు, ఆడబ్బు కేంద్రంనుండి తెచ్చుకొనేందుకు మన ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వంమీద అధికారంగాని, హక్కుగాని లేకపోతే ఇక ఈ సంబంధం ఏమిటో నాకు అర్థంకాకుండా ఉంది గుంతకల్ కెనాల్‌కు కావలసినది ఒక కోటి 50 లక్షల రు లు అది వేస్తే దాదాపు 65 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది అంతేగాక, అక్కడ ఉన్నవారికి పని దొరుకుతుంది ఆర్థిక మంత్రిగారి ఉపన్యాసంలో కరువు నివారణ పథకాల గురించి ఉంటుందని ఆశించాము కాని అది వారి ఉపన్యాసములో కరువైపోయింది "ఒపెన్‌వెల్స్ ఫర్ ఇరిగేషన్‌టు యుటిలైజు సబుసాయిల్‌వాటర్" అని ఒక ప్రపోజల్‌ఉంది అంటే ఇప్పుడు కొన్ని చెరువులు పైన కడుతున్నారు అనంతపురంజిల్లాలో సబుసాయిల్ వాటర్‌ఉంది. దానికొరకు విశేషంగా కృషిచేస్తే ఇరిగేషన్ పర్పసెస్‌కు అవకాశం ఆస్కారం ఉంది అది చేయాలని ఆ స్టేట్‌మెంట్‌లోనే సూచించారు దానిని గురించి కూడ మన ఆర్థికమంత్రిగారి ఉపన్యాసంలోగాని, మన బడ్జెటులోగాని ఏమీ పేర్కొనక పోవటం చాలా దురదృష్టకరమైన విషయము వారు చెప్పింది ఏమిటంటే, సింకింగ్ ఆఫ్ వెల్స్‌కు గాని, ఎలక్ట్రికల్ పంప్‌సెట్స్ సప్లయి చేయటానికిగాని, ఇరిగేషన్ ప్రొవిజన్‌కుగాని—వీటన్నింటికి కోటి 67 లక్షల రు లు కావాలని సూచించారు ఇంతవరకు అదిమాత్రం జరగలేదు అనంతపురం జిల్లాకు 22 లక్షలు, మిగిలిన జిల్లాలకు 14 లక్షలు ఈవిధముగా ఇచ్చినట్లు తెలుస్తున్నది గుంతకల్ కెనాల్‌కు 50 లక్షల రు లు ఇస్తే, అది ఎర్త్‌వర్క్‌కు సరిపోతుంది. వెంటనే ప్రారంభిస్తే గుంతకల్ కెనాల్ ఉపయోగపడుతుంది. అక్కడి ప్రజలకు పని కల్పించినట్లు అవుతుంది దానికి ఎందువల్ల చర్యలు తీసుకోవటంలేదో అర్థం కాకుండా ఉంది దానికి ఇప్పుడు మూడు లక్షల రు లు ప్రొవైడ్ చేస్తున్నారు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —కాదు, పది లక్షలు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —పోనీ పది లక్షలన్నది అంగీకరిద్దాము. అయితే ఆ పది లక్షల రు.లతో ఏమి అవుతుంది కనీసం ఎర్త్‌వర్క్‌కే కేవలం 50 లక్షల రు లు కావలసి ఉంటుంది. బడ్జెటులో అందుకు 50 లక్షల రు లు ప్రొవైడ్ చేశామని ఎందువల్ల చెప్పరు ? బడ్జెటులో మీరు ఖర్చుపెట్టేదానికి ప్రొవిజన్ ఉండదు. ప్రొవిజన్ చూపించిన దానిని ఖర్చుపెట్టరు. ఇది మీ ప్రాక్టీసు అయినది తుంగభద్ర హైలెవెల్ కెనాల్ సెకండ్ స్టేజు త్వరగా పూర్తిచేయవలసిన అవసరం ఉంది.

కడప జిల్లాకు గండికోట ప్రాజెక్టుకూడ దీనిలో ఒక భాగమే ఈ రెండూ చేసినట్లయితే, కడప, అనంతపురం జిల్లాలు రెండూ ఈకరువు రాక్షసినుండి బయట పడటానికి వీలు ఉంటుంది దానిని గురించి తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అక్కడ ఆహార పదార్థాల పరిస్థితి ఎట్లా ఉంది ? అక్కడ ఫిర్కా తాలుకా హెడ్‌క్వార్టర్స్‌లో ఒక షాప్ పెడతారు. అక్కడ బియ్యం ఉండవు, జొన్నలు ఉండవు ఉంటే, సరైన ధరలకు అమ్మరు ముఖ్యమంత్రిగారు మనకు ఒక వాగ్దానం చేశారు అన్ని పార్టీలవారితో కలిసినటువంటి ఆహార కమిటీలు పెడతామన్నారు ఎందువల్ల పెట్టరు ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —పెడతాము

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, —ఇక ఎప్పుడు పెడతారండి ? మనుషులు చచ్చిపోయిన తర్వాత, కరువు పోయిన తర్వాత పెడతారా ? రేపు పెడతాం అని గోడమీద వ్రాస్తే ఏమి ప్రయోజనం? అఖిలపక్ష ఆహారకమిటీలు పెట్టవలసిన అవసరం ఉంది ఈ పనులు కాంట్రాక్టర్స్‌కు ఇస్తున్నారు దానిలో మీరు పెట్టే డబ్బులో మూడ వవంతు కాంట్రాక్టర్స్ తినేస్తున్నారని మీాకూ తెలుసు. అదే మీా అనుభవముకూడ. కంట్రాక్టర్స్ అంతా మీా బంధువులు స్నేహితులు అటువంటప్పుడు తిరిగి ఇది కూడ కంట్రాక్టర్స్‌కు ఇస్తే ఇక జరిగేది ఏమి ఉంటుంది ? అక్కడ ఫుడ్ కమిటీలుపెట్టి ఆ పని వారికి అప్పగించినట్లయితే వారు సక్రమంగా మేనేజ చేస్తారు అందుకు కొంతడబ్బు ఎక్కువ అయినాసరే, ఆ ఎక్కువ అయిన డబ్బు కూడ అక్కడఉన్న ప్రజానీకానికి పోతుంది వారు బ్రతకటానికి అవకాశం కలిగించాలి కనీసం ఫామిన్ బాధిత ప్రాంతములలో అయినా ఈ కాంట్రాక్ట్ పద్ధతికి స్వస్తి చెప్పవలసిన అవసరం ఉంది ఎగ్రికల్చర్ లేబర్ విషయంలో మంత్రిగారిదృష్టికి ఒక విషయం తేవలసి ఉంది దేశరక్షణకోసం యుద్ధానికిపోయి సాహసంతో దేశాన్ని రక్షించిన జవానులకు తప్పకుండా భూములు ఇవ్వవలసినదే కాని వారికి పది, పన్నెండు సంవత్సరాలనుండి సాగుచేసుకొంటున్న వ్యవసాయ కూలీల భూములు ఇవ్వటం ఏమి న్యాయమని అడుగుతున్నాను ఇదివరకు నుండి సాగుచేస్తున్నవారిని వెళ్లగొట్టవలసిన అవసరం ఏమి ఉంది ? కొన్ని లక్షల ఎకరాల బంజరుభూమి ఉంది. పెద్దపెద్ద భూస్వాముల ఆదీనంలో వున్న బంజరుభూములు అనేకం ఉన్నవి ఒక కృష్ణాజిల్లాలోనే లంకభూముల మూడువేల ఎకరాలు ఉన్నది మీాకు మెమోరాండం ఇచ్చాము కొన్ని నెలలు అయినా దానిమీాద మీారు ఏమీాచర్యలు తీసుకోలేదు ఆ లంకలు ఎవరిక్రింద ఉన్నవి ఎస్టేట్స్ ఎబాలిషన్ యాక్టుక్రింద అక్కడ ఉన్న ఎస్టేట్‌దార్లకు, చల్లపల్లి రాజాగారికి 300 ఎకరాలుకు పట్టా ఇచ్చారు. మిగిలిన మూడువేల ఎకరాల లంకభూములు ఎవరిపేర బి ఫారమ్ పెట్టారో ఆలోచించండి. దీని విషయంలో రెవిన్యూ మంత్రిగారికి ఏమీా బాధ్యతలేదా ? మూడువేల ఎకరాల లంకభూములు తీసుకొనిపోయి ఆంధ్రదేశంలో ఒక పెద్ద భూస్వామికి పట్టాలు బి ఫారమ్ బుక్ చేస్తుంటే రెవిన్యూ మంత్రిగారు ఎట్లా చూస్తూ ఊరుకొన్నారు ? ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చిన తర్వాత, వారుకూడ చేతులు కట్టుకొని ఎట్లా కూర్చున్నారు ? ఎకరానికి 20 రు ల చొప్పున కట్టి, మూడువేల ఎకరాలలో చెరకు వ్యాపార పంటలు పండించుకొని లక్షల రు.లు లాభాలు తీసుకొంటుంటే ఆ భూములు ముట్టుకోవటానికి ప్రభుత్వానికి దమ్ములులేవు ఎందువల్ల ? ఆయన మీా కేబినెట్‌లో మంత్రి గనుక, రెవిన్యూమంత్రి, ముఖ్యమంత్రి మెదలకుండా ఊరుకొని మంత్రివర్గం చేతులు ముడుచుకొనిఊరుకొంటే ప్రజలంతా మిమ్మల్నిఅనుమానిస్తే అందులో తప్పు ఉన్నదా అని అడుగుతున్నాను. ఆయనతో మీా కెవరికి సంబంధం

లేకపోతే ఎందువల్ల మెదలకుండా ఊరుకొంటున్నారు ? లంకలు కొత్తకొత్తవి వస్తూ ఉంటాయి అవి 1500 ఎకరాలు అవన్నీ ప్రభుత్వ ఆదీనంలో ఉండాలని 55 లో ట్రిబ్యునల్ డిసైడ్ చేసింది మీకు చేతగాకపోతే, ఈ అధికారం మరి ఎవరికైనా అప్పచెప్పండి 4 వేల ఎకరాలు ఒక పెద్ద భూస్వామికి మీరు తీసుకుపోయి ఇస్తున్నారంటే చాలా ఘోరమైన విషయము ఆయన సన్నిహితుడు కావచ్చును మంత్రివర్గ సభ్యులలో ఒకరు కావచ్చును దానియొక్క అర్థం ఏమవుతుందని అడుగుతున్నాను ఆ విషయంలో ముఖ్యమంత్రిగారికి అక్కడ ఉన్న వ్యవసాయ కార్మికులు అనేకమంది మెమోరాండాలు ఇచ్చారు మంచి భూమి దేశంకోసం ప్రాణాలు అర్పించటానికి సిద్ధంగా ఉన్న జవాన్లకు ఇవ్వండి, ప్రభుత్వ భూమి ఇవ్వండి కాని ఆ భూములు ఇవ్వకుండా ఎవరో ఒకటిన్నర ఎకరాలు సాగుచేసుకొంటున్నవారిని భూములు నుండి పోలీసు సహాయంతో వెళ్లగొట్టి ఇవ్వటం అన్నది న్యాయం కాదు నెల్లూరు జిల్లాలో వ్యవసాయకూలీలను, ఆ చెరువును ఖాళీ చేయించటానికి తీవ్రమైన నిర్బంధం ప్రయోగించారు ఈ విషయంలో తిరిగి ఆలోచించవలసిన అవసరం ఉంది అ జి ఒ రద్దు చేయవలసిన అవసరం ఉంది వ్యవసాయ కూలీల అదీనంలో ఉన్న భూమి ఎవ్వరికైనా ఇవ్వటం చాలా పొరపాటు వందల ఎకరాలు ఉన్న భూస్వాములు ఉన్నారు వారు చేసుకోగా మిగిలిన భూమిని పంచటానికి ప్రభుత్వం పూనుకోవాలి గవర్నమెంట్ భూములు భూస్వాముల క్రింద ఉన్నవి చాలా ఉన్నవి జగ్గయ్యపేటలో గవర్నమెంట్ భూమి ఎంతో ఉండగా, అక్కడ ఆఫీసు బిల్డింగ్ కట్టటానికి రైతులయొక్క భూమి తీసుకొని అతడిని భూమినుండి వెళ్లగొట్టటానికి తయారైనారు బంజరు భూముల విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం భూస్వాములకు ఉపయోగపడే విధంగా ఉంది ఈవిధానం పూర్తిగా మారవలసిన అవసరం ఉంది హవుస్ సైట్స్ విషయంలో సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో ఉన్న ఎలాట్మెంట్ పూర్తిగా ఖర్చుపెట్టటంలేదు ఈ విషయంలో పెయిలు అవుతున్న మంత్రిని అదేవిధంగా ఆట్టే పెట్టటం ఏమి న్యాయమో అర్థం కావటంలేదు ఎంప్లాయిమెంట్ పరిస్థితి చాలా మెరుగ్గా ఉందని చెబుతూ మంత్రిగారు అందుకు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు అందుకు నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. వారు ప్రభుత్వం ప్రకటించిన లెక్కలు చెప్పారా ? ఎలక్ట్రిసిటీ పవర్ కట్‌చేసినప్పుడు అందువల్ల పరిశ్రమలు పనిచేయనప్పుడు కార్మికులను ఉద్యోగంనుండి తొలగించటమన్నది ఇక్కడ హైదరాబాదులోనే కళ్లముందే జరుగుతుంటే అది తెలుసుకొంటూ కూడ ఎంప్లాయి మెంట్ పరిస్థితి కొంత మెరుగ్గా ఉందని ఎలా వ్రాశారు. ? ఎవరిని నమ్మించడానికి వారు నమ్మే వ్రాశారా ? నమ్మకుండా వ్రాశారా ? ఎవరైనా వ్రాస్తే చదివారా ? Leave registers లో ఉన్నటువంటి position ఏమిటి ? 1960-61 లో 1,02,382, 1961-62 లో 1,05,844 1962-63 లో 1,20,865 1963-64 లో 1,32,070, 1965-66 లో 1,43,306 ఈ రకంగా figures ఉన్నాయి. what does it indicate? Employment position is not good It is rather bad అందువల్ల considerable improvement in the employment situation అని వ్రాయడం చాల ఆశ్చర్యంగా ఉన్నది. public sector లో కొంత improve అయింది Public Sector లో 4% Central Government లో 7% State Government లో 4% quasi government లో 2.2% కాని వీటన్నిటిని compensate చేస్తూ local bodies లో 5.6%

పడిపోయింది ఆ రకంగా చూచుకున్నప్పటికైనా ప్రభుత్వం ఇచ్చినటువంటి లెక్కలు చెప్ప ఇప్పుడు ముఖ్యంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనిపూర్తి కావస్తున్నది చాల సంతోషించదగ్గ విషయం అతి త్వరగా అక్కడ work సాగుతున్నది అయినప్పుడు దానిలో ఉన్నటువంటి employment position ఏమి అవుతుంది, ఏమి చేయాలి, ఇవన్నీ ముందుగా ఆలోచించి schemes తయారు చేసుకోడానికి వారుగా చాల బ్రహ్మాండంగా ఉన్నదని సంతృప్తి వెల్లడిచేయడం ఏవిధంగాను సవ్యంగా లేదని మాత్రం నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను ఈమధ్య employment position గురించి మంత్రిగారి దృషి కి తీసుకు వచ్చాను Jai Engineering Company ఉన్నది

January 12 వ తేదీ శాస్త్రిగారి mourning day గా ప్రకటించారు అందరూ సెలవిచ్చారు అందరూకూడ వీధులలోకి వచ్చేశారు కాని అక్కడ ఉన్నటువంటి management ఆరోజున సెలవివ్వలేదు వాళ్ళు ఎలాంటి management అంటే పాకిస్తాన్‌కు 30 లక్షల రూపాయలు యుద్ధ fund సహాయం చేశారు మనవారు కూడ ఒక లక్ష రూపాయలు చాల ఉదారంగా ఇచ్చారు మన మంత్రిగారు సంతృప్తి పడ్డారు. కాని 12వ తారీఖున వాళ్ళు బైటకు వచ్చి నందులకు 8 రోజులు జీతం కోసేస్తాము అని notice ప్రకటించారు. లోపలకు పోతుంటే గలాట జరిగింది case, tribunals హడావిడి దాని విషయంలో అయినా లేబరు మంత్రిగారు గట్టిచర్యలు తెలుసుకున్నారా? ఏమి తీసుకోలేక పోతున్నారు. ఈరోజున Wage Board నిర్ణయాల్ని వస్తున్నాయి ప్రభుత్వానికికూడ పెద్ద సమస్యగానే తయారైంది It is a policy decision నిజంగా Socialism ను నమ్ముతున్నాము అని చెప్పడానికి ఆస్కారం ఉండాలి అంటే wage bonus నిర్ణయాలు, board విషయం testing విషయాలు అని నేను మీ దృషి కి తీసుకు వస్తున్నాను ఆదోని textile mills లో wage board recommendations వస్తే దానిని ఆచరణలో పెట్టరు Tribunal కు refer చేయడానికి అంగీకరించరు దానిని ఆచరణలో పెట్టడానికి నిరాకరిస్తున్నారు దాని కోసం తీవ్రమైన ఆందోళన జరుగుతున్నది Raw materials కూడ దొరకడం లేదని మంత్రిగారు ఉపన్యాసం చదివినప్పుడు బోధపడుతున్నది ఇవన్నీ ఎట్లా improve చేయడం లేదో చెప్పారో అనుకోండి అమలు జరిగేదికాదు Employment position ఎట్లా ఉన్నది అంటే— allywns లో 6,000 మంది పనిచేస్తూ ఉంటే 1,000 మందిని తగ్గించారు. ఏజ్‌బెస్టాస్‌లో 1,600 మంది పనిచేస్తూ ఉంటే 500 మందిని తగ్గించారు. ఉషా కంపెనీలో హైదరాబాద్‌లో 700 మంది పనిచేస్తూ ఉంటే 200 మందికి తగ్గించారు. Textiles లో 1,500 మందిని తగ్గించారు. ఇప్పుడే తెలిసింది. గుంతకల్లులో కోఆపరేటివ్ సెక్టార్‌లో మిల్లు పెట్టాము. అంతా గవర్నమెంటు డబ్బు, management మాత్రం ఘరానా పెద్దమనుష్యు లందరికి ఒప్పజెప్పారు వారు ఏరకంగా ఉన్నదీ అవన్నీ చూస్తే, ప్రస్తుతం దానిని ఒప్పుకోరు. ఆ subject వచ్చినప్పుడు చూస్తాము అంటారు ఈరోజున Bonus issue మీద సమ్మె జరుగుతున్నది Lockout declare చేశారు ఆ సమస్య తీవ్రతరంగా ఉన్నది. అంతే కాకుండా ఈరోజున bonus విషయం వచ్చినప్పుడు మనం R T C. ని కూడ తీసుకోవాలి. అది వేరే Corporation ఉన్నప్పటికీ గవర్నమెంటు డబ్బుతో నడుస్తూఉన్నదనే విషయం

మనకు తెలుసు RTC bonus విషయం, జీతాల revision విషయంలో చాల ఆందోళన చేస్తున్నారు RTC లో మొన్న మొన్నటిదాకా నష్టం వస్తుంది కనుక bonus ఇవ్వము అన్నారు అని చెప్పారు గత సంవత్సరం 15 లక్షలు ఈ సంవత్సరం 40 లక్షలు లాభం వస్తుందని మంత్రిగారే ప్రకటించారు అట్లాంటప్పుడు bonus విషయం అతి ముఖ్యమైన విషయంగా మీముందు కూర్చున్నది It is a policy decision Bonus ఇవ్వడమా, ఇవ్వకపోవడమా అనేదే. కేంద్రప్రభుత్వంలో ఉన్న మంత్రి ప్రభుత్వసంస్థల అన్నిటికీ కూడ bonus ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని ఒకప్రక్కన చెప్పుతూ ఉంటారు ఇక్కడ బ్రహ్మానందరెడ్డిగారి దగ్గరకు వచ్చేటప్పటికి bonus కాదు, కరువుభత్యం నేను సరిగ్గా ఇవ్వను అని మీనమేషాలు లెక్కపెడుతూ ఉంటారు. అసలు bonus మీద వీటిమీద ప్రభుత్వంయొక్క నిర్ణయం ఏమిటి అనేది అతి ముఖ్యమైన సమస్యగా మన House ముందు ఉన్నదనే విషయాన్ని నేను ప్రభుత్వ దృష్టి కి తీసుకు వస్తున్నాను ఈ సందర్భంలోనే ప్రభుత్వ ఉద్యోగస్తుల విషయంకూడ చెప్పాలి వారు కరువుభత్యం అడుగుతున్నారు Central Government Pay Commission ఏ కరువు భత్యం అయితే నిర్ణయించినదో ఆ కరువుభత్యం ఇమ్మంటున్నారు తాత్కాలికంగా మద్రాసు గవర్నమెంటు మైసూరు గవర్నమెంటు ఇరుగుపొరుగు రాష్ట్రాలు ఎంత అయితే ఇస్తున్నారో ఆమేరకు ఇవ్వమంటున్నారు. దాని విషయంలో చెప్పింది ఏమిటి ? డబ్బులేదని పాత పాట ఎప్పుడూ పాడుతూ ఉంటారు డబ్బు ఎప్పటికీ ఉండదు. ఉండాలని కూడ నేను కోరుకోవడంలేదు పిసినిగొట్టు వ్యాపారస్తుని మాదిరిగా ఉండమని కూడ నేను చెప్పడంలేదు ఖర్చుపెట్టాలి సిమెంటుధర ఎక్కువ అయిపోయింది రామకృష్ణాకు కోటానుకోట్లు రూపాయలుదోచి పెట్టడానికి బ్రహ్మానందరెడ్డిగారికి అభ్యంతరం ఏమిలేదు సిమెంటు ధర పెరగడంవల్ల నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఖర్చు ఎంత పెరిగిందో చెప్పండి Electricity కి అయినా bills కట్టకుండా ఆయన కాజేస్తూ ఉంటే అంతకంటే అభ్యంతరం లేదు ఇవన్నీ జరుగుతూ ఉంటే దానిలో పనిచేస్తూ ఉండేవారికి సరైన కరువుభత్యం ఇవ్వకపోతే ఎట్లా పనిచేస్తారు. ఈరోజున principle ఏమిటి ? కరువుభత్యం ఎంత యివ్వడమా ఇవ్వకపోవడమా అనికాదు. ధరలు విపరీతంగా పెరిగిపోతూఉంటే వాటిని అపుదలచేస్తే వారికి ఇవ్వనక్కరలేదు ధరలు పెరగవు అని మీరు Pay Committee Report లో వ్రాసి సంతకం పెట్టారు అయినా పెరిగి పోతూనే ఉన్నాయి అట్లా పెరగకుండా ఉంటే అక్కరలేదు ధరలు పెరిగిపోతూఉంటే వాటిని neutralise చేసే బాధ్యత ప్రభుత్వానికి ఏమైన ఉన్నదా ? రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, కేంద్రప్రభుత్వ విధానాలు ధరలు పెంచేదానికి ఉపయోగపడుతూఉంటే neutralise చేసే బాధ్యత మీరు తీసుకుంటారా తీసుకోరా అని అడుగుతున్నాను తీసుకోనట్లయితే తప్పకుండా కరువుభత్యం పెంచాలి దానిలో ఎవరిని అడగనక్కరలేదు Any civilised Government could do that వాళ్ళు ఎంత కోరినప్పటికైనా సరే దానిని ప్రభుత్వంవారు విరాకరిస్తున్నారు అంతేకాదు మీకు తెలిసినటువంటి విషయమే. Interim report publish చేసినది, మీరు చెప్పేటటువంటి లెక్కలకు దీనికి వ్యత్యాసం ఉన్నది. ప్రభుత్వ Finance Secretary ఇచ్చిన అంకెలను ఆధారం చేసుకొని 4,5 crores ఖర్చు అవుతుందని interim report లో వ్రాశారు Rs 6 8 crores crores అని మీరు G O లో వ్రాస్తున్నారు. ఏమిటి అర్థం ? ఇప్పటికికూడ ఈసమస్య

అట్లాగే ఉన్నది మద్రాసు గవర్నమెంటు ఇస్తున్నటువంటిది ఇచ్చేటట్లయితే 4½ కోట్లు మహా అయితే 5 కోట్ల రూపాయలకంట ఎక్కువకాదు ఈడబ్బు ఎక్కడనుంచి వస్తుంది ? మిగిలిన 11 కోట్లు రూపాయలు ఎక్కడనుంచి వస్తుందో ఈ 5 కోట్ల రూపాయిలు అక్కడనుంచే రావాలి అంతేగాని ప్రతితడవ దీనిని ఆపమంటావా, school building ను ఆపమంటావా అని చెపితే లాభంలేదు, రు 30 కోట్లు, 50 కోట్లు ఇచ్చినా సరే మన రాష్ట్రంలో ఖర్చుపెట్టేటకి బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడేకాదు ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికైనా ఖర్చు పెట్టేందుకు అవకాశం ఉన్నది అవసరంకూడ ఉన్నది అంతమాత్రాన మన దగ్గర పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు జీతాల విషయం పట్టించుకోము, ధరలు పెరిగిపోతున్నప్పటికీ సరే ఫరవాలేదు, వారు అట్లాగే పనిచేయాలి అని చెప్పడం సరికాదు అలా అయితే కలెక్టరులకు 200 రూపాయిలు ఎందుకు పెంచారు అని నేను అడుగుతున్నాను Special pay లని ప్రతివారికి ఇచ్చారు ఎంతమంది I A S Officers Special pay లేకుండా ఉన్నారో చూడండి ఏదో రకంగా జీతం 200 రూపాయలు పెంచారు చాల తక్కువ మొత్తమేగదా అని కారణం చెప్పతారు Priciple is different ఎప్పుడూ అట్టడుగునపడి ఉన్నటువంటి వారికి కష్టపడి పని చేసేవారికి రు 300 లలోపు తెచ్చుకొనే చిల్లరవాళ్లకైనా వెంటనే పెంచడానికి ప్రభుత్వం ఎందుకు ముందుకురాదు House లో ఎవరూ అభ్యతరంచేయరు. మీ Cabinet లో మీరు అభ్యంతరం పెట్టుకోవలసిందేగాని House లో కాంగ్రెసు సభ్యులు అభ్యంతరం పెడతారు అనుకోను కాంగ్రెస్సు సభ్యుడు శ్రీరామమూర్తిగారు ఇక్కడలేరు ఆయనకూడ పెంచాలి అని సూచించారు House అందరియొక్క ఆమోదంతో పెంచేటట్లయితే House అంతా ఆమోదిస్తుంది పెంచరో House అంతా కూడ మా cut motions కు vote చేసినా చేయకపోయినా వారి వెనకాల కూర్చున్నవారుకూడ మిమ్మల్ని ప్రభుత్వాన్ని తప్పకుండా తీవ్రంగా నిరసిస్తారు అనే విషయాన్ని మరచిపోవద్దు అని మీకు హెచ్చరిక చేస్తున్నాను city compensatory allowance ఉన్నది 35 లక్షలు అవుతుంది దానిని ఇవ్వడానికి పేచిపెడితారే, B (1) City గా ప్రకటించారు. cities కు villages కు వ్యత్యాసం ఉంటుందిగదా ? ఎందువల్ల ఇవ్వరు ? This is not good budgeting This is no proper administration దానివల్ల ఎవరినీకూడ సంతృప్తి పరచలేము అనే విషయాన్ని నేను వారిదృష్టికి తీసుకువస్తున్నాను. ఇందాక చెప్పాను ఈపాటికే మంత్రివర్గం ఒక నిర్ణయం తీసుకొని ప్రకటించి ఉండాల్సింది. Budget సమావేశం వచ్చేంతవరకు తీరుబడి లేకపోయిందా ఈ విషయం ఆలోచించడానికి ? Interim Report అట్లాగే ఉన్నది. వారు అన్నిరాష్ట్రాలలోఉన్న పరిస్థితులు తెలుసుకొంటేగాని report submit చేసేందుకు ఆస్కారం లేదేమో తెలియదుగాని ఇంతవరకు కూడ రావడంలేదు ధరలు మాత్రం ఆగడంలేదు పెరిగిపోతున్నాయి వాళ్లల్లో అసంతృప్తి తీవ్రతరం అయిపోయింది ఏదో బెదరించి, పోలీసు ప్రయోగాలతో, నిర్బంధాలతో ఉద్యమాలనుగాని వారినిగాని అణచివేస్తే ప్రయోజనంలేదు న్యాయమైనటువంటి కోరిక అవునా కాదా, మీరు ప్రకటించిన ఆశయాలకు అనుగుణంగా ఉన్నదా లేదా అనేది ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి గాని ఊరకన్నైన బెదరింపులతో పరిపాలన సాగించడం మంచిదికాదు అవసరముకాదు. దానియొక్క ఫలితాలు కూడ వేరేవిధంగా ఉంటాయని నేను మీదృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా ఆహారసమస్య ఈనాడు తీవ్రతరమైనదనే విషయం మనకందరికీ తెలుసు మిగిలిన రాష్ట్రాలలో ఏవిధంగా వున్నప్పటికి, మన రాష్ట్రంలో ఆహార పరిస్థితి ఏమాత్రం సంతృప్తికరంగాలేదు. డిస్ట్రిబ్యూషన్ విధానం ఏమాత్రంకూడా సవ్యంగా జరగలేదని మీదృష్టికి తీసుకువస్తున్నాను ఫుడ్ కార్పొరేషన్‌వారిని గ్రెయిన్‌పర్‌చేజింగ్ ఏజెంట్సుగా ఏర్పాటు చేశారు వారు కొన్నిచోట్ల ఇంకా ప్రొక్యూర్ చేయడానికికూడా పూనుకోలేదు కరువుకాటకాలకు గురి అయిన ప్రాంతాలలో ఆహార పరిస్థితి చాలా ఆందోళనకరంగావుంది గత అసెంబ్లీ సమావేశములో ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము చిత్తూరుజిల్లా కలెక్టరు విషయం అక్కడవుండే పోలీసు ఉద్యోగస్తుడు రెండు లారీలను పట్టుకుని కేసుపెడితే దానికి, ప్రభుత్వంయొక్క అనుమతిలేకుండా, ప్రభుత్వంతో చెప్పకుండా విత్‌డ్రాచేస్తే ఆ కలెక్టరుపై ఏమిచర్యతీసుకున్నారు ? మాకు రిప్లయి ఇచ్చారు వార్నింగ్ ఇచ్చారు అదేనా మీరు తీసుకున్నచర్య ? ఇప్పటికి కూడా అక్కడ దొంగ వ్యాపారం జరుగుతున్నది ఇప్పుడు కొత్తరకం సిండికేట్సు వస్తున్నవి దొంగ వ్యాపారస్తులు సిండికేట్సు పెట్టుకుని, మొనాపలిగా శనగలు, మొదలైన అపరాలన్నీ బ్లాకు మార్కెటులోకి చేరవేస్తున్నారు పైనవుండే ఉద్యోగులుకూడా సిండికేట్సుక్రింద ఏర్పడి ఈ వ్యాపారం చేస్తున్నారు అలాంటి వారిని పట్టుకుంటే అక్కడ జరిగినది ఏమిటి ? వార్నింగు ఇచ్చారట ఆ కలెక్టరును ఇంకా అక్కడనే ఎందుకు అట్టే పెట్టారు ? ఇంకా దొంగ వ్యాపారం ఎక్కువగా కొనసాగించమనా ఎందుకని అతడ్ని అక్కడనుండి పంపించలేదు ? ఆ కలెక్టరును ఇంకా అక్కడనే వుంచడంలో ప్రభుత్వంయొక్క ఉద్దేశం ఏమిటి ? బ్లాకు మార్కెటు ఇంకా ఎక్కువగా జరగడానికి అవకాశం కల్పించమనా ? పట్టుకుంటే ఆ కేసులను విత్‌డ్రా చేయమనా నాకేమీ అర్థం కావడంలేదు మన ఆర్థికమంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పారు 'విదేశీ సహాయంపై ఆధారపడే మనస్తత్వం దేశపు దీర్ఘకాలిక అభివృద్ధికి హానికరం' అన్నారు చాలా సంతోషించదగిన విషయం కాని, ఇంకొకచోట ఇంకేమి చెప్పారోకూడా గమనించండి ఈరోజున మనకు అమెరికానుండి పి యల్ 480 క్రింద ఆహార పదార్థాలు రాబోతున్నవి తద్వారా పరిస్థితులు మెరుగు కాబోతున్నవి అన్నారు ఇదెక్కడి మనస్తత్వం ? ఇది హానికరంకాదా ఇది ఉపయోగకరమా ? అని నేను ప్రశ్నిస్తున్నాను అంతేగాక, ఈ రోజున మనరాష్ట్రమేగాదు, మొత్తం దేశమే విపరీతమైన దుస్థితిలో వున్నవనే విషయం మరచిపో కూడదు పి యల్ 480కి సంబంధించి సుబ్రహ్మణ్యంగారు ఎంటర్ అయిన ఎగ్రిమెంట్ మన దేశంయొక్క పురోభివృద్ధిని ఆటంకపరిచే విధంగా తయారవుతుందనే విషయంకూడా ఈ సందర్భంలో మరచిపోకూడదు

పబ్లిక్ రంగంలోనున్న ఎరువుల ఫ్యాక్టరీలనన్నింటినీ తీసుకుపోయి ప్రైవేటు రంగంలోకి ఇచ్చారు అమెరికన్ మొనాపొలిసెస్ట్సుకు ఇచ్చారు ఈరోజున వైజాగ్‌లోనున్న కోరమాండల్ ఎరువుల ఫ్యాక్టరీకి సంబంధించి, అమెరికా ఇస్తున్న అప్పులో దీనికికూడా కొంత అప్పుఇవ్వాలనే కండిషన్ పెట్టారు. ఇవన్నీ మన అభివృద్ధికి ఎంత ఆటంకముగా తయారవుతాయో ఆలోచించమని మీ దృష్టికి తీసుకువస్తున్నాను

అసలీ పి యల్ 480 క్రింద తెచ్చుకోకుండానే మనదేశంలో ఉత్పత్తి అయిన ఆహార పదార్థాల తోనే మన ప్రజానీకానికి సప్లయి చేయడానికి, సర్దుకోవడానికి చాలా అవకాశంవుంది. కొద్దో, గొప్పో తక్కువ అయితే ఈరోజున ఎనిమిది ఔన్సులనుండి ఏడవున్సులకు తగ్గించడానికి మన రాష్ట్రప్రభుత్వం

వూనుకున్నది ఆవిధంగానే భారతదేశం మొత్తంమీద సర్దుబాటు చేసుకోవడానికి ప్రయత్నించవచ్చు పి యల్ 480 మీద మనం ఎందువలన ఆధారపడవలసివస్తున్నది ? ఇది మన ఆహార సమస్యా పరిష్కారానికి మార్గం ఎంతమాత్రం కాదు 1956 నుండి కూడా మనం ఈవిధంగా దానిపై ఆధారపడుతూ వస్తున్నాం అప్పటినుండి కూడా మనం నష్టపడుతూ వస్తున్నాం మన ఆహారోత్పత్తి కుంటుపడుతూ వచ్చింది. అంతేకాదు, ఇక్కడ గమనించవలసిన ముఖ్యమైన విషయ మొకటి వున్నది. ఈ పి యల్. 480 క్రింద దాదాపు రెండువేల అయిదువందల కోట్ల రూపాయిలు ఖర్చు పెట్టారు అంతేగాకుండా, ప్రతి సంవత్సరం ఇరవై కోట్ల రూపాయలు సబ్సిడైజు చేస్తున్నది కేంద్రప్రభుత్వం అంటే గత ఆరు సంవత్సరాలనుండి 150 కోట్ల రూపాయలవరకు, ఆ రకంగా ఖర్చుపెట్టడం జరిగినది అయితే వ్యవసాయాభివృద్ధి నిమిత్తం రైతులకు ఏమి ఇవ్వాలన్నప్పటికి ఈ ప్రభుత్వానికి గొంతు పట్టుకుంటుంది ప్రాజెక్టులకు ఇవ్వడానికి గొంతుపట్టుకుంటుంది అందువలన, ఈ పి యల్ 480 కి సంబంధించి జరుగుతున్నదేమీ సవ్యంగా లేదనే విషయాన్ని నేను మీదృష్టికి తీసుకు వస్తున్నాను

మన రాష్ట్రాన్ని స్వయంపోషకం చేయడానికి అనేక అవకాశాలున్నాయి బంజరు భూములను సాగుచేయడానికి అవకాశంవుంది స్టేట్ ట్రేడింగ్ద్వారా మొనాపొలీ పర్చేజింగ్ద్వారా మనమీ సమస్యను పరిష్కారం చేసుకోవాలి

కొత్తగూడెం ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ ఏమైపోయింది ? ప్రతి సమావేశంలోనూ ఆ విషయం వస్తున్నది అది ఏమైపోయింది ? అమెరికావారు షరతులకు అంగీకరించారు కాబట్టి ప్రభుత్వం దానిని పబ్లిక్ రంగంలో దానిని తీసుకురావడానికి అంగీకరించకపోవచ్చు ఏమైనప్పటికి, పూర్వంనుండి వుంది కాబట్టి, మన రైట్ ఎసర్ట్ చేసుకోవడానికి ప్రయత్నించాలి

ఇంకొక విషయంకూడా ఈసందర్భంలో మనవిచేసి నేను సెలవు తీసుకుంటాను. అనేక సమావేశాలలో వచ్చిందా విషయం, క్వశ్చన్అవర్స్లో వచ్చింది, రూల్–74 క్రింద తీసుకువచ్చాము, బడ్జెటు చర్చలో తీసుకవచ్చాము చల్లపల్లి షుగర్స్ రైతులకు దాదాపు 30 లక్షల రూపాయలు ఇవ్వవలసి వున్నది ఈనాటికి ఆలాగే వున్నది ఆర్థికమంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని ఈ విషయం శ్రద్ధగా వినవలసినదిగా నేను కోరుతున్నాను ఇర్రెగ్యులారిటీస్ వున్నవని అక్కడ కేన్ కమిషనర్ ప్రాసిక్యూట్ చేయడానికి పర్మిషన్ ఇచ్చారు గవర్నమెంటు ప్లీడరుకూడా చెప్పాడు కేసు వున్నదని ప్రభుత్వంవద్దకు వచ్చిన తరువాత కూడా ఎందుకు చేయరు ? మీ దృష్టికి తీసుకువచ్చినప్పటికి ఎందువలన దానిని తొక్కి పెడుతున్నారు ? కారణమేమిటి ? కేన్ కమీషనర్ ఎంతో బాధ్యతతో తన కర్తవ్యాన్ని నిర్వహించాలని, అక్కడ రైతులకు ఇబ్బందులున్నవని, ఇర్రెగ్యూలారిటీస్ వున్నవని ప్రాసిక్యూట్ చేయమని పర్మిషన్ ఇచ్చాడు, గవర్నమెంటు ప్లీడర్లు కేసు వున్నదని వ్రాసినప్పటికి కూడా కాబినెట్ దానిని ముడ్డిక్రింద పెట్టుకుని పైకి రానివ్వకుండా ఎందుకు తొక్కిపెడుతున్నది ? దీనికి కారణం ఏమిటి ? అంతేకాదు కలక్షన్స్ ఆఫ్ ఎరియర్స్ విషయంకూడా వున్నది లాండ్ రెవిన్యూ రికవరీ యాక్టుక్రింద కలెక్టు చేయమని ఉత్తర్వు ఇచ్చారు దానికి స్టే వచ్చింది రెవిన్యూ మినిస్టర్గారిని అడిగాము స్టే ఎవరు ఇచ్చారు అని 'నేను ఇవ్వలేదు' అన్నారాయన. ముఖ్యమంత్రిగారు ఇచ్చారేమోనని చూశాము,

చివరకు తెలిసినదేమంటే—వ్యవసాయశాఖామంత్రిగారు ఇచ్చారట స్టే రెవిన్యూ మినిస్టర్‌కు సంబంధించి విషయంలో వ్యవసాయశాఖామంత్రిగారు స్టే ఇవ్వడంలో అర్థమేమిటో నాకు అర్థం కావడంలేదు వ్యవసాయశాఖామంత్రిగారు ఇవ్వడమేమిటి ? దానికి ముఖ్యమంత్రిగారు మెదలకుండా వూరుకోవడ మేమిటి ? నా ఉద్దేశం ఈ ముగ్గురికి ఇందులో సంబంధంవుండి, ఆలోచించి చేసినపనే అని నా అనుమానం.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — స్టే తీసివేశామండి లాస్ట్ టైమ్ అసెంబ్లీలో వచ్చిన తరువాత స్టే వెకేట్ చేయమనడం జరిగింది రైతులకు కూడా ఇవ్వడం జరిగినదని నాకు చెప్పారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —మీకు ఆవిధంగాచెప్పివుండవచ్చు కాని వాస్తవం మాత్రం అది కాదు జరిగింది మాత్రం అది కాదు అక్కడ రైతులకు ఇవ్వడంలో కూడా సక్రమంగా జరగడంలేదు అంతేకాదు మరొక విషయం కూడా వుంది బినామీ డీడ్స్ వున్నాయి ముఖ్యమంత్రిగారికి ఇచ్చిన మెమొరాండములో అన్ని విషయాలూ విపులంగా చెప్పడం జరిగింది దురదృష్టవశాత్తూ ముఖ్యమంత్రిగారు గాని, ఇతర మంత్రులుగాని మెమొరాండములుకూడా సరిగా చదువుతున్నట్లు కనబడడంలేదు 40 వేల టన్నులకు బినామీ డీడ్స్ వ్రాయించుకున్నారు సెప్టెంబరులో డిసెంబరునాటికి 40 వేల రూపాయిల డీడ్స్ తయారైనాయి కాని చివరకు ఫారమ్ నుండి తీసుకోవడం జరుగుతున్నది దీనివలన ప్రభుత్వానికి ఎంతనష్టం వచ్చింది ఎకరానికి అయిదు రూపాయల చొప్పున ఎగిరిపోతున్నది రైతుకు అయితే అయిదు రూపాయిలు తగ్గించి ఇస్తారు ? అంటే టన్నుకు పది రూపాయిలు ఈవిధముగా జరుగుతున్నదన్నమాట 40 వేల టన్నులకు నాలుగు లక్షల రూపాయిలు ఆ విధంగా సంపాదిస్తున్నారన్నమాట, ప్రభుత్వాన్ని మోసంచేసి, రైతులను మోసంచేసి, మంత్రివర్గం దృష్టికి తీసుకువస్తున్నప్పటికి దానిని ఆపడానికి ఎందుకు ప్రయత్నించరో అర్థం కావడంలేదు. నువ్వట్లా కొనడానికి వీల్లేదని కేన్ కమిషనర్ చెబితే సరిగానేవుంది పొమ్మన్నారు ఈ విషయంలో మంత్రివర్గానికి బాధ్యత లేదా ? అని నేను అడుగుతున్నాను పూర్తిగా వారికి ఇందులో సంబంధం వున్నదని నేను చెప్పడంలేదు, వున్నదో లేదో నాకు తెలియదు, నాకు అవసరంలేదు ఈరోజున దానికి సంబంధించిన మంత్రిగారు వున్నారు వారు ఇంకా బాధ్యతతో ఆలోచించవలసిన అవసరమున్నది ఎందుకు వ్యవహరించరు ? అది అయిపోయిన తరువాత, ' నువ్వు తప్పు చేయకూడదు, అని చెప్పినప్పటికి, ఫిబ్రవరిలో ఇంకొక డీడ్ తీసుకున్నారు ఇవన్నీ ఆలోచించండి. అతి క్లిష్టమైన సమస్యలు. పరిస్థితి శృతిమించిరాగాన పడుతున్నది. ప్రభుత్వోద్యోగుల విషయంలో, యీ విషయాలలో ప్రభుత్వం తనవైఖరి మార్చుకోవాలి ప్రభుత్వమేదో వారికి దానధర్మం చేస్తున్న దనుకునే వైఖరిపోవాలి బోనసు విషయంలోను, వర్కింగ్ క్లాసెస్‌యొక్క ఇతర విషయాలలోను ప్రభుత్వము తనవైఖరి మార్చుకోవాలి

చివరిగా ఒక్క విషయం చెప్పాలి, మన శాసన సభాధ్యక్షులవారికి రాత్రి గుండెపోటు రావడంవలన హాస్పిటల్‌లో అడ్మిట్ అయినారు వారు త్వరలోనే కోలుకుని వారి స్థానాన్ని ఆక్రమించి మన శాసనసభా కార్యక్రమాలను నడుపుతారని ఆశిస్తూ మీవద్ద సెలవు తీసుకుంటున్నాను

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి .—స్పీకరుగారికి కొంచెం నెమ్మదిగానే వున్నది. కాని శాసనసభ్యులు అక్కడకు వెళ్లినప్పుడు లోపలకు వెళ్లాలని ఇన్‌సిస్ట్ చేస్తున్నారు దయచేసి అట్లా ఇన్‌సిస్ట్ చేయకుండా వుండాలని నేను కోరుతున్నాను.

శ్రీ పి గున్నయ్య —అధ్యక్షా ! నేను ఈ బడ్జెటును హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. మన ప్రియతమ నాయకులైన బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వాన నడుస్తున్న ప్రభుత్వంలో ఈనాడు మనం వున్నాము పూజ్యులు పిల్లలమర్రి వెంకటేశ్వరులుగారితోపాటు నేనుకూడ ఈ అసెంబ్లీకి మదరాసునుంచికూడ ఎలక్టు అవుతూ వస్తున్నాను మేము చాల బడ్జటులు చూశాము చాలా ఉపన్యాసాలు చూశాము కాని వారిప్పుడు ఎందుకు అంత గట్టిగా చెబుతున్నారంటే వారి పార్టీ చాలవరకు తగ్గిపోతోంది అసెంబ్లీలో ఈమాత్రమైనా చెప్పకపోతే రేపు మళ్లా ప్రజలముందుకు వెళ్లాలి కాబట్టి అట్లా చెబుతున్నారు వారి ఉపన్యాసంలో నేను రెండు విషయాలు గ్రహించాను ఒకటి ప్రొహిబిషను గురించి రెండవది కాంట్రాక్ట్సు గురించి వారు చెప్పారు కాంట్రాక్ట్సులో కాంగ్రెసుగాని, కాంగ్రెసు అభిమానులుగాని 12 అణాలవంతు వుంటున్నారన్నారు అంతేకాదు, అందులో 4 అణాలవంతు కమ్యూనిస్టువారు, అర్ధరూపాయివంతు స్వతంత్రపార్టీవారుకూడ ప్రొహిబిషను విషయంలోగాని, కాంట్రాక్ట్సులో డబ్బు తీసుకోవడంలోగాని వుంటున్నారు ప్రశ్నల సమయంలో నేను పూజ్యులు ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి ఒకటి చేశాను ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఈశాసన సభ చేస్తున్న కార్యక్రమాలుకూడ గ్రామ లెవెల్‌లో ఒకటి రెండు శాతం ప్రజలు తప్ప ఎవరూ తెలుసుకో లేకపోతున్నారు నూటికి ఒకరిద్దరు మాత్రమే పేపర్లు చదువుతున్నారు ప్రభ, పత్రికవంటివి అన్ని గ్రామాలలోను ప్రజలందరూ చదివే ఏర్పాటున్ననాడు అసలు అపొజిషనే వుండదని నేను అనుకుంటున్నాను నేను ఈవిధముగా చెబుతున్నానని అపొజిషనువారికి కోపంవద్దు, నేను వున్నది వున్నట్లుగా చెబుతున్నాను వారికి కూడ ఈవిషయం తెలుసు కాని, మనంచేసే పనులలో కొంతవరకు జాగు జరుగుతోంది ప్రజా ఉద్యమంలో ప్రతి ఓటరుకూడ ఈ ప్రభుత్వం నాది, నేను మన ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి గారంతటివాడను, ఈగ్రామంలో ప్రతి డబ్బులోకూడ నాకు భాగంవుంది నేను ఇందులో భాగస్వామిని, ఇందులో ఏమాత్రంకూడ దుర్వినియోగం కాకుండా చూచుకుంటాను అనుకొని పనులు చేసిననాడు దేశం బాగుపడుతుంది ప్రభుత్వ ఉద్యోగస్తులు కొద్దిమంది జిల్లా కలెక్టరులకు ప్రభుత్వం అన్ని అధికారాలు ఇచ్చింది ఈబడ్జటులో రమారమి 174 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తారు ఇదివరకు పిల్లలమర్రి వెంకటేశ్వరులుగారు కూడ చూశారు 11 కోట్ల రూపాయల ఆదాయంనుంచి ఈనాడు మనం 174 కోట్ల రూపాయల ఆదాయంలోకి వచ్చాము మదరాసులో వుండగా 11 కోట్ల రూపాయలు ఖర్చు అయేది అనుకుంటాను ఇప్పుడు 174 కోట్ల రూపాయల ఖర్చు అంటే—ఆదాయంకూడా పెరిగిందనుకోండి ఏ గవర్నమెంటు అయినా ఆదాయం తేవాలి, ఖర్చుపెట్టాలి కేరళలో వారిపార్టీ ఎలక్టు అయింది 6 మాసాల తరువాత ప్రజలకు రక్షణలేదని దిగిపోయింది ఏ ప్రభుత్వం వచ్చినా ఆదాయం రావాలి, ఖర్చుచేయాలి దీనిని అందరూ దృష్టిలో పెట్టుకోవాలి వ్యవసాయరంగంలో ఈ బడ్జటులో 75 పర్సంటు వుంది కీర్తిశేషులు, మహానుభావులు శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిగారు గత డిసెంబరు నెలలో మన రాష్ట్రానికి వచ్చినప్పుడు శాసన సభ తరపున మన ప్రియ తమ నాయకులు వారికి అన్ని రాష్ట్రాలకంటె ఎక్కువగా గౌరవం చేశారు వారు శాంతిని నెలకొల్పారు. ఇప్పుడు వారి ఆత్మ పరలోకానికి పోయింది వారు నిజమైన సైన్యాధిపతి అని మనందరం కృతజ్ఞతలు చెప్పాలి. 75 పర్సంటు డబ్బు వ్యవసాయం కోసం ఈ బడ్జటులో వుంది కాని అది సరిగా ఖర్చు కాదని నేను కొంచం విచారపడుతున్నాను ఒక్క జిల్లా కలెక్టరు ప్రతిగ్రామంలోను, ప్రతిచోట ఎక్కడ ఖర్చు అవుతోందో ఎక్కడ కావడంలేదో చూడలేడు. దయచేసి ప్రభుత్వంవారు నా సలహా పాటించి ఒక

పని చేయాలి ఇప్పుడు మనకు రెవిన్యూబోర్డు మెంబర్సు వున్నారు వారికివున్న గౌరవం, అధికారం సచివాలయంలో కూడ లేదనుకుంటాను వారెప్పుడూ రెవిన్యూబోర్డు ఆఫీసులోనే వుంటారనుకుంటాను రెవిన్యూబోర్డును రద్దు చేయాలని అపోజిషనువారు, మేముకూడ చెబుతున్నాము ఎట్లాగూ రద్దు చేస్తారనుకుంటున్నాము కలెక్టరుకు సహాయంగా మూడు జిల్లాలకు ఒక రెవిన్యూబోర్డు మెంబరునువేసి రాష్ట్రమంతా అన్ని జిల్లాలకు వారిని అట్లావేసి ప్రతి అభివృద్ధి కార్యక్రమంలోను, అన్ని రంగాలలోను ప్రతినెలాకూడా అభివృద్ధి ఎట్లా జరుగుతోందో, డబ్బు సరిగా వినియోగమవుతోందో, దుర్వినియోగ మవుతుందో పరిశీలన చేయించాలని కోరుతున్నాను ఐ ఎ ఎస్ ఆఫీసర్లు వున్నారు సబ్ కలెక్టరులకు, జిల్లా కలెక్టరులకు తోడు రెండుమూడు జిల్లాలకు ఒక రెవిన్యూబోర్డు మెంబరును కూడ వేసి ఈ 134 కోట్ల రూపాయలు సక్రమంగా ఖర్చు అయ్యే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను అధికార వికేంద్రీకరణవుంది బ్లాకుస్సువున్నాయి మహాత్మాగాంధిగారి ఆశయం రామరాజ్యం 75 పర్సంటు జరుగుతోంది నేను ఒక సమితి ప్రశిడెంటును అనుకోండి అధికారం చేతిలోవుంటే బి డి ఒ లను లోపలపెట్టి ఇక్కడ సంతకం పెడతావా లేదా అని బెదిరించే ప్రశిడెంట్సు వున్నారు న్యాయమైన పని చేయవయ్యా అని చెప్పే ప్రశిడెంటులూ వున్నారు చాల సమితిలలో కొట్లాటలుకూడ ఎచ్చాయి భద్రాచలంవంటి సమితులలో ఇటువంటివి జరిగాయి ఐ ఎ ఎస్. ఆఫీసర్లు వుంటే—ప్రతినెలా పరిశీలన చేసే ఏర్పాటు చేస్తే నూటికి నూరు మందికి ఉపకారం చేసినవారవుతారు. అని నేను పూజ్యులు ముఖ్యమంత్రిగారికి వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను ఒకటి రెండు నెలల కొకసారైనా ఎక్కడ పనులు జరుగుతున్నాయో, ఎక్కడ ఎందుకు జరగడంలేదో—ఇటువంటివన్నీ చూచినట్లయితే అది నిజమైన రామరాజ్యమవుతుందని సవినయంగా మనవిచేస్తున్నాను చేపల పరిశ్రమవుంది ఆహారసమస్య దీనివల్ల కొంతవరకు పరిష్కరించ వచ్చును ప్రతిజిల్లాలోను ఇందు కోసం 20–30 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. గ్రామాలలో చెరువులు వున్నాయి మనకు సముద్రంనుంచేరావాలి తప్ప—చెరువులలో చేపలను యింకా అభివృద్ధి చేయవలసివుంది స్థానికంగా డైరెక్టర్సు, ఇన్‌స్పెక్టరులు వున్నారు చేపలు ప్రజలకు ముఖ్యమైన ఆహారం అదికూడ దుర్వినియోగం అవుతోంది నేను జిల్లా పరిషత్తు మీటింగులోకూడ చెప్పాను ఆ విషయంలో జిల్లా కలెక్టరుగారు ఏమి చర్య తీసుకున్నారో తెలియదు పి డబ్ల్యు డి వారు బాగు చేయకపోవడం—సమితిలో 50 మంది సభ్యుల ఎదుట కలెక్టరు ఇట్లా చేయాలి, ఆ ఆఫీసరు ఆ పని చేయకపోతే ఎందుకు వ్రాయలేదు అని అడిగితే వినిపించుకోలేదు వారుకూడ ఐ ఎ ఎస్ ఆఫీసరులు ఎవరు పని చేస్తున్నారు ఎవరు చేయడంలేదు అనేది చూడాలి పిల్లలమర్రి వెంకటేశ్వరులుగారు బియ్యం బస్తా 150 రూపాయలకు అమ్ముతున్నారని చెప్పారు అది వాస్తవమే కాని, రైతుకు 34 రు లు మాత్రమే ముట్టుతున్నాయి బ్లాకుమార్కెటులో వంద కె జి లు 150 రు లు అవుతున్నది పూజ్యులు మంత్రిగారు లెవీ తీసేయడంతో రైతులను వదిలేశారు 75 పైసలకు యివ్వవలసింది 150 పైసలకు యిస్తున్నారు ఇది అన్యాయం అని మా జిల్లా కలెక్టరుతో యిట్లా జరిగింది అని చెబితే—ఇద్దరు సబ్ కలెక్టరులు న్నారు ఎందుకు చర్య తీసుకోరు అంటే వారు ఇంగ్లీషులో చెప్పారు ఎందుకు వారిని అరెస్టు చేయకూడదు అంటే—వారు చెప్పినది నాకు తెలియదు రైతు పండించిన పంటకు ధరలేదు షావుకారుకు ఎక్కువ ధర వస్తోంది బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకుంటే తప్పనిసరిగా రామరాజ్యం కలకాలం ఉంటుందని ప్రార్థిస్తున్నాను. అది నిజం.

మా జిల్లా పరిషత్తులో ఒక సమితి ప్రెసిడెంటు, మెంబర్లు 1,500 ఎకరాలు సాగుకు తెద్దామనుకుని ఒక షావుకారుకు 300 ఎకరాలు ఇచ్చారు, దానిపై విచారణ జరిపించండి ఇరుసుండ గ్రామంలో 1000 ఎకరాలు lift irrigation కు ఉంది అక్కడ ఎలక్ట్రిసిటీఉంది ఏమి ప్రయత్నం చేసినా స్కీములేదు ఎవరు ఎటువంటి influence తీసుకు వచ్చినా లొంగకుండా ఉండడానికి I.A.S ఆఫీసరును వేయాలి రివెన్యూ బోర్డు మెంబర్లు గ్రామాలకు ఎందుకు వెళ్ళకూడదు ? ఏ గ్రామాల్లోఎంత అభివృద్ధి జరిగినదో పరిశీలించి ప్రతి పక్షంవారు ప్రభుత్వంవారిని ఇంకా కొనియాడడానికి అవకాశం బ్రహ్మానందరెడ్డిగారు కలుగ జేస్తారని ప్రార్థిస్తున్నాను నా ఏరియాలో సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటును గురించి ఎంత అయినా చెప్పగలను, బత్తిలి గ్రామంలో 350 మంది హరిజనులు ఉన్నారు మన మంత్రిగారిని చూడాలంటే అయిదు సంవత్సరాలైనా ఒకసారి అక్కడకు వచ్చి కనిపించ లేదని అన్నారు, మంత్రిగారికి ప్రతి నెల నేను ఉత్తరం వ్రాస్తూనే ఉన్నాను మీరు కూడా స్వయంగా వ్రాయండి అన్నాను వారు వ్రాసారు ఎప్పుడూ విజయవాడ, విశాఖ పట్నం, లేకపోతే హైదరాబాదు, కర్నూలు ఎప్పుడూ ఇవే మంత్రిగారి ఇండ్లు మాదిరి ఉన్నవి, మూడున్నరకోట్ల ఆంధ్రులకు నేను మంత్రిని, బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వంలో నేను సభ్యుణ్ని, వారి నాయకత్వాన్ని సుస్థిరం చేస్తాను అని చెప్పే మంత్రివారు అవుదురో, కాదో మీరే ఆలోచించండి, అయిదు సంవత్సరాలలోను ఒక్కసారి కూడా మా ఏరియాకు రాలేదు, ఎవరైనా ఆఫీసర్లను పట్టుకుని పనిచేయించు కుంటున్నాను తప్ప ఏ మంత్రిగారైనా వచ్చారాఅని అడుగుతున్నాను. ఇది ప్రజాస్వామ్యమని అంటారా అని అడడుగుతున్నాను. 174 కోట్ల రూపాయిలు ఖర్చు చేయడానికి నెల రోజుల బడ్జెటు సమావేశం ఇక్కడ అయినాయి పూజ్యులు బ్రహ్మానందరెడ్డిగారు ప్రతి డిపార్టుమెంటుకు సంబంధించి ప్రతి మంత్రిగారిని ఇక్కడకు తెప్పించి ఎక్కడ ఎటువంటి అభివృద్ధి జరిగినది, ఇంకా చేయవలసినది ఏమిటి అనేది ఇక్కడ కూర్చుని మమ్ములను అడుగ వచ్చునుకదా మా జిల్లాకు రాలేక పోయినా ఇక్కడ కూర్చుని అయినా ఏ గ్రామంలో ఏ అభివృద్ధి జరిగింది, ఏ అభివృద్ధిలేదనేది మమ్మల్ని అడగండి, అడిగితే చెబుతాము

*(Mr Deputy Speaker in the Chair)*

ఇది అంతా విచారించి తగిన ఏర్పాట్లు చేయండి ఈ మధ్యనే పార్వతీపురంలో 25 వేలు రూపాయలు ఖర్చుచేసి ఆఫీసర్లు క్లబ్బు కట్టుకున్నారు. కలెక్టరుగారికి ప్రభుత్వం తరపున ధన్యవాదాలు చెబుతున్నాను. ఎవరిని అంటకముట్టక ఏదోవిధంగా డొనేషన్లు వేసి మన శాసనసభా భవనం వంటి క్లబ్బును కట్టుకున్నారు జిల్లా జడ్జిగారు మిగతా ఆఫీసర్లు వెళ్లారు. నేను కూడా అక్కడకు వెళ్లాను. జడ్జీలుకాని మునసఫ్‌లు కాని మేజిస్ట్రేటులు కాని వారందరు ఎవరికోసము ? ప్రజలకోసం, క్లబ్బులలోను మహాభవనాలలోను వెయ్యి రూపాయలు జీతాలు తీసుకుంటూ ప్రజలకు పలక్కుండా ఎందుకు ? ఎవరికోసం, శాసనసభ ఎవరిది ? ప్రజలది. ఎవరికోసం దానిని నియమించారో వారు రోడ్డు మీద ఉన్నారు. ఎండలో మలమలమాడి పోతున్నారని నేను అడిగాను నేను గవర్నమెంటుకు వ్రాస్తున్నాన అని జిల్లాజడ్జిగారు అన్నారు. అక్కడ చెట్టు ఉన్నదాఅని అడుగుతున్నారని అన్నారు ప్రజలు చెట్టుక్రింద, ప్రభుత్వోద్యోగులు 25 వేల రూపాయలు చేసే భవనాలలోను, ఈ విషయం తెలుసుకోవాలని చెప్పాను. ఆ కోర్టులో చూడండి, నెలరోజులు కష్టపడి చాకలివాడు ఇచ్చిన గుడ్డలతో

బుగ్గిలో కూర్చుంటాడు బ్రిటిషు వారి కాలంలో ఉన్నట్లే ఆఫీసులు పెట్టుకున్నారు పౌర్ణీయ మాత్రం రోడ్డుపై కూర్చుంటున్నారు నేను ఫారెస్టు ఆఫీసరు గారిని కూడా చూచాను. ఆయన కూడా అద్దె ఇంట్లో ఉన్నారు. రేడియో, కావలసిన వేషభాషలు అన్నీ ఉన్నాయి శాసన సభ్యుడు వెడితే కూర్చో డానికి లేదు ప్రజలగతి ఆలోచించండి మన పరిపాలనా విధానంలో కుష్టురోగికి కూడా భాగం ఉందని తెలుసుకోవాలి ఇది నిజమైన బ్రహ్మగారి సృష్టిఅని అనుకుంటున్నాము. ప్రజలకు అను కూలమైన అనువైన నాయకత్వం ఈ నాడు లభించింది ఈ నాయకత్వం కలకాలం ఉండేటట్లు నా మనవి ఆలకించి పరిశీలించాలని ప్రార్థిస్తున్నాను కోఆపరేటివ్ డిపార్టుమెంటు ఉన్నది ఆ మంత్రిగారు క్రొత్తగా వచ్చారు ప్రజలు సహకారానికి బదులుగా బుగ్గి పట్టుకుంటోంది, కాకివాడలో ఒక కేసు ఉన్నది, అనేక చోట్ల ఉన్నాయి ఏమని చెప్పుకోవడం, కో ఆపరేటివ్స్‌కు మరమ్మతు చేయడానికి రివెన్యూబోర్డు మెంబర్లను I A.S. ఆఫీసర్లను పెట్టండి, హైదరాబాదులో ఉండే బదులు విశాఖపట్నంలో ఉండకూడదా, కర్నూలులో ఉండకూడదా ? ప్రతి డిపార్టుమెంటును సరి చేయాలి, మంచి న్యాయమైన అధిపతిని పెట్టి కోఆపరేటివ్ డిపార్టుమెంటులో జరుగుతున్న అన్యాయాన్ని తొలగించాలి నేను అంతా చెప్ప లేనుకాని నాకంటితో చూస్తున్నాను పరిశ్రమల విషయం తీసుకుంటే చెన్నారెడ్డిగారు వీటి భవిష్యత్తును ఎంతో అభివృద్ధి చేసిన మహనీయులు, వారి బడ్జెటు చదువగానే నేను అనుకున్నాను—పేపర్ల వారు నన్ను అడుగలేదుకాని నిజమైన చంద్రబింబం మాదిరి ఉన్నది, బడ్జెటు కాగానే నేను ఎంతో బ్రహ్మానందాన్ని పొందాను అందరికి పని కల్పించాలనే పద్ధతిలో మా బ్రహ్మగారు చెన్నారెడ్డిగారి చేతులలో పెట్టారు పరిశ్రమలనేవి హైదరాబాదు, విశాఖపట్నం చుట్టూ మాత్రమే ఉన్నాయి గ్రామాలలో ఉండే లక్షలాది పేదజనానికి ఏమి లేదు. బస్సులో కోతినుంచి ఇంటికి రావడానికి ఎంతో time పట్టింది, ఎక్కడ చూచినా పల్లెటూరిజనం, industrial area కాబట్టి వస్తున్నారు మన ప్రియతమ నాయకులైన బ్రహ్మగారు వారికందరికి ఏర్పాట్లు చేసి మహా నాయకులు అనిపించుకోవాలి, నాలుగు గ్రామాలకు కలిపి ఒక పరిశ్రమ పెట్టండి అప్పుడు పట్టణాలకు రద్దీ తగ్గుతుంది. ఇండ్ల బాధ తగ్గుతుంది పని కల్పించిన వారము అవుతాము. అధికార వికేంద్రకరణ ఎటువంటిదో పరిశ్రమల విషయంలో పల్లెటూళ్లలో పరిశ్రమలు పెట్టడమనేది అటువంటిది, పట్టణాలకు రద్దీ తగ్గుతుంది బస్సుల గలాభా తగ్గుతుంది. అన్యాయం తగ్గుతుంది ఆ విధమైన ప్రయత్నం చేయాలని ప్రార్థిస్తున్నాను. మా జిల్లాకు సంబంధించి చెబుతున్నాను నేను మద్రాసులో ఉన్నప్పుడు లెక్కవేస్తే కుష్టురోగులు ఒకరిద్దరు ఉండేవారు ఇప్పుడు నూటికి నలుగురు కుష్టురోగులుగా తయారు అవుతున్నారు ఇరుమండ్లు, బత్తిలి, భామిడి మొదలైన చోట్లు చూస్తే తెలుస్తుంది అమెరికానుంచి సహాయం వస్తుంది హాస్పటల్సు పెడితే. వారికి గవర్నమెంటు సహాయం చేయాలి. కుష్టురోగి ఒకరు చస్తే 50 మందికి అంటుతుందని డాక్టర్లు చెబుతారు. ప్రతి తాలూకాలోను కుష్టురోగుల ఆసుపత్రిని నెలకొల్పాలి అమెరికావారు సహాయం చేస్తామంటున్నారు. ఆ సహాయంపొంది ప్రతి తాలూకాలో కుష్టురోగుల హాస్పిటలు నెలకొల్పాలి క్షయ హాస్పిటలు నెలకొల్పాలి ఆ విధముగా చేస్తే మహా ఉపకారం చేసిన వారవుతారు. అందరికీ ఆరోగ్యం ముఖ్యం. అందుచేత ఆరోగ్యశాఖ ముఖ్యమంత్రిగారి దగ్గర ఉండడం అవసరం. ప్రతి అసెంబ్లీ సమావేశంలోను ఆరోగ్యం సంబంధించిన విషయాల గురించి ఎక్కువ చర్చ జరుగుతోంది. ప్రతిరోజు కొన్ని ప్రశ్నలు గుంటూరు ఆసుపత్రి గురించి విశాఖపట్నం ఆసుపత్రి గురించి వస్తుంటాయి.

న్నుటి యుద్ధంలో పోరాడినది బీద జవానులు. వారు విజయం సాధించారు కాబట్టి పీదవారికి సరియైన మందులివ్వాలి సరియైన ఆహారం యివ్వాలి ఆసుపత్రికి వెళితే మందులు లేవు, కొనుక్కోండి అంటున్నారు ఆసుపత్రిలోని మందులను తీసుకొనిపోయి డాక్టర్లు ఇంటి దగ్గర ప్రాక్టీసు చేస్తున్నారు ఆసుపత్రిలోని మందులు యింటిదగ్గర కనిపిస్తాయి కావలిస్తే ఉస్మానియా ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల యిండ్లకువెళ్లి తనిఖీ చేయించండి ఆసుపత్రిలో ఎంత మంది రోగులు వస్తున్నారో సాయంకాలం డాక్టరు యింటికి అంతమంది వస్తున్నారు విన్నారా ? ఏమిచెబుతాం, అధ్యక్షా, ఈ విషయంలో గట్టి చర్య తీసుకోవాలి కాకపోతే ప్రజల డబ్బు వెయ్యో రెండువేలో డాక్టర్లకు యిచ్చి డాక్టర్లు ఆసుపత్రిలోనే పనిచేయాలి బయట సూది పట్టుకోకూడదని రూలు విధించండి ఆ విధముగా దేశాన్ని బాగు చేయండని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను తరువాత శిస్తుల విషయంలో మహా నాయకులు చెప్పినట్లు దేశక్షేమంకోసం శిస్తులు కట్టాలని ప్రతి గ్రామంలోను ప్రచారం చేశాము కాని కరణం ఏమి చేస్తున్నాడు తనకు యివ్వవలసిన మామూలు పది రూపాయలు యివ్వకపోతే అయిదురూపాయిల శిస్తును యాభై రూపాయలని వ్రాస్తాడు 50 రూపాయలున్న దానిని 120 రూపాయలు అంటాడు ఎంతమంది మారినప్పటికీ ఈ ప్రపంచంలో కరణాన్ని ఎవరూ కదిలించలేరు ఈ దొంగతనం పట్టుకోవాలంటే రివిన్యూ యినస్పెక్టరు ఏమి చేస్తున్నాడు తహసీల్దారు ఏమి చేస్తున్నాడు డబ్బు తినేశారంటే అందులో రివిన్యూ యినస్పెక్టరుకి పావలా వాటావుంది అందుచేత కాస్సేపు కూర్చుని వెళ్లిపోతాడు వెయ్యి రూపాయలు తినేస్తే అందులో 500 రెవిన్యూ యినస్పెక్టరుకి యిచ్చి 500 తాను తింటాడు కరణం ఆ విధముగా కాకుండా ఎంత ఖర్చయినా సరే శిస్తులను గురించి ఒక పుస్తకం యిచ్చి "గున్నయ్యా, నీ భూమి యింతుంది, నువ్వు యింత శిస్తుకట్టాల నువ్వు చచ్చినంతకాలం నీ పిల్లలు నువ్వు ఇలా కట్టుకో" అని చెప్పాలి మొన్న లెవీ తీసివేసిన సందర్భంలో రైతులు యింటింటా బ్రహ్మాగురించి పండుగ చేసుకున్నారు అదేవిధముగా శిస్తు వసూళ్లలో అన్యాయం జరగకుండా చూస్తారని ముఖ్యమంత్రిగారిని ప్రార్థిస్తున్నాను కరణం డబ్బు తింటే రెవిన్యూ ఇనస్పెక్టరునికూడా ఉద్యోగంలోంచి తీసివేస్తాం అంటే జాగ్రత్తగా ఉంటారు ఆవిధముగా చేయాలని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను N.G.Os. గురించి అపోజిషనువారు చెబుతున్నారు ఈరామరాజ్యంలో బ్రహ్మరాజ్యంలో కరువు పరిస్థితుల దృష్ట్యా వారు పది రూపాయలు అడిగినప్పుడు రెండురూపాయలైనా ఇచ్చి వారి మన్ననలు నూటికి నూరు పాళ్లు పొందాలి అనేక కార్యకలాపాలలో తాలూకాలకు వెళ్లినప్పుడు రెవిన్యూ ఇనస్పెక్టర్లు మా సంగతి ఏమిటని అడుగుతున్నారు మేము ప్రతి తాలూకాలోను చిన్న ఉద్యోగులను చూస్తున్నాం వారికి ఏమీ చెప్పలేకుండా ఉన్నాం N.G Os. కోర్కెలను నెరవేర్చాలని వారి మన్ననలను నూటికి నూరుపాళ్లు పొందాలని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను. ఈశాసనసభాకాలంలో నేను చెప్పిన విషయాలమీద మంత్రిగారు ప్రతినియోజకవర్గం గురించి అపోజిషనువారిని కూడా పిలిపించి "మీ ఏరియాలో ఏమి జరిగింది, ఇంకా ఏమి చేయాలి ?" అని ప్రతి నియోజకవర్గం నుంచి రిపోర్టు తెప్పించుకుని ఆ రిపోర్టు తమదగ్గర ఉంచుకుని ఈసంవత్సరకాలంలో మన కాలంలో ఇది చేశామని చెప్పుకోవడానికి అవకాశం కలుగజేయాలి. మంత్రివర్గం సభ్యులందరిని సమావేశపరచి వా అందరిని పిలిచి ఆ అవకాశం కలుగజేస్తారని వినయపూర్వకంగా ప్రార్థిస్తూ ఈఅవకాశం ఇచ్చినందుకు తమకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పేట బాపయ్య :—అధ్యక్ష మహాశయా, ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెట్ను బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు దీనిలోఉన్నటువంటి మంచి విషయాలుకూడా వారు మెచ్చుకోక పోవడం చాల విచారంగాఉంది ఎందుచేతనంటే ఈసంవత్సరం మనదేశంలో వచ్చినటువంటి అనావృష్టివల్ల మనదేశం ఎటువంటి చిక్కులపాలైనదో పంటలు ఏవిధముగా పోయినవో రైతులు ఏవిధముగా కష్టపడుతున్నారో తెలిసిన విషయమే మంత్రిగారు తమ ఉపన్యాసం లో చిత్తూరు, అనంతపురం, నల్లగొండ ఖమ్మం ఈ నాలుగు జిల్లాలో చాలా నష్టపడ్డాయని చెప్పారు. కానయితే నేను వారికి మనవిచేస్తున్నాను ఈనాలుగు జిల్లాలేకాదు రాష్ట్రం అంతా నష్టపడ్డది నాటి ఒనరులున్న డెల్టా ప్రాంతంలో కొద్ది ప్రదేశం తప్ప తక్కిన చోట్ల అంతటా 60 సంవత్సరాలు లోగా ఎప్పుడూ అటువంటి అనావృషి రాలేదు చాలా నష్టపడిందని అందరికీ తెలిసిన విషయమే వారు ఆ నాలుగు జిల్లాలైనా చెప్పారు అటువంటి పరిస్థితులలో మన ప్రభుత్వం శిస్తు రెమిషన ఇవ్వవలసివచ్చింది కోట్లరూపాయలు శిస్తు రెమిషను ఇవ్వవలసివచ్చింది అయినప్పటికీ ఆ శిస్తు రెమిషను ఇస్తూ కూడా క్రొత్తపన్నులులేకుండా, ఈసంవత్సరం ఎంతో నష్టంతో ప్రారంభమైనప్పటికీ క్రొత్త పన్నులు లేకుండా బడ్జెటును సక్రమంగా తెచ్చినందుకు శ్లాఘించాలి మంచిపనులు చేసినా శ్లాఘించక పోవడం ప్రతిపక్షనాయకులకు అలవాటు విమర్శించడం వారికి పరిపాటి కాబట్టి వారు శ్లాఘించకపోయినా నాకు బాధలేదు కాని ప్రతి ఒక్కరు ఈస్థితిలో క్రొత్తపన్నులు లేకుండా బడ్జెటును తయారుచేసినందుకు శ్లాఘించాలి నేను శ్లాఘిస్తున్నాను ఆవిషయమే కాదు వైద్యం ఆరోగ్యం విషయంలో ఎంతో అవసరమైనవి లోపించిఉన్న సందర్భంలో మనం deficit లో ఉన్నప్పటికీ మంత్రిగారు తమ ఉపన్యాసంలో కొన్ని ఆసుపత్రులలో పడకలు పెంచుతామన్నారు రెండు మూడు బడ్జెటులనుండి నేను ప్రార్థిస్తూ వచ్చాను చిన్నచిన్న తాలూకా ఆసుపత్రులలో ఎక్సురేప్లాంటు ఉండాలని ఎక్సురే లేకపోతే ఏమి జరుగుతుందంటే ఎవరైనా కాలువిరిగి ఆసుపత్రికిపోతే వందమైళ్ళు రెండువందలమైళ్ళ దూరంలోఉన్న పెద్ద ఆసుపత్రికి వెళ్లవలసి వస్తుంది అటువంటి పరిస్థితులలో ప్రతి తాలూకా ఆసుపత్రిలో ఎక్సురేప్లాంటు కావాలని కోరినాము అటువంటి ఎక్సురేప్లాంటు పెడతామని వారు సెలవిచ్చారు అది చాలా సంతోషమైన విషయము అదే కాకుండా ఇంకా కొన్ని విషయాలు దీనిలో ప్రతిపక్ష నాయకులు చూడలేదు మనకు విద్యుచ్ఛక్తి ఎంతో అవసరం వ్యవసాయం అభివృద్ధి చేసుకోవాలంటే విద్యుచ్ఛక్తికావాలి ఇప్పుడు విద్యుచ్ఛక్తి కొరతగా ఉంది గ్రామాలలో విద్యుచ్ఛక్తి 10%cut చేసుకుంటున్నాము నిన్న పేపర్లు 15%cut చేస్తారన్నారు అయినప్పటికీ ఈ సంవత్సరంలో 700 గ్రామాలకు విదుచ్ఛక్తి సప్లయి చేస్తామని తరువాత 13,500 గ్రామాలక బావులు పంపుసెట్సుకి విద్యుచ్ఛక్తి సప్లయి చేస్తామని సెలవిచ్చారు చాలా సంతోషమైన విషయము.

విద్యుచ్ఛక్తి గ్రామాలకు కావాలి గ్రామాలలో electrification కాకుండా వ్యవసాయాభి వృద్ధికి చాల అవసరము 1964-65 లో ఇన్ని గ్రామాలకు విదుచ్ఛక్తి ఇచ్చాము అని చెప్పారు ఇన్ని గ్రామాలలోని బావులకు పంపుసెట్సుకు విద్యుచ్ఛక్తి ఇచ్చామని చెప్పారు అదంతా అమలు జరగలేదు కాగితముమీద చూస్తే ఇచ్చినట్లుగా వుంటుంది కాని గ్రామాలకుపోతే అక్కడున్న బావులకు విద్యుచ్ఛక్తి ఇచ్చారా అంటే లేదు గ్రామాలలోవున్న బావులకు విద్యుచ్ఛక్తి supply అవుతున్నదాలేదా అనేది చూడవలసి వుంటుంది రైతులు వారికి కావలసిన మోటార్లు కొనుక్కోవాలి లేకపోతే ఎట్లా విద్యుచ్ఛక్తి సప్లై చేస్తాము అని అడుగుతారు, చాలమంది రైతులు మోటారు కొనుక్కొన్నవారు

వున్నారు వారికి సప్లై చేయడములేదు. కొత్తగా కొనుక్కోవాలని అనుకొనేవారు కొనుక్కొన్నవారికి సప్లై చేయలేదు మనము మోటార్లు కొనుక్కోవడమువల్ల డబ్బు నష్టపడ్డము తప్ప మరేమీ లేదని వారు కొనుక్కొనడములేదు చిన్న ఉద్యోగస్తులు చేసే ఈజాప్యము విషయమాలోచించాలి

ఇక మైనరు ఇర్రిగేషను మొదటనుంచి మన ప్రభుత్వము చాల శ్రద్ధతీసుకొంటున్నది సద్య ఫలితము రావాలంటే దానివల్లనే వస్తుంది ఎన్నో చిన్నచిన్న స్కీములను ప్రభుత్వము sanction చేస్తుంది. ఒక విషయము ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను మైనరు ఇర్రిగేషను స్కీము ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంటు తయారుచేస్తుంది. ఆ డిపార్టుమెంటునుంచి construction కి వచ్చేటప్పటికి regular department చేయవలసి వుంటుంది ఇన్వెస్టిగేషన్ వారికి regular department వారికి సంబంధము సరిగా వుండక లాభము కలుగని పరిస్థితులు ఏర్పడుతున్నవి మా నియోజకవర్గము లో ఇటువంటి 3,4 స్కీములున్నవి అవి ఏమి అయినది తెలియదు సక్రమముగా నీరు సప్లై కావడములేదు ఈ విషయాలు సక్రమముగా చూడవలసినదని క్రింది ఉద్యోగస్తులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను నాగార్జునసాగర్ ప్రాజెక్టు తయారవుతున్నది 1966లో 10 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని అంటున్నారు సంతోషమే నీరు ఇస్తారు. కాని రైతులు భూములను తయారు చేసుకోవాలికదా లేకపోతే నీరు ఇచ్చినప్పటికి ఏమి లాభమవుతుంది అందువల్ల రైతులు భూములను పంటకు తయారు చేసుకోడానికి కావలసిన సహాయ సహకారాలు ప్రభుత్వము చేయవలసి వుంటుంది Right Canal area వారికి Land Mortgage Bank అప్పులు ఇస్తుందని తెలుస్తున్నది Left canal area వారికి అటువంటి సహాయము కల్పించడము లేదు ఆ భూములు అలాగే వున్నవి కాని బాగు చేసుకొనడము జరగడము లేదు అందువల్ల left canal area రైతులకుకూడ సహాయము అందేట్లు చూడవలసిన బాధ్యత ఎంతో వున్నది ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వము ఎక్కడికో పోతున్నది. సోషలిజం వైపు నడవడము లేదు. వెనుకకు నడుస్తున్నదనే విమర్శ చేశారు.

ఇక అటవీ శాఖ గార్డులు, ఇంకా చిన్న చిన్న ఉద్యోగస్థులను చూసేవారులేరు వారికి కరువు భత్యాల లేవు అలవెన్సులు లేవు కాని మంత్రిగారు ఈ బడ్జటులో అటవీశాఖలోవున్న చిన్న ఉద్యోగస్తులందరికి కరువు భత్యము, జీతము అలవెన్సులు సవరించడము విషయము ఆలోచించ బడుతుందని చెప్పారు. ఇది ఎంతో ఉదారమైన విషయము ఎంతో కటకటగా తయారవుతున్న ఈ సమయములో ఇటువంటి సహాయము చేస్తామని చెప్పడము ఎంత మంచి విషయమో ఆలోచించాలి. కోర్టుల పునర్నిర్మాణము విషయము చెప్పారు ఇది చాల అవసరమైనది తాలూకా స్థాయిలో సివిల్, క్రిమినల్ కోర్టులు లేక పోతే అక్కడున్న ప్రజలుకూడ దూరములో వున్న కోర్టులకు వెళ్లడము కష్టమైన పని. ఇప్పటికైన ప్రభుత్వము గుర్తించి ప్రతి తాలూకా లోను మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులను ఏర్పాటు చేసినందుకు చాల సంతోషము దీనిలో ఎక్కువ లాభపాటిగాలేవు అని, హైకోర్టుమీద ఆధారపడి కొన్ని తాలూకాలను మినహాయింపు చేశారు అందువల్ల అలాకాకుండా ప్రతి తాలూకాలో కూడ తప్పకుండా మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులను పెట్టడానికి ప్రభుత్వము ఆ శాఖ మంత్రిగారికి చెప్పి, వారి ద్వారా ఇది చేయించ వలసినదని కోరుతున్నాను

మా కృష్ణాజిల్లాకు సంబంధించి బుడమేరు వరదల విషయము ప్రతి సంవత్సరము వస్తున్నదే ఈ సంవత్సరము వర్షాలు చాల తక్కువ కావడమువల్ల బుడమేరు వరదలవల్ల బాధలేక పోయినది పెద్ద నష్టము ఈ ఏడు కలుగ లేదు ప్రతి సంవత్సరము లక్షల ఎకరాలు ఈ వరదలవల్ల నష్టపడి, పంట పోవడం రైతులకు రెమిషన్ ఇవ్వడము జరుగుతున్నది ఈ విషయములో చాల కాలము నుంచి ఆందోళన జరుగుతున్నది దానికి మిత్రా కమిటీ వచ్చి ఎంక్వయిరీ చేసి ఏదో ఒక రిపోర్టు ఇచ్చినది ఆ రిపోర్టు ఏ స్థితిలోవుంది ? దానిని ప్రభుత్వము పరిశీలన చేసినదా, దాని ప్రకారము బుడమేరు రిజర్వాయరు విషయము ప్రభుత్వ ఆలోచనలో వున్నదా, ఈ విషయము కూడ మంత్రిగారు తమ బడ్జెటు స్పీచులో చెప్పి వున్నట్లయితే కృష్ణా జిల్లా ప్రజలకు ఎంతో ఆనందముగా వుండేది అది లేకపోవడమువల్ల చాల విచార పడుతున్నాము

ఇక N.G.Os విషయము వారు ఆందోళన చేస్తున్నారు వారి ఆందోళన సక్రమమైనదని ప్రభుత్వము కూడ గుర్తించినది కాని మన ఆర్థిక పరిస్థితులను బట్టి ఎంతో కొంత సహాయము చేయాలని ప్రభుత్వము చెప్పడము సంతోషించిచ తగిన విషయము ఆందోళన పెరగకుండా ఆ ఇచ్చే సహాయము ఇన్నికోట్లు ఇస్తాము మద్రాసువారితో సమానముగా ఇస్తామని కాని, కేంద్రప్రభుత్వ ఉద్యోగులతో సమానముగా ఇస్తామని కాని ఒక నిరయానికివచ్చి త్వరగా ప్రకటిస్తే ఆందోళనలేకుండా పోతుంది దాని వల్ల ఎంతో మేలు జరుగుతుంది ఎట్టి వడిదుడుకులు లేకుండా పోతుంది కాబట్టి ఆ విషయము ఆలోచించాలని కోరుతున్నాను

ఆహార విషయములో మనరాష్ట్రములో పెద్ద ఆందోళన రాకపోయినప్పటికి ఇక్కడ కూడ ఆందోళనవుంది. డెల్టా ప్రాంతాలలో లేకపోయినప్పటికి మెట్ట ప్రాంతాలలో ఆహారము కొరతగావుంది మార్చినెలవరకు అంత ఆందోళన లేకపోవచ్చు ఏప్రిల్ నెల వస్తే మెట్టగ్రామాలలో ఆందోళన వస్తుంది అక్కడ ధాన్యములేదు బియ్యములేని కారణమువల్ల చాల గొడవలుగా వున్నవి అందువల్ల ప్రతి గ్రామము లోను ఒక చౌక డిపోను పెట్టించవలసినదని కోరుతున్నాను అలా పెడితే ప్రజలు కొనుక్కోటానికి అవకాశం వుంటుందని చెబుతున్నాను అయినా అటువంటివి ప్రతిచోట ఏర్పాటు చేయటం చాలా కష్టం అని చెబుతున్నారు ఎవరైనావచ్చి లైసెన్సులు తీసికొంటారు. ఎలాగైనా గ్రామాలలోకూడ బియ్యం సప్లయి చేయించటానికి ప్రయత్నించాలని మనవిచేస్తున్నాను గ్రామాల్లో పంట పండించే రైతులలో చాలామందికి తాము పండించేపంట తమకే పరిపోదు వారు గాక గ్రామాల్లో వ్యవసాయ కూలీలు ఇతరులు అనేకమంది వుంటారు వీరందరికీ ఎలాగైనా ధాన్యం సప్లయి చేసేట్లు చూడాలని కోరుతున్నాను ఇంతేగాక ఆప్రాంతంలో నీటిసమస్యకూడా ఎక్కువగా వుంది మెట్టప్రాంతాల్లో మరీ విపరీతంగా వుంది ముఖ్యముగా నా నియోజకవర్గం అయిన తిరువూరు తాలూకాలో త్రాగటానికి మంచినీరుకూడాలేదు గ్రామాల్లో ఒకటి రెండు బావులువుంటే అక్కడనుంచే ప్రజలందరూ నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితివుంది పంచాయితీరాజు మంత్రిగారు ఒక స్కీము పెట్టారు. ప్రతి పంచాయితీలోను tank ఏర్పాటుచేసి protected water supply చేసే స్కీము ఒకటి ప్రవేశపెట్టారు. అది ఏమైందో తెలియదు తిరువూరు గ్రామంలో మంచినీరు తెచ్చుకోవాలంటే గ్రామానికి రెండుమైళ్ల దూరంలోవున్న ఏటిదగ్గర వున్న బావినుండి తెచ్చుకోవాలి. ఈవిధంగా మార్చి ఏప్రిల్ రెండు నెలలూ అవస్థ పడాలి ఇవన్నీ పంచాయితీలు చేయాలంటే

కష్టం వాటికి వచ్చే ఆదాయం తక్కువ సమితులుకాని, జిల్లా పరిషత్తులు కాని ప్రత్యేకం మంచినీటి కోసం పంచాయితీలకు కొంత కేటాయించాలి మంత్రిగారు దాని గురించి ప్రత్యేకశ్రద్ధ తీసికోవాలని కోరుతున్నాను

ఇక R T.C. బస్సుల విషయం వుంది తిరువూరులో ఒకబస్‌డిపోకూడా పెట్టారు R.T C మీద చాలా విమర్శలు వస్తున్నాయి కాని అంతా R.T C నే అన్నా లాభంలేదు తిరువూరు—మధిర అనేరోడ్డు వుంది 16 మైళ్లరోడ్డు తిరువూరు ఏరియాలో 4 మైళ్ల రోడ్డు కంభం ఏరియాలోవుంది ఈనాలుగుమైళ్ళు హైవేస్‌వారిక్రిందవుంది 16 మైళ్ళు రోడ్డు జిల్లా పరిషత్‌క్రిందవుంది జిల్లా పరిషత్తువద్ద డబ్బులేని కారణంగా ఆరోడ్డును బాగు చేయటంలేదు చిన్నచిన్న కల్వర్ట్స్ కట్టటానికి వీలుగా, బస్సులు నడవటానికి వీలుగా ఆరోడ్డును వేయాలి రోడ్డు బాగాలేనందువల్ల బస్సులు దెబ్బతిని మాకు నష్టం వస్తున్నది రోడ్డు బాగుచేయిస్తే ఎక్కువ బస్సులు నడుపుతాము అని R.T C. వారు అంటున్నారు కనుక ఈరోడ్డునుకూడ హైవేస్‌వారు తీసికోవాలని మనవిచేస్తున్నాను దానిని నేను కర్నూలులో వున్నప్పటినుండి కోరుతూనేవున్నాను ఇది చాలా పెద్దరోడ్డు ఎక్కువ ట్రాఫిక్‌వున్నరోడ్డు దానిని తీసికోవాలని కర్నూలునుండి చెబుతూనే వున్నాను అయినా ఏవో చిన్నచిన్న రోడ్లను తీసికొన్నది కాని ఈ 16 మైళ్లరోడ్డును మాత్రం తీసికోలేదు ఈసంవత్సరం అయినా హైవేస్‌వారు ఈ రోడ్డును తీసికొని ప్రజలకు ప్రయాణ సౌకర్యం కలుగ చేయాలని కోరుతున్నాను

బెజవాడలో పెద్ద హాస్పటల్ పెడతారని ప్రజలు ఎంతోకాలంనుండి ఆశతో ఎదురు చూస్తున్నారు అనేకసార్లు మంత్రిగారు యాక్స్‌ప్టెన్స్ ఇచ్చారు మొన్న ప్రశ్నోత్తరాల సమయంలో మాత్రం అది వున్నట్లుగా చెప్పలేదు ఆంధ్రదేశానికి నడిబొడ్డు అయిన విజయవాడలో సరైన హాస్పటల్ లేదంటే అది ఆంధ్రదేశానికి కంతకూ అపకీర్తి అని మనవిచేస్తున్నాను 20 మైళ్ళ దూరంలోనున్న గుంటూరులో వుండవచ్చు అయినా బెజవాడలో పెద్ద హాస్పటల్ వుండటం అవసరం పారిశ్రామికంగా బెజవాడ ఎంతో అభివృద్ధి అవుతుందని ఆర్థిక మంత్రిగారు అనేకసార్లు చెప్పారు అటువంటిచోట పెద్ద హాస్పటల్ ఒకటి లేకపోతే ప్రజలు ఇబ్బంది పడతారు అక్కడ కళాశాల కావాలని కోరటం లేదు హాస్పటల్‌కు కావలసిన భూమినికూడ సేకరించటం జరిగింది అది ఎందుకు వెనక్కి పోయిందో విచారించి ఆర్థికమంత్రిగారు బెజవాడలో పెద్ద హాస్పటల్ ఏర్పాటు చేయటానికి పూనుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసికొన్నాను

శ్రీ కె సీతయ్య గుప్త (బెగంబజారు) —— —అధ్యక్షా ? ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు రు 31 లక్షల మిగులు బడ్జెటును ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలర్పిస్తున్నాను ఇండస్ట్రీస్ డిపార్టుమెంటువారు ఇండస్ట్రియలిస్ట్సుకు కోటా ఇదివరకు direct గా ఇచ్చేవారు ఇప్పుడు ఆపద్ధతిని తీసివేసి రామెటిరియల్ సర్వే సెంటర్ అనేదానిని ఏర్పాటుచేశారు. డిపార్టుమెంట్‌ద్వారా ఇచ్చినప్పుడు పెద్ద మొత్తాల కోటాతెచ్చుకోటానికి వీలు వుండేది, Imported కాని, indigenous కాని, ఇప్పుడాపద్ధతిని పూర్తిగామార్చి raw material survey centre ద్వారా, ఇస్తున్నారు అందువల్ల టన్నుకు 75 రూపాయలు నష్టం వస్తున్నది. అంతేగాక సమయానికి చిక్కటంలేదు. All India వారు M.M.T.C ని ఏర్పాటు చేశారు. దానిద్వారా తెప్పించి

ఇక్కడకు పంపిస్తున్నారు ఇందువల్ల టన్నుకు 75 రూపాయలు నష్టమవటం, సకాలానికి రాకపోవడం జరుగుతున్నది కనుక కోటా సర్టిఫికెట్ఇచ్చి direct గా తెచ్చుకొనే పద్ధతివుంటే బాగుంటుంది. కోటా పంపకంలో officials వుంటున్నారు కనుక దానిలో non-officials ను కూడా వేయాలని కోరుతున్నాను ఇక ఆహారసమస్యకు సంబంధించి మనదేశంలో మొత్తంమీద కరువు పరిస్థితులున్నట్లు మనం గమనించాము ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాలలో పరిస్థితి మరీ విపరీతంగావుంది City లో rationing ప్రవేశపెట్టిన తరువాత కొంత శాంతియుత వాతావరణంలో నడుస్తున్నది జిల్లాలనుండి గ్రామాలనుండి Food Corporation ద్వారా ప్రభుత్వం ధాన్యం సేకరిస్తున్నది కాని గ్రామాలలో తినటానికి ఒక్కగింజకూడా వుండటంలేదు కంట్రోలు ధరకుగాక ఇంకా ఎక్కువ ధరకైనా దొరకటంలేదు ఎంత కరువువచ్చినా మిగులురాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్‌లోని ఈపరిస్థితిని ప్రభుత్వం గట్టిగా ఆలోచించాలని కోరుతున్నాను

హైదరాబాదు, సికింద్రాబాదులలో అగ్రికల్చరల్ మార్కెటు ఉన్నది అది పెద్దమార్కెట్టు. కూరగాయలకు, పండ్లకు cold storage చాల అవసరం కమిషన్ ఏజంట్లు నిల్వచేసి లాభాలుగడిస్తున్నారు వ్యవసాయదారుడు లాభకరంగా ఉండాలని, అగ్రికల్చరల్ మార్కెట్ల చైర్మన్‌గా అట్టి స్టోరేజి అవసరం అని నేను అన్నాను అప్పుడు మంత్రిగారు ఒప్పుకొన్నారు ఈ వెజిటబుల్ మార్కెట్లు మిరియాలమండి, సబ్జిమండి, సికింద్రాబాదులలో ఉన్నాయి అందుచేత cold storage ఏర్పాటు చేయాలని కోరాను అలాచేస్తే అవి అమ్ముకోవడానికి వాళ్లకు అవకాశం ఏర్పడుతుంది ఉదాహరణకు ఆలుగడ్డ ఉంది క్రొత్తమీద అవి నాలుగు మణుగులు ఉంటే తర్వాత రెండురోజులకు బరువు తగ్గిపోతుంది దీనివల్ల వ్యవసాయదారుడుకు నష్టం వస్తుంది అలాగే సరకు కూడ పాడైపోకుండా ఉండుటకుకూడ cold storage చాల అవసరం మార్కెట్టు డబ్బుతో 250 టన్నులది ఒక్కొక్క మార్కెట్టుకు ఏర్పాటుచేయాలని టెండర్లను పిలిచారు అది మార్కెట్టు డబ్బుతో ఏర్పాటుచేసినదే ప్రభుత్వం దానిని reject చేసి ఒక individual కు ఇచ్చారు అగ్రికల్చరల్ మార్కెట్టుకు ఇవ్వకుండా, ఒకవ్యక్తికి ఇచ్చారు మా ప్రపోజల్సును Hyderabad Co-operative Marketing Society కూడ మంచిది అని అన్నది ఈవిషయములో మంత్రిగారిని ఆలోచించాలని కోరుతున్నాను సెంట్రల్ వేర్‌హౌస్‌కు ఒక పెద్ద ప్లాంటు (Plant) ఏర్పాటుచేస్తున్నాము అన్నారు దానివల vegetable growers కు పెద్ద లాభకరంగా ఉండదు. అది ప్రభుత్వంయొక్క డబ్బుకానప్పుడు ఎందుకు మంజూరు చేయకూడదు అని అడుగుతున్నాను.

కార్పొరేషన్‌కు 10 లక్షలు గ్రాంటు ఇచ్చారు అందుకు మంత్రిగారికి ధన్యవాదములు కాని కార్పొరేషన్ ఏవిధంగా నడుస్తున్నదో ఆలోచించాలి ఇప్పుడు ఉన్నటువంటి రోడ్లు, ఇంకా నాలుగు సంవత్సరాలు పోయేసరికి నగర అవసరాలకు సరిపోవు దీనిని ఎవరైనా ఆలోచిస్తున్నారా? సుల్తాన్ బజారు—కోటిదగ్గర, రెసిడెన్సీని ఆనుకొని మడిగలు కట్టారు అక్కడ ప్రస్తుతము ఉన్నరోడ్డే చాల ఇరుకుగా ఉన్నది ఆ మడిగలు కట్టక, రోడ్డును పెద్దగాచేసినట్లయితే చాలా బాగుండేది Grand Road అయి ఉండేది. Master Plan ను సక్రమంగా అమలు జరపడంలేదు ఒక్కదగ్గర ఐదు అడుగులు అంటున్నారు ఇంకొకదగ్గర 10 అడుగులు వదలాలని అంటున్నారు. వీటిని సరిగా

అమలుచేస్తున్నట్లు కనబడడంలేదు, ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు చేస్తున్నారు Master Plan ను ఎదురుగా పెట్టుకొని, ఎట్టి సిఫారసువచ్చినా, వినకుండా కార్పోరేషన్ పనిచేయాలని కోరుతున్నాను ఇంకో పదిసంవత్సరాల్లో సిటీ పెద్దగా పెరిగిపోతుంది అప్పటికి ప్రస్తుతం రోడ్లు సరిపోవు కలకత్తా, బొంబాయి నగరాలలో, రోడ్లు సరిపోక Upper Bridges వగైరాకట్టి, జనసమ్మర్దాన్ని meet అవుతున్నారు

ప్రతిపక్షనాయకులు చాలా చెప్పారు అది వారిధర్మం చెప్పవలసినదే? ప్రొహిబిషన్ గురించి ప్రస్తావన వచ్చింది. స్వరాజ్యంవచ్చి 18 సంవత్సరాలు అయింది ఈ ప్రొహిబిషన్ పెట్టడంవల్లనే బీదలు కొంత తినగలుగుతున్నారు అంతా త్రాగుతున్నారని అంటే, అది నమ్మశక్యంకాదు, ఎవరో పెద్దవాళ్లకు అందుబాటులోఉండి త్రాగితే త్రాగవచ్చు బీదలకు మద్యం అందుబాటులోలేదు దొంగతనంగా త్రాగుతున్నారు అంటే, ఆవిధంగా ఎంతమంది త్రాగుతున్నారు? ఏకొద్దిమందో తప్ప అందరికి ఆ దొంగసారా అందుబాటులోలేదు.

గోవధ నిషేధచట్టం తేవాలని, పిడతల రంగారెడ్డిగారు పి సి సి అధ్యక్షులుగా ఉన్నప్పుడు, సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగాఉన్నప్పుడు పెద్ద ఆందోళన జరిగింది ఒక మహానుభావుడు 40 రోజులు ఉపవాసం చేయడం జరిగింది తరువాత బిల్లు సెలక్టు కమిటీలోఉంది అసెంబ్లీకి తెస్తాము అన్నారు. ఐదు సంవత్సరాలు గడువు అయిపోవుటచేత ఆ అసెంబ్లీ అయిపోయింది కాని ఇంతవరకు గోవధ నిషేధం బిల్లు తేలేదు గో సంపద అభివృద్ధి కానిదే ఆహారసమస్య పరిష్కారంకాదు. గోవులు, ఎద్దులు లేనిదే మనం బ్రతకలేము ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలము అని చెబుతాము. ఈ గోసంపద అభివృద్ధి అయితే దేశమునకు ఆహార స్వయం సమృద్ధిని సాధిస్తుంది అందుచేత గోసంరక్షణ జరగాలి. ఇందులో ప్రభుత్వం ఎందుకు శ్రద్ధతీసుకోవడంలేదో అర్థం కావడంలేదు పోనీ కనీసం కార్పొరేషన్‌వరకు అయినా అది చేయవచ్చు వారైనా ఎందుకు చేయరో అర్థంకాదు గోసంరక్షణ విషయంలో తగినచర్య వెంటనే తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పాఠశాలలకు ప్రభుత్వం గ్రాంట్సు ఇచ్చి వాటి ఖర్చులను పూర్తిగా భరిస్తోంది. పిల్లలదగ్గర స్కూలు ఫీజు తీసుకోనక్కరలేకుండా, ఆ మొత్తాలనంతా ప్రభుత్వమే పాఠశాలలకు ఇస్తున్నది కాని కొన్ని పాఠశాలల్లో compulsory donation Rs. 100, Rs 200 రూపాయలు తీసుకుంటున్నారు ప్రభుత్వ గ్రాంట్లను పూర్తిగా తీసుకొంటూ, ఈ డొనేషన్సును చాలా సాహసంగా తీసుకొంటున్నారు. అంత పైకం విరాళం పేరుతో బీదవాళ్లు ఎలా ఇవ్వగలరు? గొప్పవారు ఇస్తే ఇచ్చుకోవచ్చు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—కొన్ని స్కూళ్లలో తీసుకొంటున్నారా? అన్ని స్కూళ్లలో కూడానా?

శ్రీ కె. సీతయ్య గుప్త — కొన్ని స్కూళ్లలో మాత్రమే అవి చాలా పెద్దస్కూళ్లు లక్షల రూపాయలు ప్రభుత్వంనుంచి తీసుకొంటూ ఇంకా విరాళాల రూపంలో విద్యార్థులనుంచి వసూలు చేస్తున్నారు. ఈవిధంగా వసూలుచేసే డబ్బును దుర్వినియోగం చేస్తున్నారు. అట్టి పరిస్థితిల్లో, అటువంటి స్కూళ్లకు గ్రాంటులు ఆపుచేసి అయినాసరే, ఆపద్ధతిని మానిపించాలని కోరుతున్నాను.

ఇక్కడ ప్రస్తుతం P.W.D మంత్రిగారులేరు మొన్ననే call attention motion కూడ వచ్చింది నగరంలో నీటి సప్లయి చాలా అధ్వాన్నంగాఉంది ఒక్కొక్క బస్తీలో గుంటలు త్రవ్వి నీళ్ళు తీసుకుంటున్నారు

మాచ్‌కండ్ వస్తే సికింద్రాబాద్‌కు సమృద్ధిగా వస్తుందని అంటున్నారు హైదరాబాదు విషయం మన మంత్రిగార్కి represent చేసుకుంటే additional connection కు 3 లక్షల రూపాయలు అవుతుందన్నారు ఆప్రకారంగా భేగంబజారు, ఫీలుఖానా ఇంకొక సౌకర్యం ఏర్పడుతుంది కాని 8 మాసాలు అయిపోయింది నేను ఎన్నిసార్లు అడిగినా ఇంతవరకు సరియైన జవాబు చిక్కలేదు కాని ఇప్పుడు ఏమంటున్నారంటే అది under consideration లో వుందని అంటున్నారు మనం ఎంతో డబ్బు taxes రూపంలో వసూలుచేస్తున్నా ప్రజలకు నీటి ఇబ్బంది అట్లాగేవుంది City లోనే పరిస్థితి ఇట్లావుంటే మూలవున్న పల్లెల సంగతి ఎట్లా వుంటుందో ఆలోచించాలి దీని గురించి ప్రభుత్వం ఆలోచించాలి ఈనాడు నీటికి ఎంత ఇబ్బందిగా వుందో అందరికీ తెలుసు దీనిమీద ఆ నియోజకవర్గంయొక్క M.L A వారు ఒక call attention motion తీసుకువచ్చిన విషయం మీకు తెలుసు అందుకు తగినశ్రద్ధ ప్రభుత్వం తీసుకుంటుందా అని నేను అడుగుతున్నాను

అధ్యక్షా? ఇప్పుడు ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి ఒక సంవత్సరమయితే అందరిదృష్టి ఎన్నికల మీదే వుంటుంది ఈ budget session ఆఖరుదే అయితే మీమనస్సులో వున్నది ఏమిటో చెప్పాలని Opposition Leaderగారు అడుగుతున్నారు కాని అది ఎంత వరకు సమంజసమో ఆలోచించాలి

వ్యవసాయదారులమీద income tax వేయమని opposition leader చెబుతున్నారు మంచిదే అయితే ఈనాడు వ్యవసాయదారుల కష్టాలు ఎట్లా వున్నాయో మనం ఆలోచించాలి ఈనాడు, 5 ఎకరాలు, 6 ఎకరాలు, 20, 25 ఎకరాలు వున్నవాళ్ళకూడా వారికుటుంబాలు పోషించడం చాలా కష్టంగావుంది ఆంధ్రప్రాంతంలో కూడా అట్లాగే వున్నది ఆంధ్రప్రాంతంలో delta area లో ఎకరానికి 20, 25 బస్తాలుపండే వారి పిల్లలకు higher education ఇచ్చే పరిస్థితిలోలేరు వాళ్ళు contract ద్వారానూ, ఇతరంగాను డబ్బు సంపాదించుకుని ఏవో తంటాలు పడుతున్నారు. Agriculturists మీద income tax వేస్తే దానిమీద ఎంత లాభం వస్తుందో అట్లా వుంచి చూస్తే corruption తప్ప మరొకటి వుండదని మనవిచేస్తున్నాను వాళ్ళు మీద అంత tax వేయాలంటే ప్రజలు ఏమని అనుకుంటారో మనం ఆలోచించాలి ఇంకా ఎన్నో అవకాశాలు వున్నాయి మనదేశంలో 10 మంది దాకా పెద్దపెద్ద industrialists వున్నారు వారిమీద వసూలుచేసే ఆలోచనచేయకూడదా అని నేను అడుగుతున్నాను. నైజాంలాంటివాళ్ళు వున్నారు నైజాంవద్దవున్న బంగారం ప్రపంచములో ఎవరివద్దలేరు అందుచేత వాళ్లమీద పన్నులు వేయండి అని suggestion ఇవ్వండి. కాని ఈనాడు వ్యవసాయదారులపై income tax proposal కు నేను వ్యతిరేకిస్తున్నాను ప్రభుత్వం దీనిని ఆలోచించాలని కోరుతున్నాను. వ్యవసాయదారులపై income tax వేసే position లో మనం లేమని

Finance Minister గారు చెప్పాలి ఎందుచేతనంటే దేశములో దొంగతనంగా రాజులు, మహారాజులు, నవాబులులాంటివారు త్రాగుతూవుండవచ్చు కాని బీదవారు ఎంత బాగుపడ్డారో మనం ఆలోచించాలి మనకు పేదవాళ్లమీద శ్రద్ధవుంటే ఈ prohibition తెలంగాణాలో తీసివేయాలని మనం కోరుతూవుంటే ఆంధ్రలో తీసివేయండి అని చెప్పడం ఏమిబాగుండదు control కాకపోతే, కానూను చేసిన తర్వాత అది సరిగా అమలు జరుగకపోతే కట్టుదిట్టాలు ఎక్కువ చేయండి అని అడిగితే చాలామంచిది ప్రజా ప్రతినిధులంకదా, స్వాతంత్ర్యంవుంది కదా అని మనం ఇష్టంవచ్చినట్లు చెప్పే పద్ధతులు మారాలి తెలంగాణాలోకూడా ఈ prohibition పెట్టాలని మనవిచేస్తున్నాను ఆంధ్రప్రదేశ్‌కంటె తెలంగాణా చాలా వెనుకబడ్డ ప్రాంతం ఇక్కడ labour చాల తక్కువగా సంపాదిస్తారు అంతేగాదు మనం agriculture labour కు minimum wages నిర్ణయించాలని అనుకుంటున్నాం కాని labour సంపాదించిన డబ్బులో కల్లు త్రాగు తున్నారు కనుక ఈవిషయంలో ఆలోచించాలని నేను మనవి చేస్తున్నాను

అధ్యక్షా? ముఖ్యమైన విషయం ఇంకోటి వున్నది సనత్, రామచంద్రాపురం areas industrial areas గా develop అవుతున్నాయి ఒక ఆదర్శవంతమైన area గా తయారుఅవుతున్నాయి పెద్ద, పెద్ద factories ఏర్పడుతున్నాయి రామచంద్రాపురంలో Heavy Electrical Plant ఏర్పడుతోంది అక్కడ 2,3 గా town ఏర్పడడానికి plans వున్నాయి. అక్కడ మద్యలో railway line అడ్డంగావుంది మోటార్లు వెళ్లాలన్నా, సైకిలుమీద వెళ్లాలన్నా 48 నిమిషాలపాటు అక్కడ ఆగిపోవలసి వస్తున్నది. 10 సంవత్సరాల క్రితం naya pool వద్ద ఎంత traffic వుందో ఇప్పుడు అక్కడ వుంది ఈ budget లో అక్కడ road-bridge కట్టాలి అది చాలా అవసరం అని ప్రభుత్వదృషి కి తీసుకువస్తున్నాను Finance Minister గార్కి నేను మనవి చేసేది ఏమంటే ఈ railway bridgeని తప్పకుండా తీసుకుని Railway Department లో సంప్రదించి ఒక proposal పంపించి వచ్చే సంవత్సరం అక్కడ దానిని ఏర్పాటు చేయవలసిన అవసరం వుందని వారిదృష్టికి తీసుకువస్తున్నాను మరో విషయం ఏమిటంటే మైనర్ ఇరిగేషను విషయమై చాలామంది మాట్లాడినారు కిసాన్‌సభద్వారా పి సి సి లెవెల్‌లో కొంతమంది సమావేశమై ప్రధానమంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రిగారు వచ్చినప్పుడుకూడా కలిశారు ఇంకా ఎన్నో విషయాలుకూడా వారికి చెప్పకున్నారు ఇక్కడ హైదరాబాదు డిస్ట్రిక్టులో మైనర్ ఇరిగేషను విషయంలో కొన్ని టెండర్లు పిలువబడికూడా cancel అయిపోయినాయి ఇది జరిగి మూడు, నాలుగు సంవత్సరాలు గడచిపోయినప్పటికీ వాటిని తిరిగి మంజూరు చేయడం జరగలేదు దానికి కంట్రాక్టర్లు రావడంలేదేమో తెలియదు అక్కడ ఏమి డిఫెక్ట్సు వున్నాయో తెలియడంలేదు ఏమైనా మంత్రిగారు దీని విషయమైన శ్రద్ధతీసుకొని దాన్ని తొందరగా పూర్తి చేయాలని మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి ( బదూద్ ) —అధ్యక్షా! ఆర్థికశాఖామాత్యులు శ్రీ చెన్నారెడ్డిగారు ప్రతిపాదించిన ఈ బడ్జెట్టును హృదయపూర్వకంగా నేను బలపరుస్తూ కడపజిల్లాకు సంబంధించిన కొన్ని అంశాలను ప్రభుత్వదృష్టికి తేదలచుకున్నాను స్వరాజ్యంవచ్చిన తరువాతకూడా కడపజిల్లాలో

అనేక క్షామాలు వచ్చినాయి ప్రజలు అనేక బాధలు పడినారు 1964 సంవత్సరంలో వచ్చిన క్షామంలో కొంతదెబ్బతిన్నారు 1965 లో మితిమీరిన క్షామం ఏర్పడింది దైవానుగ్రహంవల్ల డిసెంబరు ప్రథమాంశంలో కురిసిన వర్షంవల్ల కొంత మెరుగు అయింది మంత్రులు ఆజిల్లాలో పర్యటించిన తరువాత క్షామ నివారణకు కొంత ధనాన్ని ఆజిల్లాకు కేటాయించినట్లు ప్రకటించారు చాలా సంతోషం శ్రీ తిమ్మారెడ్డి, బాలిరెడ్డిలాంటివారు ఆజిల్లాలోని క్షామ పరిస్థితిని గురించి రాయబారం జరిపినారు చాలా సంతోషం అయితే కొన్ని తాలూకాలకు పూర్తి సహాయం ఇచ్చినట్లు, మిగతా తాలూకాలకు అసలు ఏమీ ఇవ్వనట్లు కనబడుతున్నది కొన్ని తాలూకాలలో పూర్తిగా క్షామం వుండవచ్చు కాని ఇతర తాలూకాలలో కూడా కొన్ని గ్రామాలు పూర్తిగా క్షామంవల్ల చెడిపోయినాయి అది ప్రభుత్వ దృష్టిలోకి వచ్చినట్లు కనబడదు కలెక్టరుతో నేను మాట్లాడితే మాలెక్కల ప్రకారం అవి క్షామం క్రిందకు రాలేదు, అయినా మళ్ళీ విచారిస్తాం అని చెప్పినారు ఆవిధంగా వాటిని పునఃపరిశీలన చేస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను క్షామ నివారణకొరకు కేటాయించిన డబ్బును సద్వినియోగం చేసే విషయం ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహించాలని నేను మనవిచేస్తున్నాను ఈ క్షామాలు వస్తూనే వుంటాయి ఈ క్షామాలను శాశ్వతంగా నివారించేదానికి సదుపాయాలు కావాలనీ, అధికాహారోత్పత్తి జరగాలనీ మనవిచేస్తున్నాను మా జిల్లాలలో బద్వేలు, సిద్ధవటం తాలూకాలు చాలా వెనుకబడిన తాలూకాలు వాటికి సగిలేరు ప్రాజెక్టు అని ఒకటివుంది అది కొద్ది పంచాయితీలకు మాత్రమే వినియోగపడుతుంది భావికాలంలో ప్రభుత్వం ఏర్పాటుచేసే పెద్ద ప్రాజెక్టులు ఏవీ అక్కడలేవు చిన్నచిన్న మైనరు ఇరిగేషను స్కీములు మాత్రం అక్కడ వున్నాయి వాటిని ప్రభుత్వం దృష్టికి తేవడం, కొన్నిటికి సాంకేతికమైన ప్రతిబంధకాలు వుండడంవల్ల అవి వెనుకబడిపోయినా మరికొన్నిటిని ప్రభుత్వం చేపట్టడం జరిగింది అందుకు ప్రభుత్వానికి నా అభివందనాలు మైనరు ఇరిగేషను స్కీములలోవుండే ప్రతిబంధకాలను ప్రభుత్వం తొలగించాలి ముఖ్యంగా కరువు పీడితమైన గ్రామాలలో percentage తగ్గింది కనుక వాటిని తోసేస్తున్నాం అనకుండా betterment fees రైతులదగ్గర వసూలుచేసి ఈమైనరు ఇరిగేషను స్కీములను చేపడితే చాలా బాగుంటుంది. ఈ percentage గిట్టింపు అనేది ఈ ఆహారం పండించే విషయంలోనే వచ్చిందా? ఎన్నోరంగాలలో ఎన్నోవేల కోట్ల రూపాయిలు ఖర్చుపెడుతూ ఏకొద్దిమందికో ఉపయోగించే దానికంటె ఈమైనరు ఇరిగేషను స్కీములలో, అధికాహారోత్పత్తికి తోడ్పడే వీటి విషయంలో లెక్కలను కొంత సర్దుబాటు చేసుకుంటే చాలా బాగుంటుంది మానవునికి కావలసిన ముఖ్యమైనది తిండి దాని ఉత్పత్తి విషయంలో ఏవో గిట్టుబాటు లెక్కలు పెట్టడం బాగుండలేదు. కనుక వాటిల్లోవున్న సాంకేతిక ప్రతిబంధకాలను తొలగించాలని నేను మనవిచేస్తున్నాను. 1946 వ సంవత్సరం నుంచి రికార్డు జరిగి, ప్రతి మంత్రికీ వినతిపత్రం ఇస్తూవచ్చిన ఒక గ్రామంవుంది. అది కలకాలం కరువుతో తల్లడిల్లే గ్రామం. దానికి ఆయిదారు సంవత్సరాలనుండి చెరువు వస్తుంది, వస్తుంది అని అంటున్నారు కలెక్టరును రిపోర్టుకూడా అడిగారు. కలెక్టరుగారు తన రిపోర్టులో percentage తక్కువగా వుంటుంది కాబట్టి ఇది నేను సిఫార్సుచేయను అని వ్రాసి పంపించారు వారిని నేనుకలిసి అడిగితే వారు దీని విషయం ప్రభుత్వానికి చెప్పకోమనీ ప్రభుత్వం గనుక మళ్ళీ తనను అడిగితే అప్పుడు తాను తప్పక ఆలోచిస్తానని చెప్పినారు. మా బద్వేలు తాలూకాకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఒక్క ఊరికికూడా electricity రాలేదు. ఈవిషయమై అనేకసార్లు శాసనసభలో నేను చెప్పాను. ముఖ్యమంత్రిగారికి వినతిపత్రంకూడా

ఇచ్చివాను వారు నాకు రిప్లై కూడా ఇచ్చినారు ఆ రిప్లై చాలా చాకచక్యంగా ఇచ్చినారు. బద్వేలు అనే గ్రామంలో ఒకదైనమో 58వ సంవత్సరంలో పెట్టినారు అది మూడు పంచాయితీల కూడలిలో వుంది ఫర్లాంగు దూరంలో ఈమూడు పంచాయితీలు వున్నాయి అవి నడకలవారిపల్లె, గుంటపల్లె, బద్వేలు అనేవి ఈమూడు పంచాయితీలలోనూ మూడు లైట్లు వున్నాయి ముఖ్యమంత్రిగారి రిప్లైలో ఎక్కడా ఇవ్వలేదంటారేమిటి, మూడు పంచాయితీలకు ఇచ్చినాము అని అన్నారు ఆ తాలూకాకు వెంటనే electricty ఇవ్వాలని నేను మనవిచేస్తున్నాను. 1956 సంవత్సరంనుంచి బద్వేలు తాలూకాలో పోరుమళ్లలో ఒక సబ్‌స్టేషను పెట్టాలని పరిశీలించినారు, అంచనాలుకూడా తయారుచేసినారు 1962 సంవత్సరంలో రికార్డు అంతా తయారుచేసి ప్రభుత్వానికి పంపినారు అంతలో చైనాయుద్ధం రావడంతో అది ఆగిపోయింది దాన్ని నిర్మించి ఆ పరిసరప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని కోరుతున్నాను సిద్ధవటం, బద్వేల తాలూకాలలో కరువు నివారణ చేయాలంటే తాగమపేట ప్రాజెక్టు పెద్దదిగివుంది సగిలేటికి పడమటి భాగంలోవుండే రెండు తాలూకాలను ఎప్పటికీ కరువుప్రాంతంగానే ప్రభుత్వం ప్రకటించింది ఆప్రాంతానికి ఏవిధమైన జలాధారాలులేవు కాబట్టి అక్కడవున్న మైనరు ఇరిగేషను స్కీములు చేపట్టి అక్కడ జలాధారాలు కల్పించవలసిందని ప్రభుత్వానికి నేను మనవిచేసుకుంటున్నాను సగిలేటికి తూర్పుకాల్వ వెడల్పుచేసి బళం, కొండూరు ఫిర్కాలకు తక్కువ ఖర్చుతో నీటి సరఫరా చేయడానికి మంచి సదుపాయాలు వున్నాయి. ప్రభుత్వం తప్పనిసరిగా వాటిని చేపట్టాలని మనవిచేస్తున్నాను 10 సం ల నుండి సాగుచేసుకొంటున్న బీదవారికి పట్టాలివ్వడం చాలా మంచిదని మనవిచేస్తున్నాను హరిజనులకు కేటాయించిన ధనం క్రియరూపానికి వచ్చేసరికి చాలా కష్టంగా వుంటున్నది పూర్వం చాలా కొద్దిమంది గ్రామాలలో వుండేవారు ఇప్పుడు చాల కుటుంబాలు అయినవి వారుంటున్న స్థలం పోను మిగిలిన దానిని పెద్దవారు ఆక్రమించుకొనడం జరుగుతున్నది. పట్టాభూములైనాయి పట్టా భూములు తీసుకొనడానికి ప్రయత్నం చేశారనే ఉద్దేశంతో వారి వత్తిడికి భయపడవలసి వస్తున్నది ప్రభుత్వం హరిజనవాడలకు కావలసిన స్థలం విషయంలో పరిశీలనచేసి ముందుగానే ఒక జాబితా తయారుచేస్తే హరిజనులకు స్థలం ఇచ్చేందుకు ప్రతిబంధకాలుండవు వారు ఇళ్ళు కట్టుకోడానికి కొంత ఆర్థిక సహాయం ప్రభుత్వం చెయ్యాలి మాప్రాంతాలకు కృష్ణా జలాలు రావడానికి వీలువుంది శ్రీశైలం ప్రాజెక్టు కడుతున్నారు కర్నూలువరకు నీళ్ళు వుంటాయి ఒకప్రక్క ఆహోబిలమనే కొండలోయలాంటి ఒక కొండతిప్పపగులకొడితే కావలసినంత నీరు మా మెట్టప్రాంతాలకు వస్తుంది కె.సి. కెనాల్‌క్రింద పండించే దానికి 4 రెట్లు అధిక ఆహారోత్పత్తి చేయడానికి వీలవుతుంది. కడప జిల్లాలో ఏవిధమైనటువంటి పరిశ్రమలులేవు చెరకు పరిశ్రమకొరకు ఎంతోకాలంనుండి కోరుకొనడం జరుగుతున్నది 1963 సం మొదటి భాగంలో సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగావున్నప్పుడు చెరకు పరిశ్రమ విషయంలో ఒక వినతిపత్రం ఇస్తే, తప్పనిసరిగా చేస్తామన్నారు. ఆ పరిశ్రమను స్థాపించాలని కోరుతున్నాను గ్రామదాన సొసైటీలని వాట్ని ఏర్పరచినారు అందులోని సభ్యులందరు పేదవారు వారికి వున్నటువంటి కొద్దిపాటి భూములను సొసైటీపేరు register చేయడం జరిగింది వారు తమ భూములను అమ్ముకొనడానికి వీలులేదు. ఆప్రాంతాలలో వున్న బంజరు భూములను ఆ సొసైటీలకిస్తే చాలా బాగుంటుంది నాగార్జునసాగర్ ప్రాజెక్టు ముందునుండి గండికోట ప్రాజెక్టుకొరకు ఆందోళన చేయడం జరుగుతున్నది మాప్రాంతంలోని మెట్ట భూములకు ఇదొక్కటే శరణ్యమైనది. ప్రత్యేకశ్రద్ధ తీసుకొని, ఆర్థికమంత్రిగారు 4వ ప్రణాళికలో

ప్రత్యేక సిబ్బందిని నియమించి పని ప్రారంభించగలరని ఆశిస్తున్నాను ఒక సంఘాన్ని శాసనసభద్వారా నియమించు కొని ఎక్కడెక్కడ ఏమి చేయాలనే జాబితాను తయారుచేసుకొంటే చాలా బాగుంటుంది power project 4వ ప్రణాళికలో పూర్తి చేయాలని చెబుతున్నాను ఇదివరకు చాలా చోట్ల శంఖుస్థాపన చేశారు కాని అవి ప్రారంభించబడలేదు శంఖుస్థాపన జరిగితే పని నిజంగా జరుగుతుందా అనే అనుమానానికి తావు లేకుండా వుండాలి power project మాత్రం తప్పనిసరిగా పూర్తి చేయాలని కోరుతున్నాను

శ్రీ, ని విశ్వేశ్వరరావు —అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు వారి బడ్జెట్ ఉపన్యాసంలో ఆఖరి పేరాలో మొదట ఒకమాట చెప్పారు ప్రభుత్వ విధానాలు సమ సమాజ స్థాపనకు దారితీయాలని ఆఖరిమాట ఆఖరనేవుండిపోతున్నది గత 18 సం లుగా కాంగ్రెసు ప్రభుత్వం తమ విధానాలను తీర్మానాలు చేస్తూవచ్చింది వాటిని అమలుచేయడానికి ప్రయత్నం చేసినదా ప్రభుత్వం అని అడుగుతున్నాను చెన్నారెడ్డిగారు కొంతకాలం opposition లో వున్నారు కాబట్టి వారు కాంగ్రెసు ప్రజానీకంలో వున్నటువంటి అభిప్రాయాలను గుర్తించారు కనుక అప్పుడప్పుడు వారు ఈమాటలు తీసుకురావడం సహజమే సిద్ధాంతాలను అంగీకరిస్తున్నారని చెప్పుతున్నారేగాని ఆచరణలోపెట్టడానికి వారు చేసినప్రయత్నం ఏమిటని అడుగవలసివుంది గత సంవత్సరము లో 6 లక్షల టన్నుల ఎరువులు ఇవ్వాలని ఆశించాము విదేశీ సహాయం లేకపోవడంవల్ల సహాయం చేయలేకపోయామంటున్నారు ప్రభుత్వ విధానాలు మార్చుకొనక పోతే కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ వచ్చివుండేదికాదా అని అడుగుతున్నాను దానికి అనేక లక్షల రూపాయలు ఖర్చుచేసింది ప్రయివేటువారి చేతిలో అది నిర్మాణంకాకపోయిన దాన్ని చూస్తూ వూరుకుంది ప్రభుత్వం కాని ప్రభుత్వ యాజమాన్యంలోకి తీసుకొనడానికి ప్రయత్నించాలని అడుగుతున్నాను Regional imbalance పోవుటకొరకు కేంద్రప్రభుత్వ పరిశ్రమలు వస్తాయనడం జరిగింది రాష్ట్రప్రభుత్వ యాజమాన్యాన నెలకొల్పడానికి, లేక లైసెన్సులిచ్చిన పరిశ్రమలను వెంటనే స్థాపించడానికి తీసుకొనిన చర్యలేమిటని అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశంలో మ్యాటర్ ఫ్యాక్టరీ పెట్టటానికి ప్రభుత్వానికి అవకాశం లేదా? తగిన వసతులు లేవా? మేము ఏర్పాటు, చేస్తామని private individuals అంటే—కేంద్రప్రభుత్వంపై లైసెన్సుకోసం ఒత్తిడిచేయడానికి ఎందుకుగాను ప్రయత్నం చేయలేదు సమాజ నిర్మాణమని చెప్పడం మాత్రం జరుగుతున్నదిగాని ఆచరణలో మాత్రం ప్రయత్నం చేయడంలేదు భారతదేశంలో వ్యవసాయం ప్రధానవృత్తిగాగలది ఆంధ్రప్రదేశ్ అని, దాని అభివృద్ధికై అనేక ప్రధాన మార్పులు తీసుకురావాలని అనేక పర్యాయాలు ప్రభుత్వం ప్రకటించింది ఆవడి కాంగ్రెస్‌దగ్గర ప్రారంభించిన సోషలిజం జైపూరు కాంగ్రెసువరకు అనేక తీర్మానాలరూపంలో వస్తూవచ్చింది ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలుచేయడానికి ప్రయత్నించినదా అని అడుగుతున్నాను చాలకాలంగా మనం భూసంస్కరణలు కావాలని కోరుతూ వచ్చాము—సీలింగ్‌పెట్టి అదనపు భూమిని తీసుకొని భూమిలేని బీద ప్రజానికి పంచిపెట్టాలని చెబుతూ వచ్చాము ఆ చట్టంకూడా ప్యాస్‌చేశాము కాని దానిప్రకారం ఏమి చర్య తీసుకోలేదు, ప్యాస్‌చేశామనే ఆత్మ సంతృప్తికి తప్ప అమలు పరచుటకు ఏమి చర్యలు తీసుకొన్నారని అడుగుతున్నాను స్టాట్యూట్ బుక్కులో తీర్మానాలు చేసుకొన్నంత మాత్రాన సోషలిజమ్ అమలు జరుగదు. ఒక జిల్లాలో దాని అమలుకు ప్రయత్నం చేస్తున్నామని, ఇంత భూమి వచ్చిందని అన్నారు అది హాస్యాస్పదమైనటువంటిదని ఆ చట్టంలో ఆశించిన ప్రకారం అమలు జరపలేదని ప్రభుత్వ దృష్టికి

తెచ్చాము బంజరు భూముల పంపిణీగురించి పది సంవత్సరాలనుండి జరుగుతున్నా ఎట్టాలివ్వాలని, యిస్తామని చెప్పడమేగాని—అది గోడమీద వ్రాసిపెట్టినట్లున్నదేగాని, పట్టాలు యివ్వడంలేదు పెద్ద పెద్ద భూఖండాలను చిన్నవిగా చేస్తే దేశంలో ఉత్పత్తి కుంటుపడుతుందని కొన్ని వాదాలు తీసుకు వస్తున్నారు కాని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు చెప్పింది చదువుతాను .. 70% of the holdings were less than 2 acres" అని చెప్పారు కాబట్టి చిన్న భూఖండాలు ఉంటే పంట పడిపోదు, ఇంకా పెరగడానికే అవకాశం ఉంది కాని పెద్ద ఖండాలు ఉండాలనే వాదన అనేక రూపాల్లో బలపరచడానికి ప్రయత్నిస్తున్నారు బీదప్రజలకు, భూములు యివ్వడానికి భూస్వాములనుంచి భూములు తీసుకొనుటకు ప్రయత్నించడంలేదు కొన్ని ప్రభుత్వ బంజర్లుకూడ కొన్ని లక్షల ఎకరాల భూమి ఉన్నది నాకు తెలుసు—కృష్ణా జిల్లాలో 75 వేల ఎకరాలు పట్టాలు యివ్వడానికి వీలైన భూమి ఉన్నది కాని అటువంటి బంజరు భూములకు పట్టాలు యివ్వడానికి ప్రభుత్వం పూనుకొనుటలేదు కష్టపడి సాగుచేసే బీదలను ప్రోత్సహించడానికి ప్రయత్నం చేయడంలేదు కాని కాంగ్రెసు రాజకీయ బాధితులకు కష్టపడి సాగుచేసుకుంటున్న బీదవారికి పోటీపెట్టి కాంగ్రెసు వారికి వీరి భూములు ఇవ్వాలన్నారు దానికి కొంతకాలం పోరాటం సాగింది కొన్ని చోట్ల వ్యవసాయ కార్మికులు తమ హక్కుల కొరకు ముందుకు వచ్చి హక్కులు సాధించు కొనుటకు నిలబడ్డారు ప్రభుత్వం ఎట్టకేలకు ఆ భూములలో వ్యవసాయ కార్మికులే ముందు ప్రవేశిస్తే వారికే యివ్వాలని అంగీకరించింది, పట్టాలు ఇస్తామన్నారు, స్పెషల్ ఆఫీసరును వేశారు, విచారణ జరిగింది కొలతలు కొలిచారు, రాళ్లఫీజు, కొలతఫీజు కట్టించుకున్నారు తీరా పట్టాలు యిచ్చేపోయే సరికి భారత దేశ సరిహద్దులలో యుద్ధం ఉంది కాబట్టి, దేశ రక్షణకు పోరాడే జవానులకు ఆ భూములు యివ్వాలని ఆపేశారు జవానులకు భూములు ఇవ్వాల్సిందే, దేశ రక్షణకు నిలబడి త్యాగం చేసిన జవానులకు యివ్వాలనే మా కోరిక కాని ఈ నాడు సాగుకు లాయకీ అయిన ప్రభుత్వ భూమి లక్షల ఎకరాలున్నది అది వారికి యివ్వవచ్చును కాని పది ఇరవై సంవత్సరాలనుంచి కష్టపడి సాగుచేసి వాటిని పంట భూములుగా మార్చినటువంటి దానిని జవానులకు యివ్వాలని చెప్పడం ఒక విధంగా దేశ భక్తి అని ఎవరికైతే ప్రోత్సహిస్తున్నారో, దేశ రక్షణకు పూనుకొనమని ఏ ప్రజానీకాన్నయితే ప్రోత్స హిస్తున్నదో ఆ ప్రజానీకానికి ఈ జవానులకు పోటీ పెట్టి వారిదేశభక్తి దెబ్బ తీయడానికి యిది మరొక రూపములో పొయపడుతుందిగాని మరొకటికాదు వారికి యివ్వాలంటే ప్రభుత్వ భూములు చాల ఉన్నవి కృష్ణా జిల్లాలో సముద్రపు ఒడ్డున పోలాటి తిప్పనుండి పల్లెతుమ్మలపల్లి వరకు 30 వేల ఎకరాలు ఉన్నవి, చక్కటి భూమి, పంటలు పండుతుంది అది అడవి పేరుతో ఉంది గాని అందులో పొయ్యిలోకి పనికి వచ్చే పుల్లకూడలేదు అటువంటి భూములు స్వాధీన పరచుకొని పంటలు పండించ డానికి పూనుకొనవచ్చును ఈ మధ్య ప్రభుత్వం ఒక జి ఓ నెం 2595 తే 14-9-65 ఇచ్చింది—జవానులకు భూములు యివ్వాలని, సాగు చేసుకొనే జవానులకు యివ్వడం న్యాయమే. కాని పదిహేను, ఇరవై సంవత్సరాలనుంచి సాగుచేసి ఫలసాయంలోకి తెచ్చి పండించే భూమినుంచి ఆ బీద వారిని తొలగించి వీరికి యివ్వాలనడం న్యాయంకాదు ఏ భూస్వామి నుంచి అయినాసరే రెండున్నర మూడెకరాలు, అదనంగా ఉంటున్న భూమిని తీసుకొని జవానులకు యివ్వడంలో న్యాయం ఉన్నది. కాని కుంట, అరకుంట, కష్టపడి సాగు చేసుకుంటున్న వారి నుంచి తొలగించి వీరికి యివ్వాలంటే యిద్దరి మధ్య తగాదాలకు దారితీసి, వారి దేశ భక్తిని కించపరచడానికి దారి తీస్తుందిగాని మరేమీ కాదు అని మనవి చేస్తున్నాను

ఈ సంవత్సరం పంటలు చూస్తే—ప్రభుత్వం గత సమావేశంలో చెప్పిన దానిని బట్టి 42 లక్షల టన్నులు మాత్రమే పండింది, గత సంవత్సరం 72 లక్షల టన్నులు పండింది, అటువంటప్పుడు ఈ సంవత్సరం పంట 42 లక్షలటన్నులు మన రాష్ట్రంలో ప్రజానీకానికి సరిపోతుందో లేదో అనే సందేహంలో ఉన్నామని చెప్పారు జొన్నమొదలైన యితర ఆహార పదార్థాలు చూచినప్పుడు ఇవి సాధారణంగా 32 లక్షల టన్నులు పండే మన రాష్ట్రంలో ఈ సారి 10 లక్షల టన్నులు పండింది, కనుక మన రాష్ట్రంలోని పంట మనం జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు తరువాత రైతులనుంచి లెవీ వసూలు చేయము, మిల్లర్సు నుంచే వసూలు చేస్తాము—అన్నారు అంటే రైతులనుండి ధాన్యం మిల్లర్సు కొంటే దానిలో 75 % ఫుడ్ కార్పొరేషన్‌వారు 25 % రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్నారు రైతులనుంచి మిల్లర్సు ధాన్యం కొననిచో అది ఎక్కడికి పోతుంది ? మిల్లర్సుకు అమ్ముకొనకపోతే ఆ ధాన్యం బయటికి పోవడానికి మార్గం ఉన్నదా ? లేదా ? మిల్లర్సు కొన్నదానిలోనుంచి ప్రభుత్వం 25 % తీసుకుంటారు గాని లేకపోతే ఆ ధాన్యం ఎక్కడికి పోతుంది ? ఒకప్రక్క రాష్ట్రంలో ఆహార పదార్థాల పంట తక్కువని చెబుతున్నారు రెండవ వైపు మిల్లర్సు కొన్న ధాన్యంలోనుంచి ప్రభుత్వం తీసుకొంటామని చెబుతున్నారు దీనిలో పరస్పర విరుద్ధం ఉన్నది దేశంలోని ఆహార పదార్థాలు ప్రభుత్వ యాజమాన్యంలోకి రావు ఇదంత ప్రభుత్వ యాజమాన్యంలో జరగాలిగాని ప్రైవేటు వర్తకులకు వదల కూడదు ప్రైవేటు వారినుంచి రక్షించడానికి ప్రభుత్వం పూనుకోవాలి ప్రభుత్వ యాజమాన్యంలోనే చేయాలి అయితే వారు అడగవచ్చును—ఇన్ని కోట్ల రూపాయల వ్యాపారం చేయాలంటే డబ్బు ఎక్కడిది అని అంటే, ఈ వ్యాపారం ప్రైవేటు వ్యాపారస్థులు చేయగాలేనిది, ప్రభుత్వం ఎందుకు చేయలేదు ? ప్రైవేటు వ్యాపారస్థులకు బ్యాంకులు యిస్తున్నప్పుడు ఆ బ్యాంకులనుంచి ప్రభుత్వం తీసుకొని—ప్రభుత్వం అయితే యింకా గ్యారంటీ ఎక్కువ ఉంటుంది—ఈ వ్యాపారానికి ఎందుకు ఉపయోగించ కూడదు ? నేషనలైజేషన్ ఆఫ్ బ్యాంకును గురించి మేము చెబితే అది అంగీకరించవలసినదే అంటారుగాని ఇప్పుడు సమయం రాలేదన్నారు కాని ప్రభుత్వం యాజమాన్యాన జరిగే వ్యాపారాన్ని ఈ బ్యాంకు సక్రమంగా దోహదంచేసి సకాలములో ఏదైనా కొనడానికి కావలసిన డబ్బు యివ్వడానికి పూనుకొనక పోతే బ్యాంకును నేషనలైజు చేయడమే మార్గం తప్ప మరొకటి లేదు ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వానికి కావలసిన డబ్బు బ్యాంకునుంచి తీసుకోవాలి లేకపోతే బ్యాంకును నేషనలైజు చేయడానికి పూను కోవాలని మరొకసారి మనవి చేస్తున్నాను. షెల్లర్సు దగ్గర ప్రొక్యూర్ చేస్తామని చెప్పారు షెల్లర్స్ అన్నవి అనేక రకాలుగా ఉన్నవి. ప్రత్యేకంగా. గ్రామాలలో డోమెస్టిక్ పర్పస్ కొరకు వినియోగించే, అద్దెకు మాత్రం ఆడే షెల్లర్స్ ఉన్నవి తక్కువ హార్స్ పవరుతో, 10, 15 హార్స్ పవరుతో అద్దెకు మాత్రం ఆడే మిల్లులు ఉన్నవి. డొమెస్టిక్ పర్పస్ కొరకు అంటే, రైతు తన కుటుంబ ఖర్చులకొరకు ఆడించుకొనేటటువంటి వాటిలో నుండి కూడ నూటికి 75 వంతులు తీసుకొంటామంటే—ఇది గ్రామాలలో బియ్యం లేకుండాచేసే విధానం తప్ప మరొకటి కాదు. బార్డర్ ఏరియాలో ఈ షెల్లర్సు ధాన్యం కొని ఆడి, బియ్యం ఎగుమతి చేస్తుంటే, వాటిని కంట్రోలు చేయవచ్చును ఈ నాడు గ్రామాలలో దంపుడు సిస్టమ్‌అన్నది ఎక్కడాలేదు. కేవలం ఖాదీబోర్డు నుండి అప్పులు తెచ్చుకోటానికి మాత్రమే వారిముందు ఈ దంపుడు సిస్టమ్ అన్నది ఉన్నదిగాని ఎక్కడా గ్రామాలలో లేదు. గ్రామాలలో ఈ నాడు ధాన్యాన్ని మిల్లుకు తీసుకువెళ్ళి ఆడించుకోవటం జరుగు తున్నది. గ్రామాలలో ఉన్న చిన్నషెల్లర్స్, అద్దెకు ఆడే షెల్లర్స్ కూడ

75% పర్సెంట్ ఇవ్వాలనటంవల్ల అవి ఆడకుండాపోయే పరిస్థితి ఏర్పడుతుంది అవి ఈ నాడు ఆడటంలేదు దీనివల్ల ప్రభుత్వం మరొక రూపంలో దొంగతనాన్ని ప్రోత్సహిస్తున్నదాఅనే అనుమానం కలుగుతున్నది ప్రభుత్వంయొక్క ఈ పద్ధతివల్ల గ్రామజీవితంలో ప్రతిస్తంభన ఏర్పడుతుందని, ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను ఈ పద్ధతి మార్చాలని కోరుతున్నాను. గ్రామాలలో ఈచిన్న షెల్లర్స్‌కు, అద్దెకు ఆడే షెల్లర్స్‌కు ఈ 75 పర్సెంట్ ఇవ్వాలనే నిబంధన వర్తించదని నియమం పెట్టాలని కోరుతున్నాను గత సంవత్సరంతో పోల్చి చూస్తే ఈ సంవత్సరం మన రాష్ట్రంలో ఆహార పదార్థాలు తక్కువ పండినవి ఈ పరిస్థితిలో మన రాష్ట్రంనుండి ఇతర రాష్ట్రాలకు బియ్యం పోవాలంటే, రాబోవు దినాలలో పరిస్థితి ఏ విధంగా ఉంటుంది దానిని ఎదుర్కోవటానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఏమిటి అని నేను అడుగు తున్నాను జిల్లాలలో బియ్యం 25 పర్సెంట్ స్టేటుకు, 75 పర్సెంట్ కార్పొరేషన్‌కు అని ఏదైతే ఇస్తున్నారో, స్టేటుకు ఇచ్చే ఆ బియ్యం ఆయా జిల్లాలకు సరిపోవటం లేదు విజయవాడలో మిల్లర్స్ తాము ప్రొక్యూర్ చేసిన వాటిలో 75 పర్సెంట్ ఫుడ్ కార్పొరేషన్‌కు ఇచ్చి, మిగిలిన 25 పర్సెంట్ రాష్ట్రానికి ఇస్తే, అది బెజవాడ పట్టణానికే సరిపోక, బెజవాడవాళ్ళు ఇతర ప్రాంతాలకు వెళ్లి తీసుకురావాలని బెజవాడలో ఉన్న వ్యాపారస్థులు చెప్పటంవల్ల ప్రతి కిలోకు రెండు పైసలనుండి 3 పైసలకు ధర పెరుగుతున్నది దీని వల్ల కృత్రిమంగా ధర పెరగటంతప్ప మరొకటికాదు బెజవాడలో కొంటే 69 పైసలు, ప్రక్క గ్రామాలనుండి తెస్తే 72 పైసలు ఉంది బెజవాడలో ఉన్న బియ్యం ఫుడ్ కార్పొరేషన్‌కు ఇవ్వాలని అనడం, గ్రామాలలో నుండి తీసుకువచ్చి విజయవాడ పట్టణానికి ఇవ్వాలని అనటంవల్ల కృత్రిమంగా ధరలు పెరుగుతున్నాయి. అది మార్చి, అక్కడఉన్న బియ్యం అక్కడ ఇస్తే ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు తగ్గి బియ్యం కొనుక్కొనేవారికి ధర తగ్గటానికి అవకాశం ఉంటుంది 64-65 లో వ్యవసాయానికి కేటాయించిన డబ్బులో 81 లక్షలు రు లు తక్కువ ఖర్చు పెట్టాము ఎందుకు తక్కువ ఖర్చు పెట్టాల్సివచ్చిందని అడుగు తున్నాను. ఒకప్రక్క వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని, ఎరువులు ఇవ్వాలని మంచి విత్తనాలు ఇవ్వాలని సాయిల్ సర్వే సాయిల్ టెస్ట్ చేయాలి, పరిశోధనలు జరపాలని చెబుతున్నాము. మరొకప్రక్క ఆ పద్దుకు బడ్జెటులో కేటాయించిన డబ్బులో 82 లక్షల రు. తక్కువ ఖర్చు పెట్టారు. బడ్జెట్‌లోని అంకెలు గారడీలాగ తయారై ఏదో పద్దులు మాత్రం చూపించి ఖర్చు పెట్టేటప్పుడు బడ్జెట్‌లో చూపించినవాటికి కాకుండా మరొక దానికి ఖర్చు పెట్టడం లేదా, దానిని పూర్తిగా తీసి వేయటం జరుగు తున్నది వ్యవసాయానికి పెట్టే ఖర్చు తగ్గటానికి గల కారణాలు పరిశీలించాలని కోరుతున్నాను. ఉత్పత్తి హెచ్చుకు దోహదం చేసే పద్దులకు తక్కువ ఖర్చు పెట్టడం న్యాయమైనది కాదు, అందుకు కారకులు అయిన వారిపైన సరైన చర్యలు తీసుకోవాలి బోరింగ్‌వెల్స్, పాతాళగంగను బయటకు తీసుకువచ్చేదానికి మార్గాలు ఆలోచించాలని కోరుతున్నాను. నూజివీడు తాలూకాలో కొన్నికొన్ని ప్రాంతాలలో నీళ్ళు పడవు. అక్కడ చెరువులలో నీళ్ళు లేవు అనుకొనే ప్రాంతాలలో 200 అడుగుల లోతుగా బావి త్రవ్వితే నీరు దానంతట అది పొంగి భూములు సాగు అవటానికి అవకాశం ఉంది. నూజివీడు తాలూకాలో ఇదివరకు టి సి ఎం క్రింద రెండు బోరింగ్‌వెల్స్ వేస్తే సుమారు 200 ఎకరాలవరకు సాగుఅవుతున్నది మునునూరు, చగవల్లి, చింతలపల్లి వలసపల్లి గ్రామాల దగ్గర ఈ నీటి బుగ్గలు ఉన్నవని, అక్కడ బోరింగ్ వేస్తే నీళ్ళు పైకి వస్తున్నాయి అని అక్కడి రైతుల అనుభవంవల్ల తెలుస్తున్నది. మైలవరం తిరువూరు ఏరియాలలో, మెట్ట ప్రాంతాల్లో నీటిబుగ్గలను బయటకు

తీయటానికి జాగ్రఫికల్, జియిలాజికల్ సర్వే చేయించి, ఇందుకు ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటే— అతి వృష్టి, అనావృష్టితో సంబంధం లేకుండా వాటినుండి వచ్చే నీటితో కరువు రాకుండా చేసుకోటానికి అవకాశం ఉంటుంది ఇందుకు లాండ్ మార్టిగేజి బ్యాంకులద్వారా అప్పులు ఇచ్చిగాని, లేక ప్రభుత్వమే స్వంత యాజమాన్యం క్రిందగాని ఈ స్కీములు అమలు జరిపి, సమిష్టిగా అందరికి ఉపయోగపడేటట్లుగా చేస్తే ఎంతో లాభసాటిగా ఉంటుంది ప్రభుత్వం చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొనే పద్ధతితప్ప, కరువు నివారణకు దీర్ఘకాల ప్రణాళికలు ఏమిటి, ఏమి చేద్దామన్న ఆలోచనలేదు మైలవరం, నూజివీడు ఏరియాలో కొన్ని వేల ఎకరాల అడవి భూములున్నవి అవి పేరుకు మాత్రమే రికార్డులలో అడవులని ఉంటుందికాని, అక్కడ చిన్న అడవి కూడ లేదు అక్కడ కట్టెలేదు పందుంపుల్లకూడలేదు ఆ భూములు పేదప్రజలకు సాగుకు ఇస్తే వారు హెచ్చు పంటలు పండించటానికిగాని, మామిడి, జీడితోటలు పెంచటానికి గాని అవకాశం ఉంటుంది ప్రభుత్వం రీజనరేషన్ పేరుతో అడవి డిపార్టుమెంట్ క్రింద కొన్ని లక్షల రూపాయలు తగలేస్తున్నారు అంతకన్నా, ఆ భూములు రైతులకు ఇచ్చి, వాటిని బాగు చేసుకోవటానికి కొంత సబ్సిడీ ఇచ్చి, వారికి లీజుకు ఇచ్చి, పండించుకోండి అంటే అడవులలో చెట్లు పెరగడానికి అవకాశం ఉంది తోటలు పెంచటానికి అవకాశం ఉంది పేద ప్రజలకు ఆహార పదార్థాలు లభ్యం కావటానికి అవకాశము ఉంది అలా చేస్తే దేశంలో కొంత కాకపోతే కొంతఅయినా కరువు పరిష్కారం చేయటానికి సాధ్యమవుతుంది అంతేగాని కేవలం మాటలు చెప్పి, మంచి విత్తనాలు వేయండి, మంచి ఎరువులు వేయండి అని చెప్పినంత మాత్రమున పంటలు పండవని చెబుతున్నాను ఈ మధ్య ఎగ్రికల్చర్ ట్రాక్టర్స్‌మీద చాలా నిర్బంధాలు విధించారు స్వంతంగా రైతులు వినియోగించుకొంటున్న ఎగ్రికల్చర్ ట్రాక్టర్స్ విషయంలో వారికి లైసెన్సు లేదనో, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేదనో, వారు సకాలంలో టాక్స్‌ఫీజు చెల్లించలేదనో, ఒక్కొక్కచోట 1,200 రూపాయలు కూడ పెనాల్టీలు వేయటం జరుగుతున్నది రైతులు తమంతట తాము ఉపయోగించుకొనే ట్రాక్టర్స్‌కు మేము ఎటువంటి ఆపాయము కలుగజేయము, ఇబ్బందులు కలుగజేయము అని ఇదివరకు శాసనసభలో చెప్పారు కాని, ఈనాడు ట్రాక్టర్స్ రిపేర్స్‌కు మార్కెట్‌కు రావాలన్నా, వర్క్‌షాప్‌కు రావాలన్నా, రైతులు తన వస్తువులు తీసుకొని మార్కెట్‌కు రావాలన్నా ముందు ఆర్ టి ఒ లకు తెలియపర్చి రాలేదు అనే కారణంతో వాటిపైన పెనాల్టీలు విధిస్తూ, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేదని, లైసెన్సు సర్టిఫికేట్ లేదని క్రిమినల్ కేసులు పెట్టడం చాలా హాస్యాస్పదమైన విషయము ఒకవేళ చట్టంలో అటువంటి లోపం ఉంటే అది సవరించటానికి పూనుకోవాలి రైతులను హెరాస్ చేయటం, బాధపెట్టటం సరైనదికాదు ఇది ఏ విధంగా కూడ వ్యవసాయాన్ని ప్రోత్సహించటానికిగాని, హెచ్చు పంటలు పండించటానికిగాని తోడ్పడదని నేను మనవిచేస్తున్నాను ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యం సోషలిస్టిక్ ప్యాటర్న్ ఆఫ్ సొసైటీని స్థాపించటమని పదేపదే చెప్పటం జరుగుతున్నది కాని ఈనాడు దేశంలో నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరుగుతున్నది దానిని ఆపటానికి మీరు చేస్తున్న ప్రయత్నాలు, చర్యలు ఏమిటని అడుగుతున్నాను. అంకెలుబట్టి చూస్తే, గత సంవత్సరంకంటె ఈ సంవత్సరం నిరుద్యోగుల సంఖ్య పెరిగిందని, ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజిలో రిజిష్టర్ చేసకొన్నవారి సంఖ్య పెరిగిందని, ప్రభుత్వమే చెబుతున్నది. ఈవిధంగా అంకెలుపెరిగిపోతూ ఉంటే ప్రభుత్వం దానిని దగ్గరకు తీసుకురావడానికి చేసిన ప్రయత్నం ఏమిటి అని నేను అడుగుతున్నాను. ఉద్యోగాలు చూపించడంలేదు ఉద్యోగాల గురించి చేసేటటువంటి కృషిమాత్రం తక్కువ. అతడి కష్టంవల్ల అక్కడో ఇక్కడో కొన్నికొన్ని ఉద్యోగాలు దొరికితే అవి దొరికినందుకు గత సంవత్సరంకన్న ఈసంవత్సరం ఎక్కువ ఇచ్చినామని చెప్పడమే గాని అంతకు

మినహా మరేమికాదు ఇతర రాష్ట్రాలలో ఎంతమందికి ఉద్యోగాలు దొరికినాయి అదే ఏర్పానికి మన రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు దొరికినాయి ఆపోటీతో ఆలోచించమని కోరుతున్నాను మన రాష్ట్రంలో పారిశ్రామికీకరణ ఎంతవరకు పడిపోతున్నది గ్రామసీమలలో రైతాంగానికి తగిన ప్రోత్సాహం ఇవ్వకపోవడంవల్ల వ్యవసాయం ఎంతవరకు కుంటువడి పోతున్నది ఎంతమంది నిరుద్యోగులు అవుతున్నారు అవేదికూడ ఆలోచించమని చెప్పుతున్నాను. ఆవిధంగా చూచినప్పుడే మనకు స్పష్టమైన అంకెలు తెలుస్తాయి

ఆరోగ్యం బాగా ఉన్నదని అనుకుంటున్నాము మన ప్రభుత్వ budget తీసుకుంటే గత సంవత్సరం 41 లక్షల రూపాయలు ఖర్చు పెట్టకుండా ఆపేశారు ఇవన్నీ రెవెన్యూ పద్దులో ప్లానులోనో ఇంకోదానిలోనో తగ్గించారు అంటే యుద్ధంవల్ల తగ్గించారు అని చెప్పుకోవచ్చు కాని రెవెన్యూపద్దులో ఇన్నిన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టకుండా పోయినారు కారణం ఏమిటో తెలియడంలేదు కృష్ణా జిల్లా విషయం ప్రస్తావించిచూస్తే బెజవాడలో హాస్పటల్ కడతాము అన్నారు. కాలేజి కడతాము అని 100 ఎకరాలు సేకరించారు కాలేజిపోయింది హాస్పటల్ పోయింది మంచి హాస్పటల్ బెజవాడలో అవసరంలేదు బందరులో headquarters' hospital ఉన్నదని అన్నారు అది కాకపోతే గుంటూరులో పెద్ద కాలేజితో కూడుకున్న హాస్పటల్ ఉన్నదని చెప్పారు కాని ఈనాటికి కూడ బెజవాడలో ముక్కు, చెవికి, పండ్లకు సంబంధించిన డాక్టర్‌లేడు విజయవాడ ఆంధ్రదేశంలో రెండవ పెద్ద పట్టణం అని అనుకుంటున్నాము. అటువంటి పెద్ద పట్టణంలో ear, nose, throat కు సంబంధించిన డాక్టరులేడు Dentist లేడు అది పెద్ద హాస్పటల్‌గా పరిగణించండి అని మీరు మాకు చెప్పవచ్చు కాని ప్రజలలోకి వెళ్ళినప్పుడు మిమ్మల్ని మమ్మల్ని ఇద్దరిని చూచి నవ్వుతారనడంలో విచిత్ర పడవలసిన అవసరంలేదు బందరులో Headquarters' hospital అంటున్నారు నేను పుట్టిన నాడు ఎలాఉన్నదో ఇప్పుడు కూడ అలాగేఉన్నది దానిలోమాత్రం పెంపుదల లేదు ఆరోగ్యశాఖమంత్రిగారు మా కృష్ణాజిల్లావారే గాని కృష్ణాజిల్లా హాస్పటల్స్ విషయంలో గుడివాడ పట్టణంలోగాని, బందరు పట్టణంలో గాని బెజవాడలోగాని హాస్పటల్లోమాత్రం పెరుగుదలలేదు. బెజవాడ hospital లో క్రొత్త building ఒకటి కట్టారు అంతకు మినహా అక్కడ ఉండే అభివృద్ధి గురించి పోల్చి చూస్తే ప్రభుత్వంయొక్క hospitals చాల దీనావస్థలో ఉన్నాయి అంటే పెద్ద అతిశయోక్తికాదు T B hospital కావాలని ఇందాక మిత్రులు చెప్పుతున్నారు కృష్ణాజిల్లాలో ఉండే ప్రజలు అంతా మంగళగిరి వెళ్ళాలని ప్రభుత్వం సలహా చెప్పడం జరిగింది కాని మంగళగిరి వెళ్లేలోపల ఎంతమంది చనిపోతున్నారో బహుశః ప్రభుత్వానికి లెక్కలు తెలియదేమో అనుకుంటున్నాను ఈ పరిస్థితులలో budget లో ఉండే 41 లక్షల రూపాయలు తగ్గించేశారు.

Social amelioration కార్యక్రమాలు చాల ప్రారంభించాము అని మంత్రిగారు చెప్పుతున్నారు old age pensions క్రొత్త స్కీము అయి ఉంటుంది. రెండు సంవత్సరాలు పంచి తీసుకొని వచ్చారు క్రొత్త applications తీసుకోవద్దు అని telegraphic orders పంపించారు, ఒకవేళ postal లో పంపిస్తే ఆలస్యం అవుతుందేమోనని B.D.O లు అందరికీ

కొత్త applications entertain చేయవద్దు అని telegraphic orders పంపించారు ఇదేనా మీ amelioration కార్యక్రమం కృష్ణా జిల్లాకు 5,500 old age pensions sanction చేశారు దానికి సంవత్సరానికి 12 లక్షల రూపాయలు కావాలి గత April లో sanction అయిన డబ్బు ఈనాటికి వరకు ఇవ్వడం లేదంటే మీరు ఇస్తామని మాటలలో చెప్పడమే తప్ప కార్యక్రమాలు చేస్తున్నారా అని అడగక తప్పడంలేదు మైలవరం సమితిలో గత April లో sanction లయింది వారికి ఈనాడు ఫిబ్రవరి వచ్చినప్పటికి కూడ డబ్బులేదు అని ఇవ్వలేదని, నేను కలెక్టరును అనేక పర్యాయములు అడిగితే చెప్పారు ఇప్పటికైనా ఉన్న applications కు సకాలంలో సక్రమంగా వారికి డబ్బు చెల్లించండి Applications పెట్టుకొని sanction పొందినటువంటివారు దానికోసం ఎదురు చూస్తూ చనిపోయినవార్కు కూడ ఉన్నారు ప్రభుత్వంమీద వారికి ఎంత నిరాశ నిస్పృహ కలుగుతుందో ప్రభుత్వం అంటే వారికి ఎంత తీవ్రమైన అసంతృప్తి కలుగుతుందో ఆలోచించమని కోరుతున్నాను ఒక ప్రక్కన చేస్తాము అని చెప్పడం చేయులేకపోవడం అనేది చాల హాస్యాస్పదంగా ఉంటుంది ప్రభుత్వోద్యోగులలో 10% cut అని చెప్పుతున్నారు నేను ఫైనాన్సు మినిస్టర్‌గారిని అడుగుతున్నాను 10% cut అనేది ఎవరిలోచేశారు L D C లో చేశారు U D.C. లో చేశారు చపరాసిలలో చేశారు కాని పైవారి నందరినీ పెంచుకుంటూ వెళ్ళారు మంత్రుల సంఖ్య పెంచారు సెక్రటరీలసంఖ్య పెంచారు Joint Secretaries, Assistant Secretaries, Deputy Secretaries సంఖ్య ఎంత పెంచారో ఆలోచించండి. ఈసంఖ్య పెంచుతూ క్రిందివారిని తగ్గిస్తే సక్రమంగా పరిపాలన నిర్వహణ జరుగుతుందని ప్రభుత్వం భావిస్తుందా ? నేను ఒకే చిన్న విషయం చెప్పుతున్నాను, ఒక సమితి B.D O జీతం arrears ఇవ్వాలని నేను ఒక I A S ఆఫీసరు గారికి వ్రాస్తే జిల్లా పరిషత్‌ను approach అవండి అన్నారు నేను అదే, ఆయన ఉత్తరంతో కలిపి జిల్లా పరిషత్‌కు వ్రాస్తే పంచాయతీసమితిని approach అవండి అని ఆ I A S ఆఫీసర్‌గారే ఆఫీస్‌కి సమాధానం పంపించారు దీనివలన మనపరిపాలనయొక్క సమర్థత పెరుగుతోందా ? క్రిందివారిని తీసివేసి పై వారిని పెంచినకొద్దీ పైవారంతా దోభి మార్క్‌తోనే తయారు అవుతున్నది గాని ప్రత్యేకించి files అన్నీ పరిశీలించి దానిమీద draft note వ్రాయడం, ఆ G Os అన్నీ చూచేది, అంతా U D C యో, సూపరింటెంటో పైవారు చేస్తున్నారు అని అభిప్రాయపడడం లేదు 10% cut వచ్చిన తరువాత ప్రభుత్వం పై ఉద్యోగులను ఎంత పెంచారు క్రిందివారిని ఎంత cut చేశారు దీనివలన పరిపాలనా సమర్థత పెరిగిందా అని అడుగుతున్నారు. దేశములో లంచగొండి విధానం పెరిగిపోతున్నది దీనిని ఆపడానికి పూర్వం నందాగారు చెప్పారు వారు ఏదో కాగితం అన్నారు. సంవత్సరంలోపల దానిని ఆపుతాము అన్నారు సంవత్సరం అయిపోయింది. రెండవ సంవత్సరంకూడ పూర్తి కావస్తున్నది లంచగొండి విధానాన్ని ఆపడానికి Vigilance Commission అని ఇంకొకటి అని పెడుతూ వచ్చారు ఇప్పటివరకు ఎంతవరకు ఆగింది అనడానికి ఏమైన ప్రాతిపదిక జరిగిందా అని అడుగుతున్నాను ఇందాక శాసనసభ్యులు గున్నయ్యగారు చెప్పారు P.W.D అంతా కాంగ్రెసుకు రు 0-4-0 వస్తున్నది. స్వతంత్రపార్టీకి అర్థరూపాయి వస్తున్నది. కమ్యూనిస్టుకు పావలా వస్తున్నది అని చెప్పారు నేను కాంగ్రెసు ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈనాడు P.W D. contractors తో గాని ప్రత్యేకించి Prohibition department లో

పనిచేసేవారిలోగాని ప్రత్యేకించి vigilance వేసి ఆలోచించండి వారికి ఉద్యోగాలలో చేరేనాటికి, కంట్రాక్టులు ప్రారంభించేనాటికి ఆస్తులు ఎంత ఉన్నాయి ఇవ్వాళ వాళ్ళ ఆస్తులు ఎంత పెరిగినాయో లెక్కవేయండి. ఎవరెవరికి ఎంత ఆస్తులు పెరిగినాయి ఎవరెవరు ఎంత ఆస్తి సంపాదించగలిగారు అనేది ఆలోచించండి లంచగొండి విధానం మీ ఆధ్వర్యం వచ్చిన తరువాత కాంగ్రెసు పరిపాలనలో, 18 సంవత్సరాలలో చాల పెరిగిపోతున్నది ప్రత్యేకించి 4 సంవత్సరాలలో ఇంకా చిలవలు పలవలువేసి అనేక రూపాలుగా పెరిగి పోయింది ప్రత్యేకించి Prohibition Department కు పెట్టింది పేరు అని చెప్పడంలో అతిశయోక్తి ఏమిలేదు Prohibition Department పోవాలి అని కమ్యూనిస్టు పార్టీ చెప్పుతున్నది ఇందాక సీతయ్యగుప్తగారు తెలంగాణాలోకూడ నిషేధం పెట్టాలి అని చెప్పుతున్నారు. ఆంధ్రలో ఎంతమంది త్రాగుతున్నారో లెక్కలు తీయమని కోరుతున్నాను ఆంధ్రలో ఈనాడు తీపికల్లు అనే పేరుతో మామూలుకల్లు అమ్మబడుతూ ఉన్నది మామూలు కల్లు అని పాటలు పెడితే ప్రభుత్వానికి కొన్నికోట్ల రూపాయలు ఆదాయం రావడానికి అవకాశం ఉన్నది కాని ఇది ఎవరికి వెడుతున్నది ? తీపికల్లు గీయాలని తీపికల్లు గీయకపోతే కేసులు పెడతామని Prohibition department వారు వేలకొలది లంచాలు గుంజుతున్నారు కాని వారికి మాత్రం గిట్టడంలేదు దాని విషయంలో ప్రభుత్వం తీసుకొనేశ్రద్ధ చాల స్వల్పం ఈనాడు లంచం అనేది మామూలు క్రింద తయారవుతోంది. గాని మరేమికాదు అనేది ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉన్నది ప్రభుత్వానికి ఏమాత్రం ధైర్యం ఉన్నా ఈనాడు ఉన్నటువంటి ప్రొహిబిషన్ ఉద్యోగులపైనగాని లేక ఇతర contractors, P W D వారిపై గాని, ఉద్యోగాలలో ప్రవేశించిననాడు, contracts తీసుకొన్ననాడు వారి ఆస్తి ఎంత, ఈనాడు ఎంత అని లెక్కవేస్తే ఎవరెవరు ఎంత సంపాదించినది తెలుస్తుంది ఇక పట్టణాల విషయం, పల్లెటూళ్ళ విషయం తీసుకున్నప్పుడు ఆదాయాన్నిబట్టి పన్ను వేయాలి అంటె సీతయ్యగుప్తగారు కాదు అన్నారు. వ్యవసాయంలోనేకాదు మేము కోరింది ప్రత్యేకించి అన్నిరంగాలలోకూడ ఆదాయాన్నిబట్టి పన్నువేయాలి. అది ఒక్కటే ఏ దేశంలో అయినా సక్రమమైన పద్ధతి అని, గ్రామసీమలకే కాకుండా పట్టణాలకుకూడ ఆదాయాన్నిబట్టి, వృత్తి క్రమానుసారంగా పన్నువేయాలి. ఈనాడు 3,600 రూపాయల ఆదాయంవస్తే దానికి పన్నులేదా? వ్యవసాయంలో ఎకరం, కుంట, సెంటు ఉంటే ఏది వచ్చినప్పటికీ సర్వీస్ చేశాము అని పన్నువేస్తున్నదా ? ఇతనికికూడ సర్వీస్ చేయడములేదా ? 3,600 రూపాయలు ఆదాయం రావడానికి ప్రభుత్వం అనేకరకాలైన సర్వీస్ ఇచ్చింది అతనిదగ్గరనుంచి ప్రభుత్వానికి వచ్చే రాబడి ఏమిలేదు గాలి ఇచ్చాము నీరు ఇచ్చాము ఇంకొకటి ఇచ్చాము ఇంకొకటి ఇచ్చాము అని అతనిదగ్గర పన్ను తీసుకోవడము న్యాయంకాదు దేశంలో ఉన్నటువంటి వారందరి మీద వృత్తి క్రమానుసారంగా పల్లెటూళ్ళలో పట్టణంలో పన్నులు వేసినప్పుడే అది న్యాయంగా సక్రమమైనమార్గం అవుతుందిగాని మరేమికాదని ప్రభుత్వదృష్టికి తీసుకొనివస్తున్నాను ఈవిధముగా ప్రభుత్వం తమ కార్యక్రమాన్ని ఆరూపంలో తీసుకురావాలని కోరుతున్నాను N G Os విషయం ప్రభుత్వం తమ ఉపన్యాసంలో జాగ్రత్తగా ఆలోచిస్తాము అని చెప్పినారు కాని ఆ ఆలోచన ఆలోచనగానే ఉంటూ ఉన్నది. అది సరైనదికాదు. ఈనాడు పెరిగే ధరలను ప్రభుత్వం ఆపగలిగితే సంతోషమే. మీరు ఆపలేరు ఇదివరకు Consumer Co-operative Societies ద్వారా మేము ఆపుతాము అని పెద్ద ఉపన్యాసాలు ఇచ్చారు అది అసాధ్యం అని ఈనాడు తేలింది. కాబట్టి

పెరిగిన ధరలతోపాటు వారి జీతాలుకూడ పెంచడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాము

## ANNOUNCEMENT

### RE TIME FOR THE RECEIPT OF CUT MOTIONS

*Mr Deputy Speaker* —I have to announce that the latest hour for the receipt of Budget Cut Motions from the members is 3 p m on Wednesday, the 2nd March, 1966 Such motions as are received afterwards will not be admitted

The House then adjourned till Half Past Eight of the clock on Tuesday, the 1st March, 1966